ol 1
o 5

25th March, 1977
(Friday)
4 Chaitra, 1899 S.E.

# THE ANDHRA PRADESH
# Legislative Assembly Debates
## OFFICIAL REPORT

CONTENTS

| | | Pages |
|---|---|---|
| Oral Answers to the Questions. | .. | 299 |
| Matter Under Rule 329. | | |
| re 1 Enhancement in the Sale Price of Milk by the Andhra Pradesh Dairy Development Corporation. | | 325 |
| 2 Demands of Leaf labourers. | .. | 328 |
| 3 Stoppage of Sugar cane crushing in Nizam Sugar Facotory. | . | 331 |
| Calling Attention Matter | | |
| re: Need for the allotment of more funds for restoration of Panchayat roads in Nellore district. | .. | 333 |
| Papers laid on the Table | | |
| 1. Notification regarding Rules or amendments to Rules Under Panchayat Samithis and Z. P Act, 1959 | .. | 334 |
| 2 Notification amending Rule 7 & and 21 of the A.P. Shops and Establishments Rules, 1968 | .. | 335 |
| 3. Rules Issued under A.P. University Acts (Supplementary) Act, 1976. | | 335 |
| 4. Amendment to the A P Excise (Delegation of Powers) Rules, 1972, issued under A P Excise Act. | .. | 335 |
| 5. Annual Report on the working and Affairs of the A.P Mining Corporation Limited 31-3-1976. | .. | 335 |
| 6. Annual Report of the A.P. Housing Board for 1975-76. | .. | 335 |

[Contd. on 3rd cover

PRINTED BY THE DIRECTOR OF PRINTING GOVERNMENT OF ANDHRA PRADESH
AT THE GOVERNMENT CENTRAL PRESS, HYDERABAD
1978

# THE ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES
## OFFICIAL REPORT

Fifth Day of the Ninth Session of the Andhra Pradesh Legislative Assembly.

## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

Friday, the 25th March, 1977

The House met at Half Past Eight of the Clock

(Mr Speaker in the Chair)

## ORAL ANSWERS TO QUESTIONS

### Reservation of Govt Quarters for S Cs, S Ts & B.C. Communities

56—

*8928 Q —Sri M. Nagi Reddy (Gurajala) :—Will the Minister for Finance be pleased to state

(a) whether the Government propose to reserve Government Quarters for Scheduled Castes, Scheduled Tribes & Backward Communities, and

(b) if so, the percentage for each category?

The Minister for Finance (Sri P Ranga Reddy) — (a),&(b) In G O Ms No 581, General Administration (Accom. B) dt 27-7-1976 orders have been issued reserving 14 percent of the 3 RT Government Quarters in the Twin Cities of Hyderabad and Secunderabad, and Kurnool for allotment to the Government employees belonging to Scheduled Castes and 4 percent to the Government employees belonging to Secheduled Tribes No such reservation has been made for the Backward Communities nor is there any such proposal under consideration of the Government

(శ్రీ) యం. నాగిరెడ్డి :—ఇప్పుడు మూడు ప్రదేశాలలో మాత్రమే వీరికి రిజర్వేషను యిచ్చినట్లు చెప్తున్నారు. అవి హైదరాబాదు, కర్నూలు మరొకటిను.

---

* An asterisk before the name indicates Confirmation by the Member.

అంటే మరి మిగతా టౌన్స్‌లో కట్టే ఇళ్ళలో వీరికి రిజర్వేషను ఎందుకు ఇవ్వడము లేదు అప్పుడు 14 శాతము రిజర్వేషనువల్ల ఎంతమందికి వచ్చాయి? బేక్‌లాగ్ వుంటే ఏమి చర్యలు తీసుకున్నారు?

శ్రీ పి. రంగారెడ్డి :—అసలు మిగతా ప్రదేశాలలో మనకు గవర్నమెంటు క్వార్టర్సు లేవు ఎప్పుడైనా కట్టినప్పుడు సహజంగా రిజర్వేషను ప్రాతిపదిక వీరికి కూడా అమలుజరుగుతుంది పోతే యిప్పుడే దీనిని యింకా అమలులో పెట్టడము జరుగుతూ వుంది. జనవరి, ఫిబ్రవరిలోనే వీటికి కావలసిన రూల్సు ఇస్యూ అయ్యాయి ఇప్పుడు వుండేటటువంటి వాళ్ళలో ఎంతమంది వెయిటింగు లిస్టులో వున్నారు, ఈ యస్ సిలు ఎంతమంది ఉన్నారు అన్నది తేల్చి వారి సీనియారిటీ చూసి యిక వచ్చేటటువంటి ఖాళీలు అన్నీ కూడా ఈ జి.వో.లో యిచ్చినటువంటి రిజర్వేషను ప్రకారం వారికి ఎలాట్‌మెంటు చేయడము జరుగుతుంది

శ్రీ వంకా సత్యనారాయణ (పెనుగొండ) :—ఇప్పుడు మంత్రిగారు ఇచ్చిన సమాధానంబట్టి యింతమటుకు యివ్వలేనట్లున్నది మరి యిస్తే ఎంతమందికి యిచ్చారో చెబుతారా?

శ్రీ పి. రంగారెడ్డి :—ఇప్పుడు యివ్వడము జరిగింది, ఇచ్చినటువంటి వాటిలో యస్.సీలు, యస్.టీలు ఉన్నారు కాని ఈ 14, 4 శాతము ఇప్పుడు ఖాళీలువస్తే వెయిటింగు లిస్టులో ఏ ఏ కేటగిరీలో ఎంతమంది ఎస్.సీ.లు, ఎస్.టీలు ఉన్నారో తెలితేగాని దానిప్రకారంగా వచ్చేటటువంటి ఖాళీలన్నీ కూడా ఎలాట్ చేయడం జరగదు.

శ్రీ వంకా సత్యనారాయణ :—ఇప్పుడు ఎంతమంది ఉన్నారు అన్నదానికి సమాధానం రాలేదు. ఇదే సూత్రం హౌసింగ్ బోర్డుకి కూడా అప్లయి చేస్తారా?

శ్రీ పి. రంగారెడ్డి :—ఆ ఫిగర్ లేదండి ఇదివరకు ప్రాతిపదిక లేదు. కావాలంటే తెలుస్తాము. కాని యిది గవర్నమెంటు క్వార్టర్స్ ఎలాట్‌మెంట్ కేసు, హౌసింగ్ బోర్డుకు సంబంధించినది కాదు. దాంట్లో కూడా వేరే వున్నది. ప్రత్యేకంగా ప్రశ్న వేస్తే హౌసింగ్ బోర్డ్ మినిష్టరుగారు చెప్తారు.

శ్రీ పి. పీటర్‌పాల్ (ప్రత్తిపాడు) :—మంత్రిగారు సమాధానం చెపుతూ యస్.సి.లకు ఆలోచిస్తున్నామని యిప్పటినుండి వచ్చిన అప్లికేషన్సు కన్సిడర్ చేస్తాము అంటున్నారు. అటువంటప్పుడు బి.సి లకు కూడా కన్సిడర్ చేయాలని ప్రభుత్వము అనుకొంటోంది కనుక దానికి మళ్ళా ఏమైనా క్రొత్తగా ఆలోచిస్తారా?

శ్రీ పిడతల రంగారెడ్డి :—ఇప్పుడు ఈ అన్ని స్టాటిస్టిక్సు కలెక్ట్ చేస్తున్నాము. బి.సిలు ఎంతమంది ఉన్నారో అనేదికూడా చూస్తాము. ఇప్పుడు చేసినటువంటి దానిలో కూడా దాదాపు ఇదే ప్రాతిపదిక అని నా అభిప్రాయము. లేకపోతే టికె పర్సంటు అటో యిటో వుండవచ్చు. తరువాత అవసరం వుంటే యివన్నీ ఆలోచిస్తాము

Sri C V K. Rao (Kakinada) :—Apart from the percentage allotted for each category, will the Minister tell us Sir, the total number of Scheduled Castes, Scheduled Tribes and Backward Communities As far as the Government quarters are concerned, where they are not sufficient and when they are not able to cover those men with any quarter, is it not the responsibility of the Government to see that more quarters are being constructed ? If so, what steps the Government is taking in the direction ?

శ్రీ పి రంగారెడ్డి —ఇప్పుడు వీరందరికి వీలైతే క్వార్టర్స్ కట్టాలని మా ఉద్దేశం కాని మనకు ఉన్నటువంటి ఆర్థిక వనరుల దృష్ట్యా ప్రయారిటీస్ దృష్ట్యా అలా జరగడంలేదు అయినా ప్రతి సంవత్సరం కొద్ది గొప్పో కట్టడం జరిగింది. అంచేతనే అన్ని ప్రదేశాలలోను గవర్నమెంటు అకామడేషన్ ఇవ్వడం అనేది అంత సుసాధ్యమైన విషయం కాదు కనుకనే హౌసింగ్ బోర్డు కట్టేటటువంటి వాటిలో కూడా కొంత పర్సంటేజి నిర్ణయం జరిగింది అంచేత వివిధ రూపేణా వీరికి అకామడేషన్ కల్పించడానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తోంది

శ్రీమతి జె ఈశ్వరీబాయి (ఎల్లారెడ్డి) —అధ్యక్షా, ఈ ఎలాట్ మెంటులో యస్ సీలు యస్ టీలు ఎన్ని అప్లికేషనులు పెట్టుకొన్నా ఇళ్లు దొరకడం లేదని వాళ్లు వార్త ఇంతవరకు వాళ్ళకి పర్సంటేజి అనేది లేదు ఇకముందు ఎక్కడ కట్టినా యస్ సి యస్.టీలకు పర్మనెంటు బేసిస్ మీద యిస్తారా ?

శ్రీ పి రంగారెడ్డి —ఇవి ఖాళీలు వచ్చినప్పుడు మాత్రమే యివ్వడము జరుగుతుంది పర్మనెంటు బేసిస్ మీద ఇచ్చేవి కాదు గవర్నమెంటు సర్వెంట్సు వుండడానికి మాత్రమే యిస్తారు అందువల్ల వేకెన్సీసు వస్తే యీ శాతము ప్రకారము ఉన్నదా లేదా అనేటటువంటిది చూడడం జరుగుతుంది. తప్పుడుంటే దానిని తుణ్ణంగా అమలుపెట్టడము కూడా జరుగుతుంది

## Filling up of the Posts of D P R Os in Andhra Region

47—

*9079 Q —Sri Peter Paul Chukka (Prathipadu) —Will the Minister for Finance be pleased to state;

(a) whether it is a fact that the posts of D P R Os in 7 districts of Andhra Region are kept vacant,

(b) if so, whether the work will not be affected,

(c) whether it is also a fact that the said posts in Telangana Districts were filled up.

(d) if so, the reasons for this discrimination, and

(e) whether it is also a fact that the qualified persons are not available in the feeder ranks?

Sri P Ranga Reddy - (a)Yes Sir, but at present the posts are vacant only in 5 districts of Andhra Region

(b) No Sir, The publicity work is being carried out by keeping the headquarters senior Taluk Public Relations Officers incharge of the vacant posts of the District Public Relations Officers

(c) Yes Sir, some posts have been filled up and there are still 3 vacancies to be filled up in Telangana districts

(d) The vacant posts of District Public Relations Officers have to be filled up, with reference to the instructions issued in the Presidental Order and the allotment of Persons in the feeder posts to the different zones Necessary action is being taken to fill up all the vacant posts of District Public Relations Officers in Andhra as well as Telangana districts as expeditiously as possible Hence there is no discrimination in this regard

(e) No Sir

శ్రీ సి పీటర్ పాల్ :— మంత్రిగారు సమాధానం చెపుతూ నియామకాలు కాకుండా అయిదు జిల్లాలలో మాత్రమే ఆగిపోయినవని అన్నారు. అప్పాయింటు చేయకపోవడము అన్నది మొదటిది రెండవది ఫీడరు పోస్టునుంచి ఆ కేడరుకు ప్రమోట్ చేయడానికి అర్హులు ఎవరూ లేరా? వీటిని సీనియర్ ఆఫీసర్సు చూస్తున్నారు అంటున్నారు. అసలు ఈ సీనియర్ ఆఫీసర్సు ఎంత మంది ఉన్నారు? వీళ్లని ప్రమోట్ చేయడానికి ఎంతకాలము పడుతుంది? పైగా ఇప్పటివరకు చేయకపోవడానికి గల కారణాలు ఏమిటి? దీనికి మేము తొందరలో ఎక్స్‌పిడైట్ చేస్తాము అంటారు అర్హులైన వారు ఈ 5 జిల్లాలోనే ఉన్నారా, లేక మొత్తము కలిపిచూసినా, అంటే తెలంగాణాలో పనిచేస్తూ ఆంధ్రఏరియాలో సీనియారిటీ ఉన్న ఆఫీసర్లు లేరా? దీనికి అసలు మూలకారణం ఏమిటి? ఇది మంత్రి గారు చెప్పలేదు. మరి ముఖ్యంగా ఈ ప్రశ్నలో మూడు వ్యత్యాసాలు ఉన్నాయి మూడు జిల్లాలలో మాత్రమే ఆగిపోయినవి కనుక అక్కడ 5 జిల్లాలలో ఆగిపోయినా తప్పులేదనే ఉద్దేశ్యము ఉందా? ఇవి విపులీకరించి చెప్పాలని మనవి చేస్తున్నాను. వెంటనే ఫలానా టైములో చేస్తామని చెప్పలేదు. వర్క్ కేరీఔట్ చేయడానికి సీనియర్ ఆఫీసర్సు చూస్తున్నారు. ఎంతకాలము ఇలా చూస్తాము అంటారు.

శ్రీ పి. రంగారెడ్డి — అధ్యక్షా, నేను సీనియర్ ఆఫీసర్సు అన్న మాట చెప్పలేదు. సమాధానములో ఉన్నది ఇకి, నో అని చెప్పాను. ఇందులో వచ్చినది ఒకటి. ఈ ఆరుసూత్రాల ఫార్ములా క్రింద జోన్స్ వచ్చినందు వల్ల ఆ పర్టిక్యూలర్ జోన్‌లో ఉన్నటువంటి వారిని ప్రమోట్ చేయాలి దాని వల్ల కొద్దిగా ఆలస్యము అయినది ఇంకొకటి ఏమిటంటే ఇదివరకు ఇన్‌ఫర్మేషన్ డిపార్టుమెంటులో టూరిజమ్ డిపార్టుమెంటు కూడా ఉండేది. ఇన్‌ఫర్మేషన్ డిపార్టుమెంటు నుంచి టూరిజమ్ డిపార్టుమెంటును ప్రత్యేకించడం జరిగింది. కాని ఇంతవరకు అందులో పనిచేస్తున్నటువంటి వారికి కామన్ సీనియారిటీ లిస్టు చేస్తూ వచ్చారు ఇప్పుడు సెపరేట్ అయినది కనుక టూరిజమ్ డిపార్టుమెంటులో కూడ వారి సీనియారిటి ఫిక్సప్ చేసి, ప్రత్యేకంగా జోన్ వారీగా ఫిక్సప్ చేసిన

తరువాత అప్పాయింట్ చేయాలన్నందు వల్ల కొద్దిగా ఆలస్యము అయింది. ఇప్పుడు గౌరవ సభ్యులు అడిగినట్లుగా రాబోయే మూడు మాసాలలో తప్పకుండా దీనిని పూర్తి చేసేసి అన్ని జిల్లాలలో కూడా డి. పి. ఆర్ వోసని అప్పాయింటు చేస్తాము ఇప్పుడు వ్యత్యాసము ఏమిటంటే ఆంధ్రలో 5 జిల్లాలలో ఖాళీలు ఉన్నాయి తెలంగాణాలో 3 జిల్లాలో ఖాళీలు ఉన్నాయి కాని ఇప్పుడు అప్పాయింటు చేయకపోయినందు వల్ల పని ఇబ్బంది పడింది అనేది లేకుండా ఒక్కొక్క జిల్లా హెడ్ క్వార్టర్సులో ఉన్న ముగ్గురు పి ఆర్ వోస్‌లో ఉన్నవారిలో సీనియర్‌ని చూడమని చెప్పడం జరిగింది

శ్రీ ఎన్ వెంకటరత్నం (గుంటూర్-2) — ఈ సమస్య మొదటి సారి రావడం కాదు ఇదివరకు కూడ మన అసెంబ్లీలో రావడం, వెంటనే పూర్తి చేస్తామని హామీ యివ్వడం జరిగింది ఇంకాకూడ సర్కారు ప్రాంతంలో 5 ఖాళీలు తెలంగాణ ప్రాంతములో 3 ఖాళీలు ఉన్నాయి ప్రెసిడెన్షియల్ ఆర్డర్ ప్రకారం అడ్డం వచ్చేటట్లయితే ప్రమోషన్ యిచ్చి ఫీడర్ కాడర్స్ నుంచి తీసుకొని ఫిలప్ చేయవచ్చు గదా? ఇంకా ఎన్ని ఖాళీలు ఉన్నాయి? 8-40 a.m

శ్రీ పి రంగారెడ్డి — క్రియేషన్ ఆఫ్ సెపరేట్ టూరిజం డిపార్ట్‌మెంట్, జోన్స్ రావడం వల్ల ఆలస్యం అయిందని అంగీకరిస్తున్నాను ఆలస్యం కాకుండా చేస్తాను అని మనవి చేస్తున్నాను

## Immunisation Programme for the Children

48—

*9339 Q -Sarvasri Vanka Satyanarayana and M Nagireddy:— Will the Minister for Health and Medical be pleased to state

(a) whether it has been decided to put into force immunisation programme for all children, within two years, and

(b) if so, the details of that programme?

The Minister for Medical and Health (Sri K Rajamallu) –

(a) All the Children in Andhra Pradrsh state will be covered by immunisation programme in two years during 1977-78 and 78-79 in a phased manner.

(b) During 1977-78 it is proposed to cover a total of 20 lakhs Children under immunisation programme Eaeh sub centre of a Primary Health Centre is a unit for this programme It is proposed to implement the programme in 3 phases covering six lakhs children in 1/3 of the sub centres in each phase Besides, the 8 Medical Colleges are expected to cover 2 lakhs children Similar programme is likely to be taken up during 1978-79 also.

శ్రీ వంకా సత్యనారాయణ —మంత్రిగారు యిచ్చిన ప్రోగ్రామ్ అంతా సపోజ్డ్ అని చెప్పారు. అది యాక్చ్యుయల్‌గా అమలు జరిపేటటువంటి

ప్రోగ్రామేనా? కేవలం ఊహా జనితంగా చెపితే ఎట్లా? ఇంత ప్రోగ్రామ్ అమలు జర పాలంటే కేవలం గవర్నమెంట్ హాస్పటల్స్ కాకుండా ప్రైవేట్ డాక్టర్సను ఎంగేజ్ చేస్తే ఈ ప్రోగ్రామ్ కంప్లీట్ చేయవచ్చు ఆ విషయంలో ప్రభుత్వ ఉద్దేశ్యంతో యున్నదా ?

*శ్రీ కె. రాజమల్లు :—రోటరీ క్లబ్స్, లైన్స్ క్లబ్స్, గవర్నమెంట్ సిబ్బంది అందరూ కలిసే ఈ కార్యక్రమం జరుగుతున్నది. క్రొత్తగా మొదలు పెట్టడం కాదు, 10 లక్షల మంది పిల్లలకు ఇమ్యునైజేషన్ కార్యక్రమం అయిపోయింది. మొదలు పెట్టడం కాదు ఈ కార్యక్రమం మొత్తం అన్ని జిల్లాలలో అమలు చేయబడింది.

శ్రీ ఎమ్. నాగిరెడ్డి :—ఇప్పుడు 16 లక్షల మంది ఈ కార్యక్రమంలో పూర్తి చేయబడ్డారు మొత్తం ఎంత సంఖ్య ఉన్నారని ప్రభుత్వ అంచనా ? 1977-78లో ఎంతవరకు పూర్తి అవుతుంది ?

*శ్రీ కె. రాజమల్లు :—మొత్తం 76 లక్షలమంది పిల్లలు ఉన్నట్లు అంచనా వేశాము. ఇప్పటికి కవర్ చేసినది 16 లక్షల మంది పిల్లలు ఇంకా 60 లక్షల మంది పిల్లలకు యిమ్యునైజేషన్ కార్యక్రమం పూర్తి చేయవలసి యున్నది. ఫస్ట్ ఫేజ్‌లో 20 లక్షలు చేయబోతున్నాము సెకండ్ ఫేజ్‌లో 40 లక్షలు చేయబోతున్నాము.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :—ఈ కార్యక్రమం మొదలు పెట్టేటప్పుడు పేరెంట్స్‌కు యింటిమేషన్ యివ్వాలి. ఇదివరకు మీకు బాగా తెలుసు డాక్టర్స్ పోలీస్ రష్ అవుతూ ఉన్నది. అందుచేత పిల్లల తల్లితండ్రులకు ఫస్ట్ యింటిమేషన్ యిస్తున్నారా ?

*శ్రీ కె. రాజమల్లు :—10 రోజుల ముందు తల్లితండ్రులకు యిన్‌ఫర్మేషన్ యివ్వడం జరుగుతున్నది యిమ్యునైజేషన్ ప్రోగ్రామ్‌కు పంపవలసిందని. తల్లులే పిల్లలను తీసుకువస్తున్నారు సెంటర్స్‌కు.

శ్రీ ఎన్. వెంకటరత్నం (గుంటూరు-2) :—పెద్ద పిల్లలు కాకుండా అప్పుడు పుట్టిన పిల్లలకు కూడ యిమ్యునైజేషన్ చేస్తున్నారు గవర్నమెంట్ హాస్పటల్స్‌లో ఊరికే చేస్తున్నారు. ప్రైవేటు హాస్పటల్స్‌లో డబ్బు తీసుకొని చేస్తున్నారు. యిమ్యునైజేషన్ ప్రోగ్రామ్ ఎక్స్టెండ్ చేసి వారు కూడ యిమ్యునైజేషన్ చేసేటట్లు కార్యక్రమం తీసుకుంటుందా ?

*శ్రీ కె. రాజమల్లు :—ఇదివరకే ఉత్తరువులు యివ్వబడినాయి; పోలియో వాక్సినేషన్ యివన్నీ ఫ్రీగా సప్లయి చేస్తున్నారు

శ్రీ ఎన్. వెంకటరత్నం :—ప్రైవేటు వారి దగ్గర మని తీసుకుంటున్నారు.

*శ్రీ కె. రాజమల్లు :—ప్రైవేటు వారికి కూడ యివ్వడం జరిగింది. ఇంతకు ముందు యిచ్చినాము యిస్తున్నాము.

శ్రీ డి వెంకటేశం (కుప్పం) :—పిల్లలు, అంటే స్కూల్ గోయింగ్ పిల్లలా? అప్పుడు పుట్టిన పిల్లలా? సర్వరోగ నివారణ అనే మందు ఎక్కడ పుట్టింది ఎక్కడ నుంచి దిగుమతి అవుతున్నది? ఏ వయస్సులో ఉన్న పిల్లలకు వేస్తున్నారు దీనిని ఫామిలి ప్లానింగ్‌లో ఇన్‌క్లూడ్ అయిందా?

*శ్రీ కె. రాజమల్లు :—ఫామిలి ప్లానింగ్‌కు దీనికి సంబంధం లేదు 0.5 సంవత్సరాల పిల్లలకు ఇవ్వాలి.

శ్రీ డి వెంకటేశం :—ఈ మందు ఎక్కడ రిసర్చ్ చేశారు ఎక్కడ నుంచి ఇంపోర్ట్ చేసుకుంటున్నారు?

*శ్రీ కె రాజమల్లు :—గవర్నమెంట్ ఆఫ్ ఇండియా వారు సప్లయి చేస్తున్నారు ఎవరు కనిపెట్టినారు అనేది అనవసరం.

శ్రీ వంక సత్యనారాయణ :—ఈ పిల్లలకు ఇమ్యునైజేషన్ చేస్తున్న విషయం తల్లితండ్రులకు చెప్పకపోతే వేసక్టమి చేస్తున్నారనే భయోత్పాతం వచ్చినది పిల్లలు బడి నుంచి పోతున్నారు తల్లితండ్రులు పంపించము అంటున్నారు కనుక ఈ విషయం తల్లి తండ్రులకు తెలియ పరుస్తున్నారా?

*శ్రీ కె రాజమల్లు :—బలాత్కారంగా చేసినది కాదు కాంప్సుకు వెళ్ళి నేను చూచాను. లోకల్ లీడర్స్‌తో మాట్లాడాను పేరెంట్స్ కమిటి వేసి వారి ద్వారా జరుగుతున్నది.

శ్రీ వంక సత్యనారాయణ :—వేసక్టమి అనుకుంటున్నారు

*శ్రీ కె రాజమల్లు :—వేసక్టమి కాదు అని చెప్పాను,

PROVIDING OF MORE BEDS IN PARVATHIPURAM HOSPITALS

49—

*9401 Q.—Sri Ch Parasuram Naidu (Parvathipuram) :—Will Minister for Health and Medical be pleased to state

(a) whether any representations have been received by Minister for Health & Medical at Parvathipuarm on 26-11-76 for the provision of 50 beds in Parvathipuram Hospital instead of the 30 now available;

(b) if so, the action taken thereon in view of the fact that Parvathipuram hospital was a 30 bedded one since a long time and it remained stagnant so long and it is a divisional headquarters, and

(c) what are the other requests made at the time and the action taken thereon?

The Minister for Health and Medical (Sri K Rajamallu):—(a) The Scheduled programme of Medical and Health Department during the Fifth Five-Year Plan period is to upgrade all taluk hospitals

in the State into 30-bedded hospitals with 3 main specialities in medicine As per this programme, it is not possible to upgrade Taluk Hospital, Parvathipuram to 50-bedded hospital as it is already having 30 beds నేను స్వయ గా చూశాను ఇబ్బంది ఏమంటే-బిల్డింగుకూడా చాలపాతది డైలాపడేటెడ్ కండిషన్‌లో యున్నది. ఊరు అవతల ఉన్న హాస్పటల్ రోడ్డు కూడ సక్రమంగా లేదు. పి.డబ్లు డి కి వ్రాసి రోడ్ బాగు చేయాలని చెపుతున్నాము 6 బెడ్స 4 బెడ్స హాస్పటల్స ఉన్నాయి, 30 బెడ్స హాస్పటల్‌కు వచ్చిన తరువాత ఆ హాస్పటల్స లేకపు చేస్తాము.

శ్రీ సి హెచ్. పరశురామనాయుడు (పార్వతీపురం) :— పార్వతీపురం తాలూకా సెంటర్ కాదు డివిజనల్ సెంటర్ 30 బెడ్స హాస్పటల్ 50 ఏండ్లనుంచి యున్నది అప్పటినుండి యింతవరకు ఏమి యింప్రూవ్ మెంట్ లేదని మనవిచేశాను ఇంచుమించుగా చేస్తామన్నట్లు వాగ్దానం చేశారు. ఎప్పుడో చేసామనేది కాకుండా డివిజనల్ సెంటర్ కాబట్టి యాజ్ ఎ స్పెషల్ కేస్ చేయడానికి ప్రయత్నం చేస్తారా ?

*శ్రీ కె. రాజమల్లు :—అనేక చోట్ల 10 బెడ్స కూడ లేవు. ఎక్కడైతే సిటి పెద్దగా ఉండి అనేక గ్రామాలు అ హాస్పటల్ మీద డిపెండ్ అయి ఉన్నాయో అక్కడ పబ్లిక్ కంట్రిబ్యూషన్‌కూడ ఉన్నట్లయితే బెడ్స యింక్రీజు చేయడానికి ప్రయత్నం చేస్తాము. పబ్లిక్ సహకారం ఉంటే వీలైనంత త్వరలో చేయడానికి ప్రయత్నము చేస్తాము.

శ్రీ డి వెంకటేశం —తాలూకా హాస్పటల్ 8 బెడ్సు ఉన్నవి 30 బెడ్సు చేసిన తరువాత 50 బెడ్స చేస్తాము అన్నారు 1975 లో కుప్పం హాస్పటల్ అప్‌గ్రేడ్ చేస్తామని ఎస్యూరెన్స యిచ్చారు. ఆ ఎస్యూరెన్స ఏమి అయింది

*శ్రీ కె. రాజమల్లు —మనకు అదనంగా మినిమమ్ నీడ్స ప్రోగ్రామ్ క్రింద ఏదైతే ఎక్స్పెక్ట్ చేశామో అది రాలేదు వచ్చిన దానిలో బాక్‌వర్డ్ ఏరియాస్ గిరిజన ప్రాంతాలకు ప్రయారిటి యిచ్చి 30 బెడ్స హాస్పటల్ చేశాము. ఇదికూడ వచ్చే కార్యక్రమంలో చేయబోతున్నాము

Sri D Venkatesham —It is a backward and border area The Minister has assured that it would be taken up in the year 1975.

*Sri K Rajamallu —My assurance stands I am going to take it up as early as possible We wanted that by the end of 5th Plan almost all the hospitals should be upgraded But for want of funds, we could not proceed

Sri D. Venkatesam —Previously the Minister assured that he would take up the Kuppam Hospital for upgradation But due to political influence, it has gone to Punganur It is my charge against the Minister

*Sri K Rajamallu .—I do not go by political influence. I will go by necessities of the area

సిహెచ్ పరశురామానాయుడు — సి కి ఆన్సరు రాలేదు. మరొక స్పెషల్ వార్డు కట్టించమని మెడికల్ ప్రొవిజన్ సరిగా లేదని, బి సి వాడు చేసిన మెడికల్ ప్రొవిజన్ అదే కంటిన్యూ అవుతున్నది. ఆ మెడికల్ ప్రొవిజన్ యింప్రూవ్ చేస్తున్నారా అని అడిగాను దానికి సమాధానం యివ్వలేదు

Sri K Rajamallu,— I assured that I will take necessary action to fill up to the gap

DISCIPLINARY ACTION AGAINST THE OFFICERS IN MEDICAL DEPARTMENT RESPONSIBLE FOR NOT TAKING SRI P L NARASIMHA RAO INTO THE SERVICE

50—

*9281 Q —Sri P V Ramana —Will the Minister for Health & Medical be pleased to state ·

(a) whether it is not a fact that the Andhra Pradesh Administrative Services Tribunal directed the Government to take disciplinary action against the officers in Medical Department who were responsible for having not permitted Sri P L. Narasimha Rao, the Surveillance worker, to join duty from 1965, and

(b) if so, the action taken in this regard?

The Minister for Medical & Health (Sri K Rajamallu) ·— (a) Yes, Sir

(b) The matter is being examined to fix up the responsibility and to take action against the officers concerned

శ్రీ పి వి రమణ —ట్రిబ్యునల్ తీర్పు యిచ్చి 10 సంవత్సరాలు అయింది ఆ నాడు ఉన్నటువంటి ఆఫీసర్ ఎవరో యింతవరకు తెలియదు. యాక్షన్ తీసుకోమని డైరక్షన్ యివ్వడం జరిగింది. ఈ పాటికి వారు రిటైర్ అయిపోయి ఉంటారు ఎప్పుడు తీసుకుంటారు ?

శ్రీ కె. రాజమల్లు :-ఇమీడియేట్‌గా సెక్రటరికి పంపడం జరిగింది. వెంటనే యాక్షన్ తీసుకుంటాము.

శ్రీ వంకా సత్యనారాయణ -ఇది 10 సంవత్సరాలనాటి కేసు 12 ఏళ్ళు అయింది యాక్షన్ తీసుకోమని. సెక్రటరికి పంపించాము అని చెప్పారు ఈ కేసు విషయంలో ట్రిబ్యునల్ కూడ స్ట్రిక్చర్ పాస్ చేసినది అతనిని పట్టుకొని అతనిమీద యాక్షన్ తీసుకోడానికి టైమ్‌లిమిట్ పెడతారా ?

Sri K Rajamallu — Within a month, I shall see that the whole thing is finalised

శ్రీ ఎం.నాగిరెడ్డి - 12 సంవత్సరముల క్రింద వ్యవహారం అయినప్పుడు యిప్పుడు యాక్షన్ తీసుకుంటాము అంటున్నారు 11 సంవత్సరాల నుంచి చేయకపోతే బాక్ వేజెస్ సంగతి ఏమిటి ?

శ్రీ కె రాజమల్లు —ఎగ్జామిన్ చేస్తున్నారు ఆఫైలు వచ్చిన తరువాత, within a month, I am going to finalise the whole thing

## PROVIDING RELIEF TO PALAMURI LABOUR FROM THE EXPLOITATION OF MIDDLEMEN

51 -

*8860 Q —Smt J Eshwari Bai —Will the Minister for Labour be pleased to state ,

the action initiated by the Government to provide relief to the Palamuri labour from exploitation at the hands of middlemen?

The Minister for Labour (Sri T Anjaiah) —The answer is placed on the Table of the House

## ANSWER PLACED ON THE TABLE OF THE HOUSE

Palamoori labour is mostly employed at Project sites Their conditions of work are governed by the Contract Labour (Regulation & Abolition) Act, 1970 They are also entitled to the minimum rates of wages fixed by the Government for the employment in construction or maintenance of Roads and Building operations The minimum wages under this employment for Mazdoors have been revised from Rs 3 to Rs 5-15 per day with effect from 20th August 1976

The provisions of the Contract Labour (Regulation and Abolition Act, 1970, and the Minimum Wages Act, 1948 were brought to the notice of the Chief Engineers, Srisailam and Pochampad Projects, the Andhra Pradesh State Construction Corporation and the Andhra Pradesh State Electricity Board, and they were requested to see that the provisions of these Acts are complied with In particular they were asked to ensure that the following are complied with :—

1. Issue of wage slips
2. Maintenance of Register of advances
3. Payment of wages in the presence of an authorised person of the principal employer.
4. Provision of welfare facilities.
5. Improvement in the working conditions

The Chief Engineers, the Andhra Pradesh State Construction Corporation and Andhra Pradesh State Electricity Board have issued instructions to the Superintending Engineers and the Unit Officers for strict compliance of the above instructions of the Government

The Commissioner of Labour has also issued instructions to the Deputy Commissioners of Labour, Industrial Relations Officers and Labour Enforcement Officers to make special efforts to implement the provisions of the Contract Lobour (Regulation and Abolition) Act, 1970, special attention being paid to the project areas where palmoori labour is employed Under clause (b) of sub-rule (v) of Rule 25 of the Andhra Pradesh Contract Labour (Regulation and Abolition) Rules 1971, the Commissioner of Labour has specified the conditions of service.

The Secretary to Government, Labour, Employment and Technical Education Department has held series of meetings with the Chief Engineers, representatives of Andhra Pradesh State Construction Corporation, and Andhra Pradesh State Electricity Board to insist on the strict implementation of the provisions of the Contract Labour (Regulation and Abolition) Act and the payment of minimum rates of wages as fixed by the Government.

Government have taken all necessary steps to ensure that exploitation of Palmoor labour does not take place at the hands of contractors or middlemen

శ్రీ ఎమ్. నాగిరెడ్డి —టేబుల్ మీద పెట్టిన ఆనర్స్ పేపర్ లో చాలమంచి ఎస్యూరెన్ సెస్ యిచ్చారు సంతోషం. మేము అందరికి యింటిమేట్ చేశాము సమావేశం జరుపుతున్నాము అన్నారు చాల సంతోషం

"Government have taken all necessary steps to ensure that exploitation of Palmoor labour does not take place at the hands of contractors or middlemen",

This is the last para of your note-రూ 3-50 నుంచి రూ. 5-50 కి జీతాలు పెంచినారు. ఇస్తున్నట్లు యిన్ ఫర్మేషన్ యున్నదా? డైరెక్షన్ యివ్వడం కాదు ఇస్తున్నట్లు మీకు యిన్ ఫర్మేషను యున్నదా?

శ్రీ టి. అంజయ్య —జాయింట్ లేబర్ కమిషనర్ విజిట్ చేశారు. వారు యిచ్చిన రిపోర్టు ప్రకారం 5 రూపాయలకన్న ఎక్కువ యిస్తున్నారు. హైలెవల్ కమిటి కూడా కాన్ స్టిట్యూటు చేసినారు రెవ్యూ కమిటీలో వి బి. రాజుగారు, పి. వెంకటసుబ్బయ్య, సి సత్యనారాయణ సెక్రటరీ టు ది గవర్నమెంటు, ఎంప్లాయిమెంట్, వీరు విజిట్ చేసి రిపోర్టు యిస్తారని చెప్పారు. ఆ రిపోర్ట్ కొరకు వెయిట్ చేస్తున్నాము

శ్రీమతి జె ఈశ్వరీబాయి —ఏదో రిపోర్ట్ పైన వేజెస్ యిస్తున్నారు. అని అంటున్నారు అది ఎంతమటుకు నిజం?

శ్రీ టి అంజయ్య —జాయింట్ లేబర్ కమిషనర్ విజిట్ చేసి యిచ్చిన రిపోర్టు ప్రకారం, they are getting more than Rs 5/- It is a temporary work. They are not bonded labour. వారు జూన్ నుంచి సెప్టెంబరు దాకా జనవరి నుంచి జూన్ దాకా చేస్తారు. నూరు, నూటయాభై రూపాయల దాకా యున్నది. వారు బాండెడ్ లేబర్ కాదు.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి —బాండెడ్ లేబర్ కాదు. కొన్ని రోజులు పెడతారు, కొన్ని రోజులు తీసివేస్తారు. వారిని ఎందుకు పర్మనెంట్ చేయకూడదు?

Sri T. Anjaiah —They are not Factory workers. They are working at Srisailam Project, Pochmpad Project and other places There is no permanent work. It is only the Project work. They will work only for 100 days to 150 days. ఆంధ్రప్రదేశ్ లోనే కాదు వేరే స్టేట్స్ లో కూడా పని చేస్తారు.

Providing Special Facilities for girls & Women in the Employment Exchanges

52—

*9064 Q —Smt J Eshwari Bai —Will the Minister for Labour be pleased to state

(a) whether there is any proposal to provide special facilities for Girls and Women to enlist their names in the Employment Exchanges

(b) whether any proposal for separate Exchanges also was suggested to the Government in recent times and

(c) if so the action taken in this regard?

Sri T Anjaiah — (a) Yes

(b) Yes.

(c) The matter is under consideration of the Government

శ్రీమతి జె ఈశ్వరీబాయి —దీని విషయమై ఈ మధ్యన ఏమైనా లెటర్స్ వచ్చినాయా? వస్తే ఎన్ని లెటర్స్ వచ్చినాయి? ఎక్కడనుంచి వచ్చినాయి? ఏమి యాక్షను తీసుకుంటున్నారు?

శ్రీ టి. అంజయ్య:—శ్రీమతి ఈశ్వరీబాయిగారు లెటర్ వ్రాశారు వుమెన్ గురించి సెపరేట్ ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజ్ పెట్టాలని చెప్పారు. ఇప్పుడు మేము ఒక కౌంటర్‌గా పెట్టాము ఒక ఆఫీసర్ కావాలనుకొన్నప్పుడు 30 వేల రూపాయలు అవసరం యున్నది దీనిని గురించి ఫైనాన్సు డిపార్ట్‌మెంట్‌తో మూవ్ చేస్తున్నారు ఆ ప్రపోజల్ యిప్పుడు కన్సిడరేషన్‌లో యున్నది.

శ్రీమతి జె ఈశ్వరీబాయి —మేల్స్ కన్న ఎక్కువ 54 పర్సెంట్ లేడీస్ ఉన్నారు. So far I have not received any acknowledgement to my letters written to the Labour Minister

ఒక్క వెంగళరావుగారికి తప్ప వేరే ఎవరికి అలవాటు లేకుండా యున్నది. ఏ లెటర్ పోయినా కూడ వారు దానికి ఈ రకంగా యాక్షన్ తీసుకుంటున్నామని జవాబు వస్తుంది. లేబర్ మినిష్టర్‌గారికి 6, 7 ఉత్తరాలు వ్రాశాను

Sri T Anjaiah .—Already the Government has constituted Equal Remuneration Committee in which Smt J Eswari Bai is also a Member- They made a recommendation for establishment of separate Employment Exchange for Women and I have given assurance also.

శ్రీ సి వి.కె. రావు .—ఎస్స్యూరెన్స్ యిచ్చారు. ఎప్పుడు యిది ఫంక్షన్ లోన వస్తుందని నిర్ధారణ చేశారు అంతే కాకుండా మొత్తం ఎంతమంది నిరుద్యోగులైనటి ఆడపిల్లలు, స్త్రీలు ఉన్నారో మన రాష్ట్రంలో ఏమైనా లెక్క యున్నదా?

శ్రీ టి అంజయ్య — వివరాలు ఈ విధంగా ఉన్నాయి ఇప్పుడు దాదాపు 9-00 a m
మనకు ఉన్న ఇన్ఫర్మేషను – 16266 మంది రిజిస్ట్రేషను చేసుకున్నారు. 1977లో కూడా 29,000 మంది రిజిస్ట్రేషను చేసుకున్నారు ఈ విధంగా ఇప్పుడు మేము ఇచ్చిన జాబితా చూసినట్లయితే ఇప్పుడు మేము 866 పోస్టులు వాళ్ళకు ముట్టేట్లు చేశాము.

## Setting up of large sized Multipurpose Co-operative Societies in tribal areas

53—

*8498 Q —Sri M Nagi Reddy —Will the Minister for Co-operation be pleased to state,

(a) whether the centre has asked the state Government recently to set-up a net work of large sized Multipurpose Co-operative Societies (LAMPS) in Tribal areas

(b) if so, how many Societies have been set-up till now in pursuance of the instructions from the centre

(c) the functions of the said Societies, and

(d) whether there is any aid from the Union Government?

Sri B Sreerama Murthy (Minister for Social welfore and Technical Education) – On behalf of the Minister for Co-ope-ration) (a) Yes, Sir

(b) No Societies have been set-up yet

(c) the funetions of the said societies are —

(1) Issue of production eredit

(2) Issue of Medium term loans for 3 years

(3) Issue of loans to tribals for consumption and social purpose

(4) Recovery of loans through sale proceeds of minor forest produce ef the tribals

(5) Owning of godowns for storing the minor forest produce and Agricultural produce.

(d) The aid from the Union Government will be in the share capital assistance, risk fund and financial assistance for construction of godown and medium term assistance from the tribal Development Blocks to serve as non-overdue cover to the financing agencies.

శ్రీ ఎమ్. నాగిరెడ్డి — ఏ కి సమాధానం చెబుతూ అవును అన్నారు, ఈ కో ఆపరేటివ్ సొసైటీస్ ట్రైబల్ ఏరియాలో ఇప్పటికి ఎన్ని ప్రారంభించబడినాయి. ఎంత షేర్ కేపిటల్ రన్ చేస్తున్నారో చెప్పగలరా ?

శ్రీ బి. శ్రీరామమూర్తి — ఇటువంటి ఏర్పాటు చేస్తే బాగుంటుందని గవర్నమెంటు ఆఫ్ ఇండియా ఒక సూచన చేయడం జరిగింది దీనిని అనుసరించి ఆర్గనైజేషన్ స్ట్రక్చర్ అంతా ఏర్పాటుచేసే నిమిత్తం ఒక కమిటీని కాన్స్టిట్యూట్ చేసి ఆగస్టు మాసంలోగా రిపోర్టు పంపించమని చెప్పారు ఆ రిపోర్టు డిశంబరులో అక్కడికి వెళ్ళింది. ఇంకా గవర్నమెంటు ఆఫ్ ఇండియా స్టీరింగు కమిటీ ఆ రిపోర్టు కన్సిడర్ చేయాలి వారు అప్రూవ్ చేయాలి. అది అయిన తరువాత ఇంప్లిమెంటేషన్ క్వశ్చన్ వస్తుంది కమిటీ ఏప్రిలు 11 న సమావేశము అవుతుంది. మన రిప్రజెంటేటివ్స్ కూడా వెడతారు. అది ఫైనలైజు అయితే అయిన తరువాత వాళ్ళ ఫైనలైజేషన్ రిపోర్టును అనుసరించి క్వశ్చన్ ఆఫ్ ఇంప్లిమెంటేషన్ ఎరైజు అవుతుంది. ఇప్పటికి ఏమీ సెటప్ చేయలేదు.

ఎన్ వెంకటయ్య (కొడంగల్) — ఇపుడు కాన్స్టిట్యూషన్ని ఎమెండు చేసి లంబాడీలను కూడా షెడ్యూల్డు ట్రైబ్స్లో చేర్చడం జరిగింది. దేశంలో అన్ని ప్రాంతాలలో కూడా లంబాడీలు ఉన్నారు. గిరిజనప్రాంతంలో ఏ విధంగా కోపరేటివ్ సొసైటీసు ఏర్పాటుచేస్తున్నారో అట్లాగే ఆ లంబాడీల కోసం కూడా దేశంలో అన్ని ప్రాంతాలలో ఏర్పాటుచేయడానికి ప్రభుత్వం ఏమైనా ఆలోచన చేస్తుందా ? వాళ్ళ ఫైనాన్సియల్ పొజిషన్ ఎట్లా బాగుచేయాలనుకుంటున్నారు ?

శ్రీ భాట్టం శ్రీరామమూర్తి - లంబాడాలు షెడ్యూలు ఏరియాలో ఉన్నారు. లాండు క్వశ్చన్ వేరు లంబాడుల క్వశ్చన్ వేరు అది షెడ్యూలు ఏరియాకు సంబంధించినటువంటి ఒక ఏరేంజిమెంటుకి సంబంధించిన ప్రశ్న అది. షెడ్యూలు ట్రైబ్స్కి ఫైనాన్సియల్ ఎయిడ్ ఇచ్చే కార్పొరేషన్స తరఫున సహాయం జరుగుతుంది.

శ్రీ బి. రామశర్మ (దేవరకొండ) — షెడ్యూల్డు ప్రాంతంలో మాత్రమే వారికి ఏర్పాట్లు చేయబడుతున్నాయని అంటున్నారు మరి వీళ్ళను కూడా ట్రయిబల్సుగా గుర్తించిన తరువాత వీళ్ల ఆర్థిక పరిస్థితినిగురించికూడా ఆలోచించడానికి ప్రభుత్వం ఏమైనా చర్య తీసుకుంటుందా ?

శ్రీ భాట్టం శ్రీరామమూర్తి — షెడ్యూల్డు ట్రయిబ్స ఫైనాన్షియల్ కార్పొరేషన్ ఉంది. ఆ కార్పొరేషను ఆ పని చేస్తుంది.

శ్రీమతి జె. ఈశ్వరిబాయి — ఇది బిగిన్ అయినప్పటినుంచి మనకు కేంద్రం నుంచి ఎంత డబ్బు వస్తుంది. స్టేటు నుంచి కూడా మనం ఏమైనా స్పెండు చేస్తామా ?

శ్రీ భాట్టం శ్రీరామమూర్తి — ఇంకా స్కీమే ఫైనలైజు కాలేదు అప్రూవ్ కాలేదు పేటర్న్ ఆఫ్ అసిస్టెన్స్గాని క్వాంటమ్ ఆఫ్ అసిస్టెన్స్ [illegible] ఇంకా ఏమీ ఫైనలైజు కాలేదు. ఈరకమైన ఆర్గనైజేషన్ సెటప్ [illegible] బాగుంటుందని వారుచేసిన సూచన మీద ఒక కమిటీని వేసుకొని [illegible]

గవర్నమెంటాఫ్ ఇండియాకి నివేదించాము 11 ఏప్రిల్‌న కమిటి సమావేశము అయి దీనిని అప్రూవ్ చేయడం జరుగుతుంది, అది అయితే తక్కిన డిటేల్స్ వస్తాయి. వచ్చిన తరువాత మేము నివేదించగలుగుతాము.

శ్రీ పీటర్ పాల్ — షెడ్యూల్డు ఏరియాల వరకే ఈ బహుళార్థ సాధక సంఘాలను ఏర్పాటు చేయడం జరుగుతుంది అన్నారు వేరే ఏరియాస్‌లో అటువంటివాటికి చేయడానికి గిరిజన కార్పొరేషను ఉంది అంటున్నారు. అసలు గిరిజన కార్పొరేషను చౌకడిపోలను ఏర్పాటుచేయడానికి చేసినటువంటివే సెటిల్ అయిన ప్రాంతంలో ఏమీ సహాయం చేయలేని పరిస్థితిలో పడిపోయి మాకు ఏమీ ఫండ్సు రావడంలేదు, ఏజన్సీ ఏరియాకే మొత్తం పోతున్నాయి అంటున్నారు ఎరుకల ఏనాది మొదలయినవాళ్ళు కొండ ప్రాంతాలలోని సర్కారు జిల్లాలలో సెటిల్ అయిన ప్రాంతాలు ఉన్నాయి వారిని ఎందుకు కన్వర్టు చేయరో, మీ కార్పొరేషను వారికి ఎందుకు సహాయంచేయరు ? వాళ్లపాలాలన్ని కార్పొరేషను క్రిందకు తీసుకువచ్చినా వాళ్ళకు సహాయం చేసే కార్యక్రమంలేదు 5 సంవత్సరాల నుంచి నేను గిరిజన వెల్ఫేర్ డిపార్టుమెంటుతోటి కరెస్పాండెన్సు చేస్తున్నాను. గోపాలపురం ఏనాది కాలని ఒకటి ఉంది

శ్రీ ఖాట్టం శ్రీరామమూర్తి — గిరిజన కోపరేటివ్ కార్పొరేషన్ ట్రయిబల్సు అందరికీ కూడా సహాయము చేయాలి లంబాడాలకు కూడా సహాయము చేయాలి అందులో ఏ రకమైన పొరపాటు జరగడానికి వీలులేదు

శ్రీ డి వెంకటేశం — లార్జి స్కేలు సొసైటీసు ఫైనలైజు కాలేదు అన్నారు సంతోషం ట్రయిబలు కార్పొరేషను అని చెప్పి వైజాగులో హెడ్ ఆఫీసు పెట్టి దాదాపు 5, 6 సంవత్సరాలు అయింది. కేంద్రప్రభుత్వం నుంచి ఈ స్టేటుగవర్నమెంటు నుంచి వచ్చిన సబ్సిడీ ఎంత? గ్రాంటు ఎంత? ట్రయిబలు డెవలప్‌మెంటు కోసము సెంట్రలు గవర్నమెంటు మనకు ఇచ్చిన గ్రాంటు ఇయర్ వారీ ఎంత ?

శ్రీ ఖాట్టం శ్రీరామమూర్తి.— ఈ ప్రశ్న లేమ్ప్స్‌కి సంబంధించిది. గిరిజన కార్పొరేషన్‌కి గవర్నమెంటు ఆఫ్ ఇండియా చేసిన సహాయం ఎంత అని తెలుసుకోవాలంటే వేరే ప్రశ్న వేయాలి ?

## Constitution of large sized Multi-purpose Co-operative Societies for Tribal population

54—

*8987 Q —Sri Nissankararao Venkata Ratnam —Will the Minister for Co-operation be pleased to state.

(a) whether the Central Government suggested to all the states to have simple credit and Marketting structure called large sized multi-purpose Co-operative Societies (LAMPS) for the Tribal population, and

(b) if so, the steps taken by the state Government to constitute LAMPS?

Sri B Srirama Murty —

(a) Yes, Sir

(b) The Government appointed a committee under the Chairmanship of Ist member Baard of Revenue to examine the matter regarding organisation of Large Sized Multipurqose Co-operative societies (LAMPS) in Trible areas The Committee submitted its report in December 1976 The report has been sent on 19-12-1676 to the Government of India for consideration at a Regional Meeting proposed to be convened by them

శ్రీ ఎన్ వెంకటరత్నం —గిరిజనాభివృద్ధి కోసము వివిధ రీతులలో సహాయం జరుగుతోంది అన్ని కలిసి ఒక రకమైన సిస్టమ్‌లో చేయాలి అని సెంట్రల్ గవర్నమెంటు '0 11 అక్టోబరు 76లో బ్రహ్మానందరెడ్డిగారు వివిధ రాష్ట్రాలతోను సంప్రదింపులు చేశారు ఆ సంప్రదింపులలో మన రాష్ట్రం తరఫున ఎవరు వెళ్ళారు ? మన ప్రపోజల్స్ ప్రకారం మనం సెంట్రల్ గవర్నమెంటు నుంచి ఎంత డబ్బు అడిగాము ?

శ్రీ భాట్టం శ్రీరామమూర్తి ·—వారు ఏ యే స్టేట్స్‌తో ఎప్పుడు సమావేశము చేశారో ఎవరు వెళ్ళారో నేను చెప్పలేను. నాకు గుర్తు లేదు లాంప్స్ గురించి వారు అడిగిన ప్రశ్న ఆ ప్రశ్నకు నేను జవాబు చెప్పాను. దానికి ఏర్పాటు చేయడం జరిగింది ఇందాకటి ప్రశ్న ఇది సిమిలర్‌గా ఉన్నాయి. రిపోర్టు గవర్నమెంటాఫ్ ఇండియాకు పంపించాము. అది ఫైనలైజ్ అయిన తరువాత according to the final decision taken there we will be able to set up.

శ్రీ ఎన్. వెంకటరత్నం —ఇది 12 అక్టోబరు 76న హిందూ పేపరులో వచ్చింది బ్రహ్మానందరెడ్డిగారు వివిధ రాష్ట్రాలను పిలిచి సంప్రదింపులు చేశారు అని ఉంది మన రాష్ట్రం తరఫున ఎవరూ వెళ్ళలేదా ? ప్రపోజల్స్ పంపించాము అన్నారు. వాటి ప్రకారం సెంట్రల్ గవర్నమెంటు నుంచి మన స్టేట్‌కి ఎంత వ్యయము అవుతుందని మన ప్రపోజల్స్‌లో తెలియ చేశారు

శ్రీ భాట్టం శ్రీరామమూర్తి —గవర్నమెంటాఫ్ ఇండియాలో ఎన్నో మీటింగులు జరిగాయి. అవి బ్రహ్మానందరెడ్డిగారి లెవెల్‌లో జరిగి ఉండవచ్చు దానికి స్పెసిఫిక్ క్వశ్చన్ వేస్తే దానికి సమాధానము చెప్పగలుగుతాము ఇది లాంప్స్ కాన్‌స్టిట్యూట్ చేయడానికి సంబంధించిన ప్రశ్న లాంప్ కాన్‌స్టిట్యూట్ చేయాలని గవర్నమెంటాఫ్ ఇండియా నుంచి జూలై మాసములో మనకు కమ్యూనికేషన్ వచ్చింది. దానిని అనుసరించి మనము కమిటీ వేశాము దానిమీద రిపోర్టు పంపాము. ఫైనలైజ్ చేశాక ఇంప్లిమెంటేషన్ క్వశ్చన్ వస్తుంది. దీనికి సంబంధించి ఇంతే ఇంకా ఏదైనా ఉంటే వేరే ప్రశ్న వేయండి

శ్రీ ఎన్ వెంకటరత్నం :—దానికోసం సెంట్రల్ గవర్నమెంటునుంచి మనము ఎంత డబ్బు అడిగాము అనేది నా స్పెసిఫిక్ క్వశ్చన్.

శ్రీ భాట్టం శ్రీరామమూర్తి :—మన రాష్ట్రం తాలూకు పరిస్థితులను అవసరాలను దృష్టిలో పెట్టుకొని ఆర్గనైజేషన్ స్ట్రక్చర్ ఒకటి తయారు చేయమని చెప్పారు. ఇది తయారు చేయడం జరిగింది. తయారు చేసి వారికి నివేదించడం జరిగింది అయితే వారు ఏ రకమైన సహాయం ఇస్తారు ఏ రూపములో ఇస్తారు, ఎంత ఇస్తారు అనేది ఇంకా ఫైనలైజు కాలేదు ఫైనలైజు అయితే తరువాత మొత్తం అంతా నేను నివేదించగలను

## District Collectors to Consult Local M L As in Respect of Developmental Activities

55—

*8354 Q :—Sri Nallapareddi Sreenivasul Reddi (Gudur) :—Will the Minister for Panchayat Raj be pleased to state :

(a) whether the state Government have directed the Distric Collectors to consult the local M L As regarding sanction and implementation of developmental activities,

(b) whether the state Government have also instructed the District Collectors to go to the headquarters of all the Panchayat Samithis atleast once in a year to receive representations from the people and take spot decisions if possible , and

(c) if so, whether a copy of the instructions issued in this regard will be placed on the table of the House ?

(Minister for Panchayati Raj) Sri L Laxamandas :—(a) (b) No Sir

(c) Does not arise

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి :—అధ్యక్షా, అనధికార ప్రజా ప్రతినిధులను డెవలప్‌మెంట్ యాక్టివిటీస్ అమలులో ఇన్‌వాల్వు చేయాలనేది 6-10 a. m.
పంచాయితీరాజ్ యొక్క ఉద్దేశ్యము జిల్లాలో ఏమి అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయో తెలియకుండా ఉంది. అధికారులు అనధికారుల మధ్య ఏ విధంగా సమన్వయము చేసి అమలు జరుపుతారు ?

శ్రీ యల్ లక్ష్మణదాసు :—గౌరవ సభ్యులు చేసిన సూచన సమంజసముగా ఉంది. కాని ఇప్పుడు కలెక్టర్స్‌కు చాల హెవీ వర్కు వుండటవల్ల అన్ని మీటింగ్స్‌కి అటెండ్ అవుతున్నట్లు కన్పించడము లేదు అందువల్ల కొత్త యాక్టులో కలెక్టర్స్‌ని తీసివేసి చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్స్‌ని వేస్తున్నాము డెవలప్‌మెంట్ కార్యక్రమాలు వారి పైన పెట్టాము కొత్త ఆక్టు అమలులోకి వచ్చిన తరువాత గౌరవ సభ్యులు యిచ్చిన సలహాలను పాటించడానికి ప్రయత్నము చేస్తాము

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి:—జిల్లా పరిషత్తుల స్పెషల్ ఆఫీసర్సుగా కలెక్టర్సు వున్నారు. జిల్లా పరిషత్తులలో ఏమి జరుగుతున్నదో శాసన సభ్యులకు తెలియకుండా వుంది. సమితి మీటింగ్సుకి శాసన సభ్యులను పిలవాలని స్పెసిఫిక్ ఇన్‌స్ట్రక్షన్సు వున్నప్పటికి గూడూరు సమితి నుంచి నాకు ఇంత వరకు ఒక్క అహ్వానము రాలేదని ఆరోపిస్తున్నాను. ఏ విధంగా శాసన సభ్యులకు ఈ కార్యక్రమాలతో సంబంధము పెట్టబోతున్నారు.

శ్రీ యల్. లక్ష్మణదాసు:—నెలకొకసారి సమితి మీటింగ్‌లకు పిలవాలని స్ట్రిక్ట్ ఇనిస్ట్రక్షన్సు యివ్వడము జరిగింది. ఎక్కడైనా వయొలేషన్సు జరిగివుంటే ఆ ఆఫీసర్సు మీద తగు చర్యలు తీసుకొంటాము.

శ్రీ యమ్. నాగిరెడ్డి:—సమితులలో కో ఆర్డినేషన్ లేదు. ఆఫీసర్సు యొక్క అధికారమే వుంది కాని కొంత వరకైనా మంత్రిగారు అంగీకరిస్తున్నారు ఎమర్జెన్సీ రద్దు అయిపోయింది. పార్లమెంట్‌కు ఎన్నికలు పీస్‌ఫుల్‌గా జరిగాయి సమితులకు జిల్లా పరిషత్తులకు ఎన్నికలు జరిగి చాల సంవత్సరాలు అయినది. వెంటనే ఎన్నికలు వాటికి కూడ జరిపి ఆ సంస్థలు కూడ ప్రజాస్వామికముగా వర్క్ చేయడానికి ఎందుకు చర్యలు తీసుకోకూడదు? ఎప్పటిలోగా ఎన్నికలు జరుపుతారు?

శ్రీ యల్. లక్ష్మణదాసు:—వీటి గురించి ఆలోచన చేసి నిర్ణయము చేస్తామని ముఖ్యమంత్రిగారు నిన్ననే కదా ఇక్కడ చెప్పారు.

శ్రీ పి. రామచంద్రారెడ్డి (కొవ్వూరు):—అధ్యక్షా, అన్ని జిల్లాలలో కూడ కలెక్టర్సు వారికి యిష్టము వచ్చిన పనులు తీసుకొనడము, యిష్టము లేని పనులు చేయకపోవడం జరుగుతున్నది. ఒకొక్కసారి శాసనసభ్యులకు కూడా తెలియకుండా కొన్ని పనులు ప్రజలకు అవసరము లేనివి కూడా జరుగుతున్నాయి. కలెక్టరు నెలకు ఒక సారి మీటింగ్ పెట్టి వారివారి నియోజకవర్గాలలో ఏమి పనులు జరుగుతున్నాయో శాసనసభ్యులతో కన్సల్టు చేసి, వారి సలహా మేరకు ఫైనలైజ్ చేయాలని ఇన్‌స్ట్రక్షన్సు యిస్తారా?

శ్రీ యల్. లక్ష్మణదాసు:—సమితులలో మీటింగ్సుకి శాసనసభ్యులను పిలవలేదని కొన్ని కంప్లైయింట్స్ వచ్చినట్లు వుంది. అటువంటిది లేకుండా నెలకొకసారి సమావేశమును ఏర్పాటుచేసి, ఏమి అభివృద్ధి కార్యక్రమాలను తీసుకొనబోతున్నారో శాసనసభ్యులతోను, సర్‌పంచ్‌లతోను కన్సల్ట్ చేయాలని ఇన్‌స్ట్రక్షన్సు ఇస్తాము.

శ్రీ యమ్. నాగిరెడ్డి:—పాయింట్ ఆఫ్ ఆర్డర్ సర్. పంచాయతీ రాజ్ మంత్రిగారు కలెక్టరుకు ఇన్‌స్ట్రక్షన్సు యిస్తామంటున్నారు. కలెక్టరు రెవిన్యూ అధికారి కనుక ముఖ్యమంత్రిగారు, రెవిన్యూ మంత్రిగారితోను కన్సల్టు చేసి ఇన్‌స్ట్రక్షన్సుని యిప్పిస్తారా? పంచాయతీ రాజ్ మంత్రిగారిని వారు కేర్ చేయరనుకొంటాను.

శ్రీ ఎల్ లక్ష్మణదాసు :—అది పొరపాటు అభిప్రాయము పంచాయతీ రాజ్ సంస్థలకు స్పెషల్ ఆఫీసర్‌గా వున్నప్పుడు ఇక్కడ కూడా శ్రద్ధగా పని చేయాలి లేకపోతే పంచాయతీ రాజ్ డిపార్టుమెంటు తగు చర్య తీసుకొన డానికి అధికారము ఉంది.

*Sri Syed Hasan (Charminar) — Part (B) of the question is "whether the State Government have also instructed the District Collectors to go to the headquarters of all the Panchayat Samithis atleast once in a year to receive representations from the people and take spot decisions if possible" The Minister replied that it does not arise What does it mean? Does he not think it necessary that the problems of the people should be tackled on the spot

Mr Speaker :—For (a) and (b) he said "No Sir" For (c) he said "does not arise"

*Sri Syed Hasan —I want a reply from him It is not a matter of public importance that such matters should be tackled on the spot

Sri L Laxmanadas —That is a very good suggestion Till now we have not given such instructions, I am experimenting this thing in Nizamabad district After receiving the results I want to instruct to all the Collectors to do the same thing in other districts also

శ్రీమతి జె ఈశ్వరీబాయి —ఎమర్జెన్సీ ఎత్తివేశారు పార్లమెంటుకి ఎన్నికలు జరిగాయి అట్లాగే తొందరలో సమితులకు, పరిషత్తులకు ఎన్నికలు ఎందుకు పెట్టకూడదు? కలెక్టర్లను స్పెషల్ ఆఫీసర్స్‌గా పెట్టడము వల్ల వారు చిన్న రాజాల క్రింద తయారైనారు. వారు ఆఫీసుకు వచ్చినా నడుస్తుంది రాకపోయినా నడుస్తుంది నిజామ్‌సాగర్ నీటి విషయము పైన నిజామాబాదు కలెక్టరు గారికి, ముఖ్యమంత్రి గారికి రిప్రజెంట్ చేశాము ఈ విషయములో ముఖ్యమంత్రి గారు చెప్పినా కలెక్టరు చర్య తీసుకొన లేదు.

శ్రీ యల్ లక్ష్మణదాసు — పంచాయతీ రాజ్‌కి సంబంధించిన విషయాలలో కలెక్టరు నెగ్లెక్ట్ చేస్తే తప్పకుండా చర్య తీసుకుంటానని హామీ ఇస్తున్నాను 9-20 a m

శ్రీ ఎ అప్పన్నదొర (విజయనగరం) — నా నియోజకవర్గములో నెల్లిమర్ల పంచాయతీ సమితి మీటింగ్‌ని పిలిచి సబ్ కలెక్టరు మీటింగ్‌కి రాలేదు రెండవసారి జరిగిన మీటింగ్‌లో "మీ సలహాలు నాకు అక్కర్లేదు నా యిష్టము వచ్చినట్లు చేస్తాను" అని చెప్పిన విషయాన్ని మంత్రిగారి దృష్టికి తీసుకు వస్తున్నాను సోషల్ వెల్‌ఫేర్ మంత్రిగారు కాంప్‌కు వచ్చినప్పుడు కూడా సబ్ కలెక్టరు రావడము లేదు. వూరుకొంటే ఏమి జరుగుతుందనేది కూడా ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తున్నాను

శ్రీ యల్ లక్ష్మణదాసు — గౌరవ సభ్యులు చెప్పినదాని ప్రకారము సబ్ కలెక్టరు మీటింగ్‌కి రాలేదనేది, 'మీ సలహాలు అక్కర్లేదని' చెప్పిన వాటి పైన వెంటనే వారినుంచి ఎక్స్‌ప్లనేషన్ తీసుకొంటాను ఎందుకు అటువంటి కార్యక్రమం చేశారో చర్య తీసుకుంటాను

Mr Speaker — They are Executive Officers They have got the liberty not to come to meeting, because of exigencies of work

శ్రీ యల్ లక్ష్మణదాసు — స్పెషల్ ఆఫీసర్ మీటింగ్‌ని పిలిచినప్పుడు వారు అటెండ్ కావాలి. వారి అబ్సెన్స్‌లో మీటింగ్ జరగటానికి వీలు కాదు దానిని కాన్సిల్ చేయవలసి వుంటుంది మీటింగ్ పెట్టి వారు రాకుండా వున్నట్లయితే వారి పైన చర్య తీసుకొనడానికి ప్రభుత్వము వెనుకాడదు.

శ్రీ సి హెచ్ పరశురామానాయుడు — నేను పంచాయతీ సమితి మీటింగ్‌కి వెళ్ళినపుడు కర్టెసీగా శాసన సభ్యులను పిలిచాము కాని 'మీకు ఇక్కడ మాట్లాడటానికి హక్కు లేదు' అని రూలింగ్ యిచ్చారు దానికి సంబంధించిన ప్రభుత్వ ఆర్డరు గురించి క్లారిఫై చేస్తారా?

శ్రీ యల్ లక్ష్మణదాసు — వారు చేసిన ఎలిగేషన్‌ని పరిశీలన చేసి సీరియస్ యాక్షన్ తీసుకుంటాము

శ్రీ డి వెంకటేశం — వారి దృష్టికి రాలేదు. తెలియదు అనడము కంటె రైల్వే స్టేషన్స్‌లో సజెషన్స్ అండ్ కంప్లైయింట్స్ పుస్తకము పెట్టినట్లుగా ఇక్కడ కూడా పెడితే సమితులకు కలెక్టరు వెళ్ళినపుడు బి డి ఓ పైన చేసిన కంప్లైయింట్స్ చూడడానికి అవకాశము వుంటుంది. కనుక అటువంటి ఏర్పాటు చేస్తారా?

శ్రీ యల్. లక్ష్మణదాసు ,— పీపుల్స్ రిప్రజెంటేటివ్స్ వెళ్ళినపుడు ఇటువంటివి జరిగితే వెంటనే రిపోర్టు పంపించడము మంచిది కాని పుస్తకాలు పెట్టడము మంచిది కాదేమో ఆలోచించాలని మనవి చేస్తున్నాను

శ్రీ పి. సన్యాసిరావు (విశాఖపట్నం—2) ·— తప్పకుండా చూస్తాను. చేస్తాను అంటున్నారు. మంత్రులు వస్తే అందరు ఆఫీసర్స్ వస్తారు. స్థానికముగా వున్న సమస్యలను అధికారులు పరిష్కరించడానికి చర్యలు తీసుకొనక పోవడము ప్రజాస్వామ్యము అంటారా?

తరువాత ట్రెజరీ బెంచెస్‌లో కాషాయవస్త్రిలు ధరించిన మంత్రిగారు వచ్చారు. వారు పార్టీ ఏమైనా మార్చారా? లేక సాధువు అయినారా? అనే అనుమానము వస్తున్నది.

శ్రీ పి శ్రీరామమూర్తి (నగరికటకం) — జిల్లా పరిషత్తులలో మన ప్రభుత్వం రిలీజ్ చేసిన గ్రాంటులో పూర్వం ఎస్టిమేషన్స్ తయారైన పనులనే ఎగ్జిక్యూట్ చేయాలని కలెక్టరులు అభిప్రాయ పడుతున్నారు. ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకొని స్టాండింగ్ కమిటీలో నిర్ణయించి, లెజిస్లేటర్ల సలహా తీసుకొని ప్రజల అవసరాలు తీర్చే కార్యక్రమాలు తీసుకోవాలని మంత్రిగారు ఉత్తర్వులు పంపిస్తారా?

శ్రీ యల్ లక్ష్మణదాసు — స్టాండింగ్ కమిటీ కాదు. శాసన సభ్యులను సమావేశపరచి నెలకొకసారి మీటింగు పెట్టి ఈ విషయాలను చర్చించవలసిందని ఇన్‌స్ట్రక్షన్స్ ఇవ్వడం జరుగుతుంది

## Selling of the Properties of M C Laurin High School, Kakinada by the Management

56—

*9369 Q —Sri C V K Rao —Will the Minister for Education and cultural Affairs be pleased to state ,

(a) whether any represantation has been received by the Government stating that the properties of the M C Laurin High School Kakinada which is a century old educational institution, are being sold away' alienated and depleted dy the management of said missionary private school and that the education of the students is being hampered , and

(b) if so, the steps taken by the Government to protect this educational institution?

Minister for Education and Cultural Affairs (Sri M V. Krishna Rao) —(a) Yes Sir,

(b) Due to factions in the management, both the parties have approached the Court, claiming the property of the institution The matter is pending in the High Court As the matter is subjudice further action can be taken only ofter the Writ Petition is disposed by the High Court

శ్రీ సి.వి.కె రావు·—అసలు ఫ్యాక్ట్సను ఎడ్యుకేషన్ డిపార్టుమెంటు సప్రెస్ చేస్తున్నది మెక్‌లారిన్ హైస్కూలు వందల ఎకరాల భూమి వుంది, హౌసెస్ వున్నాయి ఈ ప్రాపర్టిస్ వంద సంవత్సరాల క్రిందట ఫారిన్ మెషినరీ ఎసోసియేషన్ డొనేట్ చేసింది ఇప్పుడు మేనేజిమెంటువారు కాజేస్తున్నారు. అక్కడ స్థానికులుగా ఉన్న అధిపతులు అధికారులను లోబర్చుకొని అనేక మాయ పద్ధతులతో ప్రాపర్టిని కాజేస్తున్నారు. ఆ స్కూలుకు సంబంధించిన ప్రాపర్టి ప్రభుత్వ అనుమతి లేనిదే అమ్మకూడదని వుంది. ప్రభుత్వం ఒక ఆఫీసరును అక్కడకు పంపి అలా అమ్మబడ్డాయా లేదా అని విచారణ చేయిస్తారా ? ఈ విషయంలో నేను అనేక సార్లు పిటిషన్స్ ఇచ్చాను.

శ్రీ యం వి. కృష్ణరావు, —ఇది కోర్టు తగాదాలలో వుంది, కరస్పాండెంట్ ఎవరో తేలితే తప్ప అమ్మడానికి వీలు లేదు, సి వి. కె రావుగారు ఇచ్చిన పిటిషన్స్‌కు సంబంధించి విచారణ చేస్తున్నాము డి ఇ ఓ విచారణ చేస్తున్నారు. కోర్టు నుండి వచ్చిన తరువాత ఇది తేలుతుంది.

శ్రీ సి. వి. కె. రావు·—ప్రాపర్టికి సంబంధించిన విషయం కోర్టులో లేదు. ప్రాపర్టి విషయంతో తగాదా లేదు. కాని దానిని కాజేస్తున్నారు.

శ్రీ యం వి. కృష్ణరావు:—ప్రాపర్టికి కానిస్టిట్యూషనల్ ప్రొటెక్షన్ వుంది సభ్యులిచ్చిన పిటిషన్‌ను విచారిస్తున్నాము.

శ్రీ సి వి కె. రావు: - ప్రాపర్టీ అమ్మడానికి వీలు లేదని ఎగ్రిమెంటు వుంది He has given totally a wrong answer He is liable for contempt of the House Let an officer go into the business

శ్రీ యం వి. కృష్ణారావు —గౌరవ సభ్యులు కోరినట్లు ఇక్కడ్నుంచి డిప్యూటీ డైరక్టరును పంపించి ఎంక్వయిరీ చేయిస్తాము

Starting of Women's College at Nalgonda Town

57—

*9124 Q —Sri B Rama Sarma —Will the Ministsr for Education and Cultural Affairs be pleased to state

(a) whether proposals have been received for Women's College at Nalgonda Town ,

(b) whether contributions have been received from the Public for Women's College ,

(c) if so, whether the Women's College will be started from the 1977 academic year ; and

(d) whether it is a fact that an unofficial committee was constituted for collection of donations ?

Sri M V. Krishna Rao ,—(a) & (b) Yes, Sir.

(e) No, Sir

(d) Yes, Sir

శ్రీ బి. రామశర్మ :—కన్సిడరేషన్‌లో వుందంటున్నారు. కనీసం 77 విద్యా సంవత్సరం నుంచి అయినా ప్రారంభిస్తారా?

శ్రీ యం. వి కృష్ణారావు .—యు జి. సి. వారు కొత్త కాలేజీలు పెట్ట వద్దని లెటర్ వ్రాశారు. అయినా వారిని తిరిగి ఎడ్రెస్ చేసి, వారి పర్మిషన్ తీసుకొని వచ్చే సంవత్సరం ప్రారంభిస్తామనుకొంటున్నాము

Sri P Govardhan Reddy (Munugodu) —We have collected that money with great difficulty I request the Minister to give a positive assurance that it should be started by next academic year.

శ్రీ యం వి కృష్ణారావు :—వచ్చే సంవత్సరం నుండి ఓపెన్ చేయాలని ప్రయత్నం. అది పర్మిషన్ తీసుకుని చేస్తాము

Expenditure on Official Language Commission

58—

*9316 Q,—Sri Nissankararao Venkataratnam —Will the Minister for Education and Cultural Affairs be pleased to state ·

(a) the annual expenditure on "Official Language Commission" headed by Sri Vavilala Gopalakrishnaiah ,

(b) the work turned out by the Commission so far ;

(c) its probable duration ?

Sri M V Krishna Rao —(a) The annual expenditure of the official Language Commission so far incurred is

| | | | | | |
|---|---|---|---|---|---|
| 1) | 19-3-74 | to | 31-3-74 | Rs | 924-70 |
| 2) | 1-4-74 | to | 31-3-75 | Rs | 23,385-20 |
| 3) | 1-4-75 | to | 31-3-76 | Rs | 43,573-58 |
| 4) | 1-4-76 | to | 18-3-77 | Rs | 49,842-72 |

(b) The Commission, besides touring all the 21 Districts in this State and visiting offices and holding discussions with Officers, has finalised Departmental Glossaries pertaining to 8 Departments It has also taken up preparation of an Administrative Glossary containing 10,000 words, and finalised the work upto the letter "L" i e , 1/3 of the work. The Official Language Commission submitted an Interim Report in September, 1975 making recommendationa on all its terms of reference It has also been supervising the work of the Translation Cell in Secretariat which is attending Translation of Codes, manuals, Notifications etc , and of the Research Cell in the Government Printing Press which is attending to the work of Telugu typewriters and Lino-Composing machine

(c) The term of the Commission expired by 18-3-1977

శ్రీ ఎన్. వెంకటరత్నం :—వావిలాల గోపాలకృష్ణయ్య గారు క్యాబినెట్ హోదాలో గల పదవిలో వుండి పని చేశారు అయినా ఆయన హానరోరియం తీసుకోలేదు. ఫస్ట్ క్లాసులో ప్రయాణం చేయలేదు. డబ్బు చాలా ఖర్చయింది, ఇంకా చేయవలసిన పని వుంది గోపాలకృష్ణయ్య గారు కొన్ని ప్రిన్సిపుల్స్ మీద రిజైన్ చేశారు వారిని తిరిగి ఆహ్వానించి కమిటీ ఎప్పాయింటు చేస్తారా?

శ్రీ యం. వి కృష్ణారావు - ఆయన వద్దని రిజైన్ చేశారు. మళ్ళీ కమిటీ కాన్‌స్టిట్యూట్ చేసేటప్పుడు ఎవరిని వేయాలో ఆలోచించి వేస్తాము.

### LAPSING OF THE AMOUNT ALLOTTED FOR SCHOLORSHIPS TO THE STUDENTS BELONGING TO BACKWARD CLASSES AND ECONOMICALLY BACKWARD CLASSES

59—

*6211-(P) Q —Sarvasri U A. Suryanarayana Raju, K V S Padmanabha Raju and R D S Suryanarayana Raju —Will the Minister for Tribal Welfare and Technical Education be pleased to state ·

(a) the amount allotted for the financial years 1973-74 and 1974–75 to the Visakhapatnam district for the purpose of providing scholorships to the students belonging to the Backward classes and Economically Backward classes who continue higher studies (post matric) ;

(b) the amount lapsed without being spent out of the amounts allotted for 1973–74 ,

(c) whether it is a fact that a large portion of the amount allotted for this financial year is likely to get lapsed for want of utilisation of the said funds so far , and

(d) if so, the reasons therefor?

Sri K B Narasappa (Minister for Sugar and Backward Classes Welfare)

(a) The amount allotted to the Visakhapatnam District for disbursement of scholarships for the years 1973–74 and 1974–75 is as follows —

| Year | Backward Classes | Economically Backward Classes. |
|---|---|---|
| 1973-74 | Rs 1,85,000 | Rs 1,48,240 05 |
| 1974-75 | Rs 3,02,000 | Rs 1,10,000 00 |

(b) The entire amount allotted during 1973-74 was spent

(c) No, Sir

(d) Does not arise

9-30 a m. శ్రీ సి.పీటర్ పాల్ —వెనుకబడిన తరగతుల వారికి హారిజనులకు క్రయిస్తవులకు ఏమయినా స్కాలర్‌షిప్స్‌కు కేటాయింపు వున్నదా? ఉంటే ఎంత?

శ్రీ కె బి. నరసప్ప — ఇపుడు సెపరేటు కేటాయింపు ఏమీ లేదు. ఉన్నంతవరకు మెరిట్ బేసిస్ మీద కన్సిడర్ చేయడము జరుగుతున్నది.

## SANCTIONING OF AMOUNTS FOR THE DEVELOPMENTAL ACTIVITIES TO THE MARKET COMMITTEES

60—

9442 Q—Sarvasri D Sankaraiah and M. Nagireddy —Will the Minister for Harijan Welfare and Marketing be pleased to state ·

(a) whether the Government have sanctioned any amount for developmental activities under the Small Farmers Development Agency (SFDA) to the Market Committees in the State ,

(b) if so, how much for each Committee ,

(c) whether the Government propose to grant loans to the Market Committees for the construction of ware houses ; and

(d) if so, the details of the said scheme?

Sri P. Mahendranath (Minister for Harijan Welfare) :

(a) Yes,Sir

(b) Statement placed on the Table of the House.

(c) No, Sir

(d) Does not arise

DETAILS OF SMALL FARMERS DEVELOPMENT AGENCY GRANTS SANCTIONED IN THE STATE FOR THE YEARS 1973–74 TO 1976-77

| Year | District | Agricultural Market Committee | Amount sanctioned |
|---|---|---|---|
| (1) | (2) | (3) | (4) |
| | | | (in Rupees) |
| (1) 1973-74 | Cuddapah | Cuddapah | 1,00,000 00 |
| | Nalgonda | Nalgonda | 95,500 00 |
| | | Nakrekal | 84,000 00 |
| | | Alir | 79,700 00 |
| | | Suryapet | 67,500 00 |
| | | Total . | 3,26,700 00 |
| | | Grand Total | 4,26,700 00 |
| (2) 1974-75 | Cuddapah | Proddatur | 1 00,000.00 |
| | Nalgonda | Chityal | 1,00,000.00 |
| | | Grand Total | 2,00,000 00 |
| (3) 1975-76 | Srikakulam | Amadalavalasa | 1,00,000 00 |
| | | Ponduru | 1,00,000 00 |
| | | Kanchili | 1,00,000 00 |
| | | Bobbili | 500,000 00 |
| | | Parvathipuram | 50,000 00 |
| | | Total , | 4,00,000 00 |

| (1) | (2) | (3) | (4) |
|---|---|---|---|
| | East Godavari | Tuni | 67,300 00 |
| | Nalgonda | Bhongir | 100,000 00 |
| | Warangal | Jangaon | 64,00 00 |
| | Khammam | Yellandu | 40,000 00 |
| | | Madhira | 40,000 00 |
| | | Total : | 80,000 00 |
| | | Grand Total . | 7,11,900.00. |
| (4) 1976-77 | Hyderabad | Narsing | 69,000 00 |
| | | Shankerpalli | 60,000 00 |
| | | Vikarabad | 50,000 00 |
| | | Total | 1,79,000 00 |
| | Nalgonda | Choutuppal | 1,00,000 00 |
| | | (Mongodu)-Chityal | 1,00,000 00 |
| | | (Neredcherla)-Kodad | 1,00,000 00 |
| | | (Motkur)-Choutuppal | 1,00,000 00 |
| | | Total | 4,00,000 00 |
| (5) 1976-77 | Khammam | Yellandu | 23,750 00 |
| | | Madhira | 21,500 00 |
| | | Kothagudem | 41,500 00 |
| | | Khammam | 25,000 00 |
| | | Total | 1,11,750 00 |
| | | Grand Total , | 6,90,750 00 |

శ్రీ ఎం. నాగిరెడ్డి —అధ్యక్షా, మేజా బల్ల పై పెట్టిన సమాధానములో 7 జిల్లాలలో మాత్రమే 20 లక్షల 29 వేల రూపాయలు శాంక్షన్ చేసినట్లు చెప్పారు 73-74 సంవత్సరము నుండి 1976 సంవత్సరము వరకు అన్నారు మరి మిగతా జిల్లాలలో ఎందుకు డెవలప్‌మెంట్ కోసం డబ్బు శాంక్షన్ చేయలేదు. అందులో మార్కెట్ కమిటీలు ఎక్కువగా ఉన్నటువంటి గుంటూరు జిల్లాకు ఒక నయాపైసా కూడా సాంక్షన్ చేయలేదు కారణము ఏమిటి? మిగతా జిల్లాల్లో ఈ లోన్సు గ్రాంట్సు రావడానికి ప్రభుత్వము ఏమి చర్యలు తీసుకుంటున్నది.

శ్రీ పి మహేంద్రనాథ్ —అధ్యక్షా, ఇది స్మాల్ ఫార్మర్సు డెవలప్ మెంటు కొరకు ఉద్దేశించినటువంటిది కేంద్ర ప్రభుత్వమువారు కొన్ని ప్రాంతాలలో నిధులు యివ్వడము జరిగింది కేంద్ర ప్రభుత్వము వారు ఎక్కడయితే నిధులు యివ్వలేదో అక్కడ మార్కెటింగ్ కమిటీల కొరకు నిధులు సమాకూర్చడము జరుగుతున్నది సి ఎం ఎస్‌కు 10 శాతము వరకు గిడ్డంగుల నిర్మాణమునకు గాను ఋణ సదుపాయము కల్పించడము జరిగింది

శ్రీ ఎం నాగిరెడ్డి —స్మాల్ ఫార్మర్స్ ఏజెన్సీ గుంటూరు జిల్లాలో కూడా ఉన్నది. స్మాల్ ఫార్మర్స్ ఎసోసియేషన్స్ ఉన్నటువంటి ప్రాంతాలలో నైనా లేక కొన్నింటికే యిస్తున్నారా ?

శ్రీ పి మహేంద్రనాథ్ —స్మాల్ ఫార్మర్స్ డెవలప్ మెంటు ఏజెన్సీలు ఏ ఏ ఏరియాలలో ఉన్నాయో వారి కార్యక్రమాలు ఏఏ ప్రాంతాలలో అమలులో ఉన్నదో కేంద్ర ప్రభుత్వపు ఇనస్ట్రక్షన్స్ ప్రకారము అక్కడ కొన్ని నిధులు ఏర్పాటు చేయడము జరుగుతోంది

శ్రీ డి వెంకటేశం —ఈ స్మాల్ ఫార్మర్సు మార్కెటు కమిటీ ద్వారా లోన్సు ఏమయినా ఎడ్వాన్స్ చేయడానికి పరిశీలన చేస్తారా ?

శ్రీ పి. మహేంద్రనాథ్ —ఉచితముగా ఒక లక్ష రూపాయలు ఒక్కొక్క మార్కెట్ కమిటీకి యిస్తున్నది

శ్రీ డి వెంకటేశం —నాకు తెలుసు ఎడ్వాన్స్ తీసుకొని స్మాల్ ఫార్మర్స్ యిచ్చిన డబ్బు ఎవరికో పోతుంది మార్కెట్ కమీటీలలో డబ్బు లేనందువల్ల యీ ఫార్మర్సుకు అప్పులు యిచ్చే ప్రతిపాదన ఏమయినా ఉన్నదా ?

శ్రీ పి. మహేంద్రనాథ్ —ఏమి లేదు

## MATTERS UNDER RULE 329

re (1) Enhancement in the sale price of milk by The A.P. Dairy Development Corporation

Sri C V K. Rao —Sir, Andhra Pradesh Dairy Development Corporation has enhanced the sale price of milk by ten paise per litre to be imposed on the consumers from April 1st which is burdensome on the people and hence the enhancd price should be cancelled and the Minister for Animal Husbandry should make a statement accordingly

అధ్యక్షా, ప్రతి లీటరు పాలమీద ఏదో సాకుచెప్పి ధరను పెంచుతూ వచ్చారు దీనివల్ల ప్రజలకు చాలా యిబ్బంది కలుగుతున్నది. దీనికి సంబంధించిన 9 40 a.m కార్పొరేషన్‌ను ఎందుకు పెట్టామంటే ఎఫిషియంట్ ఎడ్మినిస్ట్రేషన్ చేసి ప్రజలకు పాల విషయంలో మంచి సదుపాయాలు కలుగజేయాలని ఉద్దేశ్యముతో చేశాము.

కాని యీ కార్పొరేషను నడవడానికి విపరీతమైన ఖర్చులు చేస్తే అనవసరం అవుతుంది. పాల ధర ఎందుకు పెంచారంటే మాకు ఖర్చులు ఎక్కువ అవుతున్నాయి అని చెప్పవచ్చు ఖర్చులు భరించడానికి అని 10, 20 పైసలు లీటరుకు ఎక్కువ చేస్తే యిట్లా ఖర్చులు ఎందుకు అవుతున్నాయి అనేది చూడడము లేదు ఈ విధముగా సామాన్యమైన కుటుంబాలను బాధలు పెట్టడం మంచిది కాదు. ఈ కార్పొరేషను సరిగా పనిచేయడము లేదని నేను ఛార్జి చేస్తున్నాను మంత్రిగారు దీనిని సమర్థించడము మంచిది కాదు. వారు యీ శాఖకు కొత్తగా వచ్చారు అసలు ఎందుకు యీ పాలమీద ధరలు పెరుగుతున్నాయి. కార్పొరేషన్ ఎడ్మినిస్ట్రేటివ్ చార్జెస్ పెరుగుతున్నాయి అంటాయి ఈ హౌస్‌ను సంప్రదించకుండా ఆర్బిట్రరీగా ధరలను పెంచడము మంచిది కాదు మంత్రిగారు ఖర్చులు మీట్ అవ్వాలి కదా అంటే ధరలు తగ్గించినంత మాత్రముచేత ఆ కార్పొరేషన్ నాశనము కాదు ఒకవేళ అది దివాలాతీసి నాశనము అయితే దానిని తీసి వేయడము మంచిది ప్రయివేటు సంస్థలకు అప్పగించడము మంచిది ఏకో పీసాకు 1, 2 పైసలు పెంచినా ఫరవాలేదు కాని 10, 5 పైసలు పెంచుతూ పోవడము మంచిది కాదు మీ దగ్గర యీ ఖర్చుల విషయములో డేటాఉంటే సబ్మిట్ చేయాలి గాని, శాసనసభ జరిగేటపుడు డిస్కషన్ సభ్యుల ముందుకు రావాలి అట్లా చేయకపోతే ప్రజలను లోకువ చేయడము అవుతుంది కాబట్టి యీ ధరలను పెంచడము స్టేచేసి మంత్రిగారు తమ విధ్యుక్త ధర్మాల్ని నెరవేర్చాలని కోరుతున్నాను.

పశుసంవర్ధక శాఖామంత్రి (శ్రీ పాని సూర్యనారాయణరాజు) .— అధ్యక్షా, 23-2-1977వ తేదీన ఆంధ్ర ప్రదేశ్ పాడి పరిశ్రమాభివృద్ధి పాలక వర్గము వారి 29వ సమావేశములో గేదె మరియు ఆవుపాల కొనుగోలు ధరను రెండు దఫాలుగా అనగా 1-4-77 తేదీ నుండి లీటరు ఒకటికి 10 పైసలున్నూ 1-5-1977 తేదీనుండి లీటరు ఒకటికి మరో 10 పైసలున్నూ యీ వేసవిలో పాల సేకరణను అభివృద్ధికిగాను పెంచాలని తీర్మానించారు దానివలన 1976 ఏప్రిల్‌లో పాలసేకరణ 59 77 లక్షలు కాగా, 1976 మేనుండి ఆగస్టు వరకు 186.25 లక్షల లీటర్లు కాగా 1977 మే నుంచి ఆగస్టు ఆఖరువరకు అనగా 2 మాసాలకు 236,28 లక్షల లీటర్లు సేకరణ అవుతుందని అంచనా పై విధంగా సేకరణ ధర పెంచడంవల్ల కార్పొరేషన్ సుమారు 55.76 లక్షల దాకా అదనపు ఖర్చు చేయవలసి ఉంటుంది.

వేసవికాలంలో ఎంతగానో పాల సేకరణ పడిపోయినపుడు యీ విధముగా సేకరణ ధర పెంచడము పరిపాటి లాభసాటి ధర రైతునకివ్వకపోతే వేసవిలో వారు అధిక ఉత్పత్తికి తోడ్పడరు. అందుచే వేసవిలో గిరాకీ తట్టుకోవడం యిబ్బంది కాగలదు. అంతేగాక మిగులు పాలను స్థానిక ప్రజలకు హోటళ్ళకు హెచ్చు ధరలకు అమ్ముకుంటారు. ఈ విధమైన అదనపు భారాన్ని తట్టుకోడానికి వీలుగా కొనుగోలు ధరను ఏప్రిల్‌లో 10 పైసలు మే నుంచి ఆగస్టు వరకు 20

పైసలు పెంచడముతోబాటు అమ్మకం ధరనుకూడా 7-4-1977 నుండి లీటరుకు 10 పైసలు చొప్పున మాత్రమే పెంచడానికి కార్పొరేషన్ తీర్మానించింది

1977 సంవత్సరపు ఆఖరుకు కార్పొరేషన్ పాల అమ్మకాలు 362 46 లక్షలు ఉండగలవని అంచనా, అదే గతసారి అంటే 1976-77 సంవత్సరములో అమ్మకాలు 321 61 లక్షల లీటర్లు ఉంది. కొనుగోలు ధర పెంచడంవల్ల సంభవించే అదనపు 55 16 లక్షల రూపాయల ఖర్చు ఉండగా అమ్మకం ధరను లీటరుకు 10 పైసలు పెంచినందువల్ల 38 24 లక్షల రూపాయలు రాగలవని భావించబడుతుంది ఈ విధముగా 16 92 లక్షల రూపాయలవరకు యీ కార్పొరేషనుకు నష్టము ఉంటుంది అందుచేత పాలధరను హెచ్చించే ప్రతిపాదనను విరమించుకోడానికి ఆవశ్యకత కనుపించదు

(శ్రీ) సి వి కె రావు —అధ్యక్షా, వారు 56 16 లక్షల అదనపు ఖర్చు అవుతుందని చెప్పారు అవి బోగస్ లెక్కలు అని చెప్పుతున్నాను. కనుక యీ హెచ్చించిన ధరనుబట్టి 38 24 లక్షలు అదనంగా ప్రజలనుండి తీసుకుంటుంది అది ప్రజలను దోపిడి చేయడం అంటున్నాను దీనిని మినహాయించను కార్పొరేషను చేస్తున్నది. అందుచేత తమవారు గిరి ఆలోచించి మంత్రిగారు యీ విషయంలో ఏదో కాగితము మీద వ్రాసుకొని, చదివి యిక్కడ పారేస్తే సరిపోతుంది అనుకుంటే ధర్మం కాదు. 1-4-77 నుండి పది పైసలు చేశారు యిక మూలిగే నక్కపైన తాటికాయ అన్నట్లు నీ దిక్కు వున్నవారికి చెప్పుకోండి అనే పద్ధతిలో మే నుండి 20 పైసలు చేస్తున్నారు ఆఫీసరు మంత్రిగారికి సరిగా బ్రీఫ్ చేశారో లేదో తెలియదు ఏమైనా 38 లక్షలు ప్రజలనుండి దోపిడి చేయడానికి ప్రభుత్వం పూనుకుంది ఖర్చులు 56 లక్షలు అన్నారు అందుకని చర్చకు అవకాశం యివ్వమని అంటున్నాను యిప్పటికి స్టే యివ్వమని కోరుతున్నాను 56 లక్షలు అంటే వూహించడానికి లేకుండా ఉంది యిది చేతకాని డిపార్టుమెంటు మంత్రిగారు క్రొత్తగా వచ్చారు, కొంత టైము తీసుకొని ఆలోచిస్తే బాగుంటుంది, రద్దు చేయమని కోరడం లేదుగాని యీ లెక్కలు యీ విధంగా చూపించడం మంచిది కాదు, చర్చకు అవకాశం యివ్వాలి అని కోరుతున్నాను

(శ్రీ) సాగి సూర్యనారాయణ రాజు —అధ్యక్షా, వారు వాడకూడని పదాలు వాడారు బోగస్ అంటే అర్థం ఏమిటో వారికే తెలును అవి బోగస్ అని వారు ఎట్లా రుజువు చేయగలరు? వేసవి కాలములో పశువులు పాలను తక్కువగా ఇస్తాయి అందరికి తెలిసిన విషయమే, రైతులకు, పశువులకు మేతకు సరిపోయే విధంగా అయినా డబ్బు గిట్టుబాటు కావాలి ఎప్పుడు కూడా ఆగస్టు సెప్టెంబరు నెలల్లో పాల ధరను తగ్గిస్తాము వేసవి కాలములో పాలు చాలా దూరమునుండి లారీలలో తీసుకురావలసి వుంటుంది. ఖర్చు ఎక్కువ అవుతుంది. పాడి పరిశ్రమను దృష్టిలో పెట్టుకొని యిది చేయడం అయింది 9-50 a.m.

Sri C V.K Rao —You should give us permission to bring this matter for discussion. It is an important matter.

Mr Speaker — I will not give any permission

Sri C V K. Rao —There is enormous corruption in this entire thing Therefore, I am levelling a charge

re (2) Demands of beedi leaf labourers

Sri M Omkar (Narsampet) —Sir, my submission very is simple. It runs as follows

"Some lakhs of workers of the beedi leaves collection in Andhra Pradesh have been getting prepared to go on strike within a week days for achieving their long standing demand of 10 paise for a bundle of 100 beedi leaves as recommended by the Estimates Committee in its IIIrd Report submitted to the Assembly on 1-8-1974 B-ignoring the recommendation of the said Estimates Committee thy Forest Department has decided to pay low wage rates in three catee gories as 4, 5 and 6 paise for a bundle of 100 leaves as specified by it.

As against the decision of Forest Department the contractors in 1974 and 1975 owing to the strikes of the labourers had to pay upto 9 paise for a bundle of 100 leaves But during the emergency period the enhanced rates were again cut down Hence an acute unrest has prevailed among the labourers of the beedi leaves collection and the strike is due to take place within a week and a great loss to the Government and to the labourers is bound to occur

In order to avoid the stirke and the loss thereof the Forest Department has to comply with the recommendation of the said Estimates Committee Hence this is a matter of urgent public importance."

I have raised this issue several times in the House In order to enlighten this matter some relevant points have to be explained The beedi leaves trade was nationalised in 71, if I am correct Before that the fight for the increase in wage rates was there between the private contractors and the labourers After the so-called nationalisation, the fight is between the Forest Department and the Labourers Now the Police is used to crush the strikes or struggles of the workers Infact this is an issue pertaining to the tribals whose number is in lakhs Speaker Sir, before the trade was nationalised the private contractors were forced to pay upto 10 paise for a bundle of 100 leaves I exhibited the contracts and the agreements arrived at between the private contractors and the labourers, but after nationalisation the Government, especially, the Forest Department defined the areas into three categories In one category for a bundle of 100 leaves four paise, in another category five paise and in the third category six paise was fixed, I don't know the basis on which this category is made, but so far as

I know this division is unscientific The Forest Department had to comply with the recommendation of the Estimates Committee, but on the other it had ignored The workers fought and their rates were increased in 1974-75 During the period of emergency by using the police force they got their enhanced rates cut down Inspite of severe repression in Khammam district during last year, they fought and their rates were increased upto 9 paise So, I don't know the reason why the Forest Department is denying to enhance their rates Our Hon'ble Minister for Forests has got lot of arguments in stock against my request The Forest Department is entertaining some wrong notion They believe that the labourers will be getting daily from Rs 5 to Rs. 6 This is a wrong notion I request the Minister to tell whether the Government is prepared to pay the average rate of Rs 2 daily per labourer If the Government is prepared to pay Rs 2/- I am prepared to give up my demand The Government is not prepared. In fact, according to my information as I have been working in the forest area, I have got close links with the tribal where there are getting not more than Re 1/- per day In a family consisting of 4 or 5 members, they all go and work and collect beedi leaves and tie them down in bundles One person in the name of one family will go to 'Kalla' where these bundles are store On record only one name of a family would be recorded and the names of others who participated in the trade are not recorded By seeing that name if the Forest Department comes to the conclusion that one member is getting Rs- 5 or Rs. 6, it would be a wrong conclusion as the names of the other members of a family were not mentioned on record The forest department is advancing argument inorder to weaken the demand of the labourers by saying in other States the rates are very low. I request the government to look into the matter whether there is uniformity in the wages either in the industrial workers or other fields Wherever the workers are conscious and fight, there, their wages will be higher and where the workers are backward, where they are not prepared to fight there, their wage rates will be lower So, examples of backward areas cannot be shown Hence my request to the hon Minister for Forests is that he should come forward with a clear assurance that the committee's recommendation will be complied with

Permit me, Sir to read out the recommendation of the Committee: "in the forest area of the Tribal Blocks, the beedi leaves which are the forest-produce are collected by the Girijans on wage basis at the rate of 5 or 6 paise for every bunch of 100 beedi leaves collected by them, and it is one of the main occupations of the Girijans in the forests During the Committee's visit to Khammam district the Tribal Welfare Officials and most of the Girijans represented to the Committee that the wages paid now for beedi collection to the Girijans are very low and

insufficient and requested to enhance the rate substantially

The Committee recommends that the wage rate for collection of beedi leaves requires revision from 6 paise to 10 paise for every 100 leaves as the amount of six paise is too low a wage"

This recommendation was made in 1974 So, Sir, I request the hon Minister to give a positive assurance in this regard,

The Minster for Forests (Sri Mohd Ibrahim Ali Ansari).—Sir, the hon member is well aware that Andhra Pradesh is paying more than any other adjoining States Actually our lowest rate is higher than their highest rate It looks very simple for the hon member to say that the rate should be enhanced by one paisa If we enhance the rate by one paisa, it is going to cost us Rs 25 lakhs If the suggestion of the hon member is accepted, then all our loves for labour will be lost We will be left with nothing With due consideration we have appointed an advisory committee On the recommendation of the Advisory Committee only, last year the rates were enhanced from 4, 5 and 6 paise to 5, 6 and 7 paise Now, at present we are not in a position to enhance them If the hon member so desires, we will reconstitute the Committee and ask them to reconsider and give us their suggestion To safeguard the interests of the labour, we have Joint Commissioner of Labour on the Advisory Committee But the hon member wants that a representative of the labour also to be nominated on the committee We will certainly consider and try to nominate a representative of labour also

10 00 a.m. Sri M Omkar — The hon Minister has referred to the Advisory Committee The present Advisory Committee is consisting of the representatives of the Forest Department and the Contractors The representative of the labour is not there I had requested several times to include one or two representatives of labourers in that committee That was ignored Ofcourse, now the hon Minister has given a positive assurance I am thankful to him The hon Minister has said that if one paisa is raised, there will be a loss of Rs 25 lakhs to the Government If that account is given to the House it will be misleading I would like to ask the Government whether they want to squeeze the labourers Out of their blood whether they want to accumulate their wealth They are saying that they are doing much work for the welfare of the tribals They are actually doing the work and they want reasonable rates of wages They are not asking any grant or gratice My request is that without any hesitation the hon Minister must take postive steps in accordance with the recommendation of the Estimates Committee I would like to have a clear assurance that the Government will look into the matter and take decisions in accordance with the recommendation of the Estimates Committee.

Sri Mohd Ibrahim Ali Ansari —I have already submitted that we will reconstitute the Advisory Committee and ask them to consider

### (3) Stoppage of sugar cane crushing in Nizam Sugar Factory

శ్రీ ఎమ్ బాగారెడ్డి (జహీరాబాదు):—అధ్యక్షా, నిజాం షుగర్ ఫాక్టరీ థర్డ్ యూనిట్ జహీరాబాద్‌లో ఒక లక్ష 50 వేల టన్నుల చెరకు కంటే ఎక్కువ కృషి చేసిందా అని మంత్రిగారిని అడుగుతున్నాను ఈ సంవత్సరం షుగర్ కేన్ ఎక్కువ ఉందని, దానిని తీసుకోవాలని రైతులందరమూ నిజాం షుగర్ ఫాక్టరీకి ఎన్నోసార్లు రిప్రజెంటు చేశాము. నిజాం షుగర్ ఫ్యాక్టరీ కెపాసిటీ చాలదు అంటే అక్కడ ఉన్న మేనేజిమెంటు వారు అన్‌రియలిస్టిక్‌గా వ్యవసాయం అంటే తెలిసిన వారిలాగా ఎకరానికి 15 టన్నుల ఈల్డు వస్తుందని, లెక్క చేసుకొని కొంత భూమి నుంచి చెరకు తీసుకొనుటకు రైతులతో అగ్రిమెంటు వ్రాసుకున్నారు ఎకరానికి 15 టన్నులు మాత్రమే కాదు 25,30 టన్నుల ఈల్డు వస్తుందని చెప్పినా అర్థం చేసుకోకుండా క్రషింగు స్టార్టు చేశారు. ఆ ఫ్యాక్టరీకి ఎగ్రిమెంటు వ్రాసినవారి దగ్గర ఎక్కువ షుగర్ కేన్ ఉండడం వల్ల, ఈ ఫ్యాక్టరీవారు తీసుకోకపోవడం వల్ల వేరే ఫాక్టరీలకు తీసుకొని పోవుటకు పర్మిషను ఇవ్వాలని ఫ్యాక్టరీని, గవర్నమెంటును కోరినా పర్మిషను ఇవ్వలేదు ఎలక్ట్రిసిటీ సక్రమంగా రానందువల్ల తోటలు ఎండి పోతున్నాయి వేరే మార్గం లేనందువల్ల కొంతమంది బెల్లం చేసుకుంటే వారిని ప్రాసిక్యూట్ చేయడం జరిగింది వేరే ఫ్యాక్టరీలకు షుగర్ కేన్ తీసుకొని వెళుతూ ఉంటే చెక్‌పోస్టులవద్ద పట్టుకొని ప్రాసిక్యూట్ చేస్తున్నారు ఈ విధంగా రైతులను కష్ట నష్టాలకు గురి చేస్తున్నారు మార్చి 12, 13 తేదీలలో గవర్నమెంటు వారు ఎలక్షన్సుకు లారీలను ఎక్వయిర్ చేసినందువల్ల ఆ రోజులలో షుగర్ కేన్ సప్లయి తగ్గిపోయింది అందువల్ల మార్చి 14 వ తేదీన ఆ షుగర్ ఫ్యాక్టరీని క్లోజు చేసుకున్నారు వీరు 12,13 తేదీలలో షుగర్ కేన్ సప్లయి సరిగాలేదని, రికవరీ తక్కువ వస్తున్నదని షుగర్ ఫ్యాక్టరీ క్లోజు చేసుకున్నారు అప్పుడు రైతులు షుగర్ కేన్ ఎక్కడికి తీసుకొని పోవాలి? ఆ నష్టం గవర్నమెంటు భరిస్తుందా? ఫ్యాక్టరీ వారు భరిస్తారా? అన్‌రియలిస్టిక్ లెక్కలు తీసుకున్నందువల్ల ఆ ఆఫీసర్స్ మీద యాక్షను తీసుకుంటారా? బావుల క్రింద 9 10 వేల ఎకరాల షుగర్ కేన్ తోటలు ఉన్నాయి ఇప్పుడు ఎలక్ట్రిసిటీ సక్రమంగా లభించక పోవడంవల్ల ఆ తోటలు ఎండిపోతున్నాయి బెల్లం తయారు చేసుకున్న రైతుల మీద ఉన్న ప్రాసిక్యూషన్నును వేరే ఫ్యాక్టరీలకు తీసుకొని వెళుతున్నందుకు పెట్టిన ప్రాసిక్యూషన్నును ఉపసంహరించుకోవాలని, ఆ ఆఫీసర్స్ మీద యాక్షను తీసుకోవాలని, అన్‌రియలిస్టిక్ ఎస్టిమేట్సు తయారు చేసిన ఆఫీసర్స్ మీద తగు చర్యలు తీసుకోవాలని, వీటి పైన మంత్రిగారు ఒక స్టేట్‌మెంటు చేయాలని కోరుతున్నాను

Minister for Sugar Industries (Sri K B Narsappa) —The Nizam Sugar Factory at Zahirabad, Medak District stopped crushing on 16th March It is reported that the factory had given advance notice about the intended closure on 10th March itself According to Nizam Sugar Factory, they were forced to stop crushing on 16th March when no cane supplies were forthcoming

A few cane-growers have however kept back a certain portion of their cane for seed purposes It is estimated that the total quantity kept back by the growers for seed purposes may be between 1200 and

1500 tonnes, Nizam Sugar Factory have stated that the factory will be willing even now to accept cane at the factory gate for the purpose of utilisation as seedcane, if any canegrower comes forward to supply cane

It is incorrect to say the Nizam Sugar Factory has not agreed for cane to be transported outside the zone in as much as the managing Director of the Nizamabad Co-op Sugar Factory had come to Zahirabad on 12th Feb 1977 and had discussions with Mr M Baga Reddy, MLA and Mr Manik Reddy, President of the canegrowers Association and had offered to take 10,000 tonnes of cane to the Nizamabad Co-op Sugar factory and that at that time, N S F had raised no objection but it would appear that the canegrowers of Zahirabad had not responded to the offer of the said co-op sugar factory

It is also incorrect to say that the Management of the factory had launched prosecutions against innocent and poor farmers The factory had no power to launch prosecutions and it is only the concerned Government Dept empowered to launch prosecution for violation of the sugarcane Act, that can do so In a few cases, where the canegrowers, in spite of repeated requests, were not supplying cane to the factory and were illegally diverting the cane for other purposes the factory reported the matter to the sugarcane Inspector

శ్రీ ఎమ్. బాగారెడ్డి —నిజాం షుగర్ ఫ్యాక్టరీ వాళ్లు వచ్చి డిస్కషన్ చేసిన మాట నిజమే మేము రైతులము ఏమన్నామంటే అక్కడ నిజామాబాదు ఫ్యాక్టరీలకు తగినంత చెరకు లేదు కనుక ఇక్కడ కొన్ని అక్కడకు ట్రాన్సుపోర్టు చేసి అక్కడి ఫ్యాక్టరీలకు సప్లయి చేయండి అన్నాము అది రెమ్యూనరేటివ్ కాదని నిజాం షుగర్ ఫ్యాక్టరీ మేనేజిమెంటువారు అన్నారు. మరి అది రెమ్యూనరేటివ్ కానప్పుడు, నిజామాబాదు నుంచి జహీరాబాదు 100 మైళ్లు ఉంటుంది అది రెమ్యూనరేటివ్ కానప్పుడు, 200 మైళ్ళలో ఉన్న మిర్యాలగూడా నుంచి జహీరాబాదుకు చెరకు తెచ్చి క్రష్ చేస్తే అది ఎలా రెమ్యూనరేటివ్ అవుతుంది? కోఆపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీవాళ్ళు వచ్చి కొనుక్కొంటాము అంటే మేము ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నాము. కాని బాధ్యత నిజాం షుగర్ ఫ్యాక్టరీని తీసుకొన్నాము, డెలివరి అక్కడ ఇస్తాము అన్నాము కాని నిజాం షుగర్ ఫాక్టరీవాళ్ళు ఏరియాలోకి ఆ చెరకు రాకూడదని, మా ఏరియాలోకి కోఆపరేటివ్ షుగర్ ఫాక్టరీ వాళ్ళు కూడా రాకూడదని నిర్బంధం పెట్టినందువల్ల మేము ఆతీరుగా పోలేదు చెరకు సర్‌ప్లస్ లేదంటే ఇప్పుడు కర్ణాటక బోర్డర్‌లోని ఖండసారి మిల్సు క్లోజ్ చేసిన తరువాత మళ్లీ ఆంధ్ర చెరకుకోసం తిరిగి మొదలుపెట్టారు. ఆ చెరకు అంతా కర్ణాటకకుపోయి అక్కడ క్రష్ అవుతున్నది. ఫాక్టరీలు ఇప్పుడు కూడా నడుస్తున్నవి. టాక్సుగాని సెస్సుగాని, మన ప్రభుత్వానికి రాకుండా అదంతా కర్ణాటక

ప్రభుత్వానికి పోతోంది మన ప్రభుత్వానికి వస్తున్న ఈ నష్టం ఎవరి తప్పువల్ల వస్తోందో మంత్రిగారు వివరంగా ఎంక్వయిరీ చేయించాలని మనవిచేస్తున్నాను

శ్రీ కె బి. నరసప్ప — కొంతవరకు నా నోటీసుకు కూడా వచ్చింది బాగారెడ్డిగారు నాకు చెప్పిన తర్వాత. నిజాం షుగర్ ఫ్యాక్టరీ మేనేజిమెంటు వారికి, కోపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీ మేనేజిమెంటు వారిని పిలిపించి తక్షణమే ఇక్కడ నిల్వ వున్న 10 వేల టన్నుల స్టాకును సారంగపూర్ ఫ్యాక్టరీకి తీసుకోమని చెప్పడం జరిగింది తక్షణమే ఆ మేనేజింగ్ డైరక్టరుగారు వచ్చి వారితో చర్చించిన తర్వాత ఈ ట్రాన్స్‌పోర్టేషన్ లో పెట్టలేదని చెప్పి వెళ్లిపోయారు. తర్వాత నిజాం సుగర్ ఫ్యాక్టరీ వాళ్లు కూడా 18వ తేదీన క్లోజ్ చేసేందుకు నోటీసు ఇచ్చి, అప్పటిదాకా ఎవరైతే చెరకు సప్లయి చేయదలచుకున్నారో చేయవచ్చని చెప్పి తర్వాత క్లోజ్ చేశామని వాళ్లు చెబుతున్నారు. ఇదీ జరిగిన విషయం కొంతవరకు నిజాం సుగర్ ఫ్యాక్టరీ వాళ్లు చెప్పేది మాకు కాంట్రాక్టు ఉన్నది, మొత్తం ఉత్పత్తిలో 50 శాతం సప్లయి చేయవలసి ఉన్నది, అది సప్లయి చేయడం లేదు సరైన చెరకు కావలసినంతగా దొరకనందువల్ల మేము క్లోజ్ చేశాము, 50 వంతులు చెరకు కర్ణాటకలోని ఫ్యాక్టరీలకు పోతోందనే భావంతో వీరికి నోటీసులు ఇవ్వడం జరిగింది ఎవరెవరైతే ఈ తేదీలోగా సప్లయి చేయగలరో అని నోటీసులు ఇచ్చాక స్టాకు లేనందువల్ల క్లోజ్ చేశామని.

శ్రీ ఎమ్. బాగారెడ్డి .—నిజాం సుగర్ ఫ్యాక్టరీ వాళ్లు ప్రాసిక్యూట్ చేయలేదు కాని వ్యవసాయ శాఖకుచెందిన సుగర్ కేన్ ఆఫీసరు చేశారు రైతులు పూర్తిగా సప్లయి చేసినప్పటికి కూడా ప్రాసిక్యూట్ చేశారు అటువంటి వాటిపై ప్రభుత్వం ఏమి చర్య తీసుకుంటుంది.

శ్రీ కె బి నరసప్ప .—నిజాం సుగర్ ఫ్యాక్టరీ వాళ్లకు ప్రాసిక్యూట్ చేసే అధికారం లేదు. డిపార్టుమెంటు వాళ్లు చేసి ఉంటారు అటువంటి కేసెస్ ఏమైనా ఉంటే బాగారెడ్డిగారు తెలిపితే విచారించి న్యాయం చేస్తామని తెలుపుతున్నాను.

## CALLING ATTENTION TO MATTERS OF URGENT PUBLIC IMPORTANCE

**re : Need for allotment of more funds for restoration of Panchayat Roads in Nellore district.**

The Minister for Panchayathi Raj (Sri L Lakshman Das) — During the months of October and November 1976 heavy damages are caused due to cyclone in coastal districts of Andhra Pradesh.

In Nellore District the number of road works damaged is 297 and the approximate estimated cost is Rs 52.00 lakhs So far the grant

released for restoration of the damaged roads is Rs 10 00 lakhs and almost all the road works are put on ground and the works are in progress

A special division is also created for accelaration of the pace of work with head quarters at Gudur to attend to the works.

Repairs to the road from Mettu-Gunapatipalem at an estimated cost of Rs 18,000/- have already been taken up and completed As regards Vanjivaka road repairs at an estimated cost of Rs 60,000/-have been taken up Breaches have been closed and the road has been made traffic worthy. Further improvements are in progress

Efforts are also being made to provide additional amounts to Nellore District for restoration of other damaged road works.

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసులు రెడ్డి —అధ్యక్షా, 52 లక్షలు కావాలంటే 17 లక్షలు మాత్రమే విడుదల చేశామని చెప్పారు ఇప్పటికీ చాలా రోడ్లు కంట్రాక్టర్లకు ఇవ్వలేదు టెండర్లు పిలిచినారు కాని ఫైనలైజ్ చెయలేదు బస్సులు పోని రోడ్లు చాలా ఉన్నాయి మిగతా 42 లక్షలు ఎప్పుడు విడుదల చేస్తారు? వర్క్సు తొందరగా చేయించే ప్రయత్నం చేస్తారా?

శ్రీ ఎల్ లక్ష్మణదాసు:—నేను నిన్న కూడా ఎంక్వయిరీ చేసాను. ఈ 17 కూడా ఖర్చుఅయిపోయిందని, వెంటనే ఎడిషనల్ ఫండ్సు కావాలని వ్రాయడం జరిగింది రేపు మీటింగు పెట్టాను. ఇమీడియెటుగా డబ్బు మళ్లీ ఇస్తాము వెంటనే రిపేర్సు అన్నీ చేయమన్నాము వీలైనంత త్వరలో కావలసిన మొత్తం విడుదల చేస్తారా?

## PAPERS LAID ON THE TABLE

### Rules or amendments to rules under Panchayat Samithis and Zilla Parishads Act, 1959

Minister for Panchayat Raj (Sri L Lakshmanadas) :—I beg to lay on the Table a copy each of the following notifications with which certain rules or amendment to rules have been made as required under sub-section (2) of section 69 of the Andhra Pradesh Panchayat Samithis and Zilla Parishads Act, 1959 —

| Sl. No. | Reference to the G O and date with which the notification has been published in the Andhra Pradesh Gazettee | Reference to the Gazette and date. |
|---|---|---|
| (1) | (2) | (3) |
| 1 | G O Ms No. 820, P. R (Sam I) dated 6-8-1976 | Published at pages 159-160 Rules Supplement to Part-I of the A P Gazette dt. 26-8-1976, |
| 2 | G O. Ms No. 821, P R (Sam I) dated 6-8-1976. | Published at pages 160-162 Rules Supplement to Part-I of the A P Gazette dt 26-8-1976 |

| (1) | (2) | (3) |
|---|---|---|
| 3. | G. O Ms No 847 P R (Sam. I) dated 21-10-1976 | Published at pages 1-2 of the Rules Supplement to Part-VII of the A P Gazette dt 26-8-1976 |
| 4 | G. O Ms No 1073 P. R. (Sam I) dated 21-10-1970 | Published at pages 1043-1044 an extract of Part-I of A P Gazette issue No 44 dt 4-11-1976 |
| 5 | G O Ms No 1082 P R (Sam I) dated 26-10-1976 | Published at pages 177-178 an extract of Part-VII of A P Gazette issue No 41 dt 4-11-1976 |

Mr Speaker .—Papers laid on the Table

Amendment to A P Shops and Establishments Rule 1968

The Minister for Labour (Sri T Anjiah) .—I beg to lay on the Table a copy of the Notification issued with G O Ms No 1115 Labour, Employment and Technical Education Department dated 28-12 1976 amending rules 7 and 21 of the Andhra Pradesh Shops and Establishments Rules, 1968 as required under sub section (4) of section 62 of the A P Shops and Establishments Act, 1966

Mr. Speaker – Papers laid on the Table

Rules under the A P University Acts (Supplementary) Act, 1976

The Minister for Education (Sri M V Krishna Rao) —I beg to lay on the Table a copy of the Rules issued in G. O Ms No 453 Education dated 19-4-1976 as required under sub section (2) of section 13 of the A. P. University Acts (Supplementary) Act, 1976.

Mr Speaker —Papers laid on the Table

Amendment to the A P Excise (Delegation of Powers) Rules, 1972

The Minister for Excise (Sri V. Purushotham Reddy).—I beg to lay on the Table a copy of the Amendment to the Andhra Pradesh Excise (Delegation of Powers) Rules, 1972, issued under Andhra Pradesh Excise Act, 1968 and published in the Rules Supplement to Part II of Andhra Pradesh Gazette No 48 dated 2nd December, 1976 at page 590 as required under section 72 (4) of the Andhra Pradesh Act, 1968.

Annual Report on the working and affairs of the Andhra Pradesh Mining Corporation Ltd 31-3-1976.

Sri V. Purushotham Reddy —I beg to lay on the Table a copy of the Annual Report on the working and Affairs of the Andhra Pradesh Mining Corporation Ltd for the year ended 31-3-1976 in compliance with section 619A (3) of Companies Act, 1956

Annual Report of the A P Housing Board for 1975-76

The Minister for Housing (Sri P Dharma Reddy).—I beg to lay on the Table a copy of the Annual Report of the Andhra Pradesh

Housing Board for the year 1975-76 as required under section 55 of the Andhra Pradesh Housing Board Act, 1955

Mr Speaker – Papers laid on the Table

Presentation of the Report of the Committee on Estimates

Mr Speaker —Sri Kaza Ramanadham will present the Reports of the Committee on Estimates He is not present,

Sri C V K Rao —If the Member is not present to present his report what action is to be taken

Mr Speaker —It will come up again

Sri C V K Rao·-It is his duty to be present

Mr Speaker –That is so

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి —అధ్యక్షా, కమిటి అధ్యక్షుని తరపున ఆ కమిటిలో సభ్యులు ఎవరయినా రిపోర్టు పెట్టవచ్చు. నేను శ్రీ రామనాధంగారి తరపున మీ అనుమతితో టేబులు మీద ఆ రిపోర్టు పెడుతున్నాను.

Sri C V K Rao — The Chairman must authorise

Mr. Speaker .—Mr Ramanadham should be here (To the Secretary) Please find out

## GOVERNMENT BILLS

The Andhra Pradesh Public Premises (Eviction of Unauthorised Occupants) Amendment Bill, 1977

The Minister for Medium Irrigation (Sri V Krishnamurthy Naidu) —On behalf of the Minister for Public Works, I beg to move for leave to introduce the Andhra Pradesh Public Premises (Eviction of un-authorised occupants) Amendment Bill, 1977.

Mr Speaker –Motion moved.

Sri C V K Rao —Has the Minister intimated that he will be absent to move this Bill and that he is requesting the present Minister to introduce the Bill in his absence.

Mr. Speaker.—He has written me a letter that he is unwell.

Sri C. V K Rao.– It is only the Chief Minister who has to do it

r Speaker —He has authorised this Minister to dispose of his work during this week.

The question is

"That leave be granted to introduce the Andhra Pradesh Public Premises (Eviction of unauthorised Occupants) Amendment Bill, 1977

The motion was adopted and the bill was introduced

The Andhra Pradesh Corneal Grafting (Amendment Bill, 1974

Sri K. Rajamallu —Sir, I beg to move for the continuance of the Andhra Pradesh Corneal Grafting (Amendment) Bill, 1974

Mr. Speaker —Motion moved

(Pause)

Mr Speaker —The question is

"That leave be granted for the continuance of the Andhra Pradesh Corneal Grafting (Amendment) Bill, 1974"

The motion was adopted

SUPPLEMENTARY ESTIMATES OF EXPENDITURE FOR 1976-77

Sri P Ranga Reddy —Sir, on the recommendation of the Governor, I beg to move that a sum not exceeding 76,53 21,100 rupees be granted for further expenditure in the year 1976-77 as per the Heads of Demands shown below

| Demand Number. | Service and Purpose | Sums not exceeding. |
|---|---|---|
| (1) | (2) | (3) |
| | | Rs |
| I. | Governor and Council of Ministers | 20,69,200 |
| V | General Administrative Services | 34,75,500 |
| VI | District Administration | 3,23,88,700 |
| VII | Land Revenue Department | 200 |
| IX | Excise Administration | 77,46,100 |
| X, | Commercial Taxes Administration | 51,88,900 |
| XI. | Transport Department | 1,01,700 |
| XII. | Treasury and Accounts Administration | 1,05,300 |
| XIII | Police Administration | 1,50,000 |
| XIV | Jails Administration | 4,26,200 |
| XV | Stationery and Printing Department | 54,75,000 |
| XVI | Public Works | 1,22,48,300 |
| XVIII | Pensions | 88,68,300 |
| XIX | Political and Other Pensions | 6,200 |

| (1) | (2) | (3) |
|---|---|---|
| XX | Education | 25,39,600 |
| XXI | Medical and Health Services | 2,71,24,000 |
| XXII | Housing | 1,17,84,300 |
| XXIII | Urban Development | 2,87,47,500 |
| XXIV | Information and Publicity | 8,23,100 |
| XXV | Labour and Employment | 2,02,300 |
| XXVII- | Social Welfare | 34,78,900 |
| XXVIII | Tribal Welfare | 14,10,600 |
| XXIX | Women and Child Welfare | 200 |
| XXX | Relief on account of Natural Calamities | 9,95,54,000 |
| XXXII | Administration of Religious Endowments | 4,79,700 |
| XXXIII | Co-operation | 5,71,39,100 |
| XXXIV | Agriculture | 9,50,61,300 |
| XXXV | Minor Irrigation | 2,79,18,500 |
| XXXVII. | Dairy Development | 64,10,900 |
| XXXVIII | Fisheries | 50,75,000 |
| XXXIX | Forests | 2,80,900 |
| XL | Community Development | 3,14,05,800 |
| XLI | Industries | 79,73,400 |
| XLIII | Village and Small Industries | 12,61,200 |
| XLIII. | Mines and Minerals | 1,07,69,500 |
| XLIV | Multipurpose River Projects | 57,27,600 |
| XLV | Irrigation | 14,50,95,600 |
| XLVI | Power Development | 23,23,800 |
| XVLII | Minor Port Development | 7,73,400 |
| XLVIII | Road Development | 9,88,01,900 |
| L | Compensations and Assignments to Local Bodies and Panchayat Raj Institutions | 1,59,400 |
| LI | Other General Economic Services | 8,50,000 |
| LII | Loans to Government Servants and Other Miscellaneous Loans | 1,39,00,000 |
| | Total | 76,53,21,100 |

Mr Speaker —Motion moved

Sri C V K Rao —Sir, I beg to move

To reduce the allotment of Rs 20,69,200 for Governor and Council of Ministers by Rs 1

When matters of urgent public importance are brought to the notice of the Minister concerned, he should expeditiously take action as they did not formally acknowledging the letter

To reduce the allotment of Rs 20,69,200 for Governor and Council of Ministers by Rs 1

To Demand the abolition of Governorship and and also the Legislative Council which do not serve the purpose of the times

To reduce the allotment of Rs 20,69,200 for Governor and Council of Ministers by Rs 1

To demand the reduction of heavy expenditure for the Governor's Establishment

To reduce the allotment of Rs 20,69,200 for Governor and Council of Ministers by Rs, 1

That the Ministers when they visit a member's constituency should first discuss in the first instance the problems concerning the Constituency with the member of that Constituency.

To reduce the allotment of Rs 34,75,500 for General Administration Services by Rs. 1

To criticise the functioning of the Vigilance Commission being quite slow

To reduce the allotment of Rs 34,75,500 for General Administration Services by Rs. 1

To criticise for defective preparation of voters' List for the recant Lok Sabha Elections with omissions and errors in the entries of houses and eligible voters

To reduce the allotment of Rs 34,75,500 for General Administration Services by Rs. 1

To criticise the Government for the negligence to get the Administrative Report of the State since 1972-73 i e. for the last five years.

To reduce the allotment of Rs. 34,75,500 for General Administration Services by Rs. 1

To Criticise the delay in not withdrawing the residential peons inall the Government Departments.

To reduce the allotment of Rs 34 75,500 for General Administration Services by Rs 1

To discuss the large number of enquiries pending before the anti corruption bureau and to make its functioning more efficient

To reduce the allotment of Rs 34,75 500 for General Administration Services by Rs 1

For lack of initiative to effectively pursue administrative reforms to suit the times

To reduce the allotment of Rs 3,23,88,700 for District Administration by Rs 1

The District Administration is not in tune with the modern democratic traditions and hence that has to be reformed

To reduce the allotment of Rs 200 for Land Revenue Department by Rs. 1

The Religious institutions and charitable institutions are in most cases very much mismanaged, urgent steps to be taken

To reduce the allotment of Rs 77,46,100 for Excise Administration by Rs 1

Corruption in excise department should be rested out

To reduce the allotment of Rs 51,88,900 for Commercial Taxes Administration by Rs 1

The working of the Andhra Pradesh General Sales Tax Act should be made smooth and effective eliminating administrative difficulties

To reduce the allotment of Rs, 1'01,700 for Transport Department by Rs. 1

The Organisation of State Road Transport should be made more effective useful and scientific making necessary Amendments in the Act.

To reduce the allotment of Rs, 1,50,000 for Police Administration by Rs 1

The traffic system in Kakinada is kept choatic by the Police by making broad roads one way traffic and narrow roads two way traffic which should be criticised for remedying'

To reduce the allotment of Rs, 4,?9,200 for Jails Administration by Rs. 1

To criticise the over crowding of Jails with bad accommodation and corrupt contract system in food supply to the Prisoners,

To reduce the allotment of Rs. 25,39,900 for Education by Rs. 1

To criticise the education system having become inefficient and corrupt due to private management exploiting the Department for fund and the parents for Capitation fees

To reduce the allotment of Rs, 17,14,300 for Housing by Rs 1

The vacant houses constructed by the Housing Board in low lying area with bad material in Kakinada is a matter of urgent investigation and action

To reduce the allotment of Rs. 2,02,300 for Labour and Employment by Rs. 1

The Administration and enforcement of Industrial disputes Act is not effectively done in the State and urgent re-organisation of Labour Department needed.

To reduce the allotment ef Rs. 2,02,300 for Labour and Employment by Rs. 1

To criticise the functioning of the District soldiers, sailors, airmen Board at Kakinada due to its Secretarys being indifferent and and harsh attitude to ex-soldiers and their widows when they seek Board assistance

To reduce the allotment of Rs. 34,78,900 for Social Welfare by Rs 1

The orphanage at Kakinada is mismanaged and as such urgent action to be taken by the Government to make it useful for its inmates.

Mr Speaker:—Cut motions moved

(Mr. Deputy Speaker in the Chair)

శ్రీ మహమ్మద్ రజబ్ అలీ (ఖమ్మం):—అధ్యక్షా మన ఆర్థిక మంత్రిగారు 1977-78 సంవత్సరానికిగాను ప్రవేశ పెట్టినటువంటి ఓటు ఆన్ అకౌంట్ బడ్జెట్ పూర్తి సారాంశం చూసినపుడు మనకు అర్థం అయ్యేది ఏమిటంటే ఇది క్రొత్త ఫాటలాగా అన్పించవచ్చు

శ్రీ పి రంగారెడ్డి.—బడ్జెట్ డిస్కషన్ కాదు, సప్లమెంటరీ డిమాండ్స్ పైన.

శ్రీ మహమ్మద్ రజబ్ అలీ —దాని మీదే మాట్లాడుతున్నాను. మీరు గుర్తుకు తీసుకువచ్చారు చాలా సంతోషం ఇది కేవలం నాలుగు మాసాల కోరకు ఉద్దేశించిన వ్యవహారం దీనిని మన ముందు పెట్టారు అయితే తరువాత ఏమిటంటే మనకు జూలైలో ఒక నిర్దిష్టమైన పద్దులపైన చర్చ జరగబో తుంది.

శ్రీ యం ఓంకార్ —సప్లిమెంటరీ డిమాండ్స్ మీదనా? ఓట్ ఆన్ అకౌంట్ మీదనా?

శ్రీ పి రంగారెడ్డి:—సప్లమెంటరీ డిమాండ్స్ పైన. ఓట్ ఆన్ అకౌంట్ పైన రేపు ప్రారంభం.

శ్రీ మహమ్మద్ రజబ్ అలీ (ఖమ్మం) —సప్లమెంటరీ డిమాండ్సు విషయాలనే నేను మనవి చేస్తున్నాను ఇందులో పెట్టిన అనేక పద్దులు గత సంవత్సరము ఆమోదించినటువంటివి అవి సక్రమంగా అమలు జరుగలేదు వీటిని అనేక 10-30 a.m. ఉదంతాలతో మన ముందర ఉంచారు ఐతే ఈ పద్దులను ఎప్పటికప్పుడు ఆమోదము తీసుకున్నప్పుడు అసంపూర్తిగా ఖర్చుపెట్టేటటువంటి ఉద్దేశము ఏమిటో అర్థము కావడం లేదు ఉదాహరణకు మైనర్ ఇరిగేషను స్కీమ్సు తీసుకున్నప్పుడు పేరుకొని ఉన్నవి పేరుకొని ఉన్న వే తప్ప అవి ఆచరణకు రాకుండా ప్రజలకు అందుబాటులోకి రాకుండా జరిగినటువంటి కారణాలు మనకు కనిపిస్తున్నాయి ఈ కార్యక్రమాలు అన్నీ వైఫల్యమునకు చెంది ఉన్నందు వల్ల చిన్న చిన్న రైతులు పెట్టుకున్న ఆశలు అన్నీ అడియాశలు అవుతూ ఉండడము జరుగుతూ ఉంది దీనికి ఒక శాశ్వతమైన పరిష్కారాన్ని చేస్తారని ప్రజల్లో ఒకరకమైన ఉత్సాహాన్ని పురికొల్పేటందుకు ప్రయత్నం చేస్తారని మనవి చేస్తున్నాను ఇక మైనరు ఇరిగేషన్ స్కీములను సహజమైన చిన్న చిన్న వనరులు ఉన్న చోట్ల ప్రారంభించవలసిన పని ఉంది కాని మన ప్రభుత్వం ఏమిటంటే ఎప్పటికప్పుడు పెద్ద పెద్ద ప్రాజెక్టులను చూపించి వాటిపై మొగ్గు చూపిస్తూ ఈ చిన్న చిన్న సహజ వనరులున్న స్కీములను తీసుకోకపోవడంవల్ల రైతులలో అసంతృప్తి ఏర్పడుతోంది దీనిని పరిష్కరించడానికి ప్రభుత్వము ఏమీ చేయడము లేదు నిజముగా ఇది ఇలాగే కొనసాగితే ఉత్తర భారతదేశంలో నేర్చుకున్న గుణపాఠమే మన కాంగ్రెసు ప్రభుత్వం వారు నేర్చుకోవలసి వస్తుందని నేను మనవి చేస్తున్నాను గడచిన పది సంవత్సరాల నుండి శాసనసభ్యుడుగా ఎప్పుడూ నేను చూస్తున్నటువంటిది సప్లిమెంటరీ గ్రాంటుల విషయంలో మాయొక్క ఆలోచనా విధానాన్ని తీసుకొని పరిష్కారము చేయడానికి పూనుకోనందువల్ల ఎక్కడ వేసినది అట్లాగే అక్కడే ఉంటోందని చెవుతున్నాను ఈ 30 సంవత్సరాల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పరిపాలనలో అనేక ప్రాంతాల్లో వేసినటువంటి రోడ్డు వర్క్సు మొదలు పెడుతారు, డబ్బు తీసుకుంటారు కాని ఖర్చు పెట్టరు అందుకు కారణము ఏమిటో ఎవరికి అర్థం కాదు మరి ఇందులో కంట్రాక్టరు లేకనా లేక అసలు మెటీరియల్ ఎవైలబుల్ కాకనా లేకపోతే ఇన్ని సంవత్సరాలైనా ఎవరూ కూడా ఈ ఆగిపోయిన కారణాలు కనిపెట్టరు మరి ఈ కార్యక్రమాలు ప్రజల్లోకి పోకుండా ఈ పనులు ఎక్కడివి అక్కడే ఆగిపోతూ ఉంటే ప్రజల్లో ప్రభుత్వం పైన అసంతృప్తి వస్తోంది, మరి ఇల్లెందు నుండి మహబూబాబాదుకు ఒక రోడ్డు ఉంది అది సుమారు 30, 40 మైళ్లు ఉంటుంది దానికి కేటాయించిన డబ్బులు మరి ఎక్కడ వున్నాయి. మరి నమ్మకమైన కంట్రాక్టర్లు లేకనా, ఆ పని ఎందుకు జరగడం లేదు? అక్కడ ఎన్ని ఏక్సిడెంటులు జరుగుతున్నాయి? ఆ ప్రాంతము నుండి ప్రయాణము చేసేటటువంటి రైతాంగానికి, పంట పండాక మార్కెటుకు తీసుకు వెళ్లే రైతుకు రవాణా సౌకర్యములు లేక ఎన్ని ఇబ్బందులకు గురవుతున్నారో అన్నది అక్కడి ప్రజలకే తెలుసును కాని ఎవరికి తెలియదు ఇట్లా చెప్పాలంటే మన రాష్ట్రంలో తలపెట్టినటువంటి రోడ్డు వర్క్సు అన్నీ కూడా ముందుకు సాగడం లేదు కాని మన నివేదికల్లో

కనపడతాయి. మనము వ్రాసుకున్నటువంటి వాటిని ఈ దిగుబడిగా తీసుకువచ్చేటటువంటి వై ఖరులు మనకు నిదర్శనంగా ఉన్నాయి. అనేక రోడ్డు వర్క్సు కూడా పూర్తి కాలేదని చెప్పడానికి ఇది ఒక తార్కాణమని నేను మనవి చేస్తున్నాను. అదే రకంగా మన వాటరు సప్లయి స్కీమ్సు కొన్ని టేకప్ చేశారు. అవి గ్రామీణ ప్రాంతాల్లో ప్రొటక్టెడ్ వాటరు సప్లయి స్కీమ్సు. వాటికి ఇచ్చేటటువంటి గ్రాంట్సు కూడా సక్రమంగా వినియోగించబడలేదు. అక్కడ కొన్ని పైపులు వేసారు, టాంకులు కట్టారు. ఆ టాంకులు కనీసం నాలుగు సంవత్సరాలనుంచైనా అట్లాగే ఉన్నాయి. అట్లాగే క్రిందటి సంవత్సరము మనము ఇచ్చినటువంటి డబ్బు ఏదైతే ఉన్నదో అది కూడా ఖర్చు పెట్టలేదు. ఖర్చు పెట్టక పోవడం వల్ల అసంతృప్తిగా మిగిలిపోయిన ఉదంతాలు మనకు ఎన్నో కనిపిస్తున్నాయి.

రాష్ట్రం మొత్తం మీద ప్రొటెక్టెడ్ వాటర్ సప్లయి స్కీములు ఆ రకంగానే ఉన్నాయి. మునిసిపాలిటి ఏరియాస్‌లో తలపెట్టిన స్కీమ్స్ అన్నీ అలాగే ఉన్నాయి. మంచినీళ్ల వసతిని 10 ఏళ్లుగా ఒక వ్యాధిలాగా ప్రతి సంవత్సరం దాటేసుకుంటూ వస్తే ఈ మంచినీటి సమస్య ఎప్పుడు పరిష్కారం అవుతుంది? ఈ కేటాయింపు ఎప్పుడు ఖర్చు అవుతుంది. ఎప్పుడు ఆ కార్యక్రమం అంతం అవుతుంది. 1963 నుంచి ప్రారంభం అయిన స్కీమ్ ఏటా డబ్బు తీసుకురావడం, ఏటా సకాలంలో ఖర్చు కాకపోవడం, ఆ స్కీము పూర్తి చేయలేనటువంటి దుస్థితిలో ప్రభుత్వం ఎందుకు వున్నదో ఎవరికి అర్థం కాదు. చెప్పుకోవాలంటే యిలాంటివి చాల ఉన్నాయి. వీటిని ప్రభుత్వం చిత్త శుద్ధితో పరిష్కరించాలి. ఈ పనులు చేయించడంలో ప్రభుత్వం పాతిక దృక్పథంతో ఉండడంవల్ల, తమ అనుయాయులైన కంట్రాక్టర్స్ దొరికేంతవరకు వేచి ఉండడంవల్ల ఈ పుణ్యకాలం దాటి పోతున్నది. తిరిగి దీనిమీద ఖర్చు పెట్టడానికి ఆమోదం తీసుకోవడం, సమయంలో పనులు కాకుండా పోవడం వల్ల ప్రజలు అసంతృప్తి పాలు అవుతున్నారు. ఒక ప్రాంతంలో ఉరకలు పెడుతూ పట్టపగ్గాలు లేకుండా బండి వెడుతూ ఉంటే, ఎవరి సలహాలు పాటించకుండా పోతె చివరకు వింధ్యపర్వతాలు అవతల జరిగినటువంటి అనుభవాలు యిక్కడ కూడ చవి చూడక తప్పదని చెపుతూ శెలవు తీసుకుంటున్నాను. 10-20a.m.

శ్రీ సి. పీటర్ పాల్ (ప్రత్తిపాడు) —అధ్యక్షా, ఆర్థిక శాఖామాత్యులు ప్రవేశపెట్టిన వోట్ ఆన్ ఎకౌంటును బలపరుస్తూ కొద్ది విషయాలు ప్రభుత్వదృష్టికి తీసుకురావాలని ఆశిస్తున్నాను. ముఖ్యంగా విద్యారంగంలో ఈ బడ్జెట్ ఎలాట్‌మెంటు, వోట్ ఆన్ ఎకౌంటుగాని బడ్జెట్‌గాని ఏది చూసుకొన్నప్పటికి కూడ మార్చి నెల లోపల చేస్తున్నారు. డిపార్టుమెంటల్‌గా చేసేటటువంటివారు ఆ సంస్థలకు అందజేసేవిషయంలో మార్చిలో పాస్ చేసిన ఎలాట్‌మెంటు మళ్లీ మార్చి వచ్చినదాకా యివ్వకుండా ఉపాధ్యాయులకు జీతాలు యిచ్చే విషయంలోగాని యితర విషయాలలో గాని ఎందుకు ఆ కార్యక్రమాలను చేయలేక పోతున్నారనే విషయాన్ని పరిశీలించాలని మనవిచేస్తున్నాను. తొందరగా వాటికి ఖర్చుపెట్టాలి. ఖర్చు పెట్టకుండా ఆపే పరిస్థితి ఎందుకు వచ్చింది? ఒకసారి బడ్జెట్‌లో అలాట్

చేసిన తరువాత ఆ ఎలాట్ అయిన ఎమౌంటు లాప్స్ ఎమౌంట్సుక్రింద వచ్చేటట్లుగా 30వ తారీఖునో, 31వ తారీఖునో హడావిడిగా ట్రెజరీలకు పరుగెత్తి అక్కడ యిక్కడ చేసుకోవలసిన పరిస్థితి, ఈ రిపోర్ట్సు తెప్పించుకోవడంలో ఆలస్యాలు, అన్ని డిపార్టుమెంటులలోను యిదే జరుగుతున్నది. పేద ప్రజానీకానికి, వర్కింగ్ క్లాస్ అయిన ఉపాధ్యాయుల జీతాలు, విద్యార్థులకు అవసరమైనవి, షోషల్ వెల్ఫేర్ డిపార్ట్మెంటులో ఉన్నటువంటి కార్యకలాపాలకు ఈ డబ్బు వెచ్చించడం విషయంలో చివరి రోజులలో అయితే పావలా బేడ లంచాలు యిచ్చి తొందర తొందరగా తీసుకుపోతారనే ఉద్దేశ్యంతో యిన్టెన్షనల్‌గా ఆఫీసులో అవుతున్నటువంటి కొద్దిమంది ఉద్యోగస్తుల గురించి వెంటనే తగుచర్య తీసుకోవాలని మనవి చేస్తున్నాను. దీనికి కొన్ని సూచనలు చేయదలచుకన్నాను ఎడ్యుకేషన్ డిపార్టుమెంట్ యున్నది డి. ఇ. ఒ దగ్గరనుంచి రెకమెండేషన్ రావాలి డి ఇ ఒ. దగ్గరనుంచి రెకమెండేషన్ వచ్చి నాలుగు నెలలు అయినాగాని ఇక్కడ డైరక్టరేట్‌లో యింతకాలం పెండింగులో ఉంచాల్సిన అవసరం ఎందుకు వచ్చింది? డైరక్టరేట్‌లో పెండింగ్ ఉండిపోయి, చివరకు గవర్నమెంటునుంచి పర్మిషన్ రావాలని సెక్రటేరియటుకు వ్రాస్తున్నామని అంటున్నారు నరసారావుపేట తాలూకాలో, నరసారావుపేట హెడ్ క్వార్టర్స్‌లో లూథరన్ స్కూలు ఉన్నది గత రెండు మూడు సంవత్సరాలనుంచి అదనంగా సెక్షన్ యిచ్చాము ఆ సెక్షన్ యిచ్చిన తరువాత ఎక్స్ట్రా స్టాఫ్ వేశారు అడ్‌హాక్ గ్రాంట్ యిచ్చారు పోస్టులు శాంక్షన్ చేయరు క్రొత్తగావచ్చిన పోస్ట్సు ఏమి అవుతాయనేది అర్థం కావడం లేదు కొన్నిటికి ప్లాన్ అంటున్నారు. కొన్ని నాన్ ప్లాన్ పోస్ట్సు అంటున్నారు. ప్లాన్‌లో ఖర్చుపెట్టేటటువంటిది నాన్ ప్లానులో ఖర్చు పెట్టేది ఈ విషయాలలో క్లియర్ కట్ పాలసి ఉండాలని మనవి చేస్తున్నాను డబ్బు ఎలాట్‌మెంట్ మార్చిలో అయినప్పుడు మళ్ళీ మార్చి వచ్చేదాకా ఆగకుండా ఖర్చు పెట్టాలి సోషల్ వెల్‌ఫేర్ డిపార్టుమెంట్ బావులకు స్మశానాలకు, ఎక్కడెక్కడైతే హరిజనులకు గిరిజనులకు సంబంధించిన హైజనిక్ కండిషన్సు సక్రమంగా లేకుండా ఉండెనో అటువంటి స్థలాలలో ఖర్చు పెట్టాల్సిన డబ్బు ఖర్చు పెట్టకుండా చివరి రోజులదాకా ఆపుతున్నారు. ఏమి ఎలాట్‌మెంట్ చేస్తున్నారో జిల్లాలలో అర్థం కావడం లేదు. ముఖ్యంగా హౌస్ సైట్స్ విషయంలో రూ 10 లక్షలు, రూ 5 లక్షలు అని ఒక్కొక్క జిల్లాకు ముందుగా కేటాయిస్తున్నాము కేటాయించినప్పుడు ఆ కార్యక్రమాన్ని తీసుకొని పూర్తి అయినటువంటి హౌస్‌సైట్స్ ప్రపోజల్స్ ఎన్ని ఉన్నాయో లెక్కకూడా ఎవరికి తెలియదు పెద్దలు, ధనవంతులు లేకపోతే భూస్వాములు చేసే రికమెండేషన్‌మీద అక్కడ ఉన్నటువంటి ఆఫీసర్స్ కొల్యూడ్ అయి వారు అబ్జక్షన్సుచేస్తున్నారు అక్కడ చట్టాలు పాస్ చేస్తున్నాము ఎసైన్‌మెంట్ గురించి చట్టం పాస్ చేసినప్పుడు అబ్జక్షన్సు మనం ఖాతరు చేయకూడదు. హరిజనులకు అవసరమైన యిళ్ళ స్థలాలే యివ్వాలి అనుకొన్నప్పుడు హరిజనులు పెట్టుకొన్న స్థలానికి కాకుండా వాళ్ళను ఎక్స్ప్లాయిట్ చేసి, వాళ్ళలో చీలికలు పెడుతూ పెటిషన్‌లు పెడితే ఆ పెటిషన్‌లను వాల్యు చేసే అధికారులను ఏమిచేయాలని మనవిచేస్తున్నాను. మనక్షు బడ్జెట్‌లో

అనేకరకాలైన ఆర్థిక కార్యక్రమాలు పెంచడం కొరకు లోన్సు వగైరాలకు ఎలాట్ మెంట్ చేస్తున్నాము. వారికి ఆ లోన్సు ఇవ్వలేదు. నిజంగా గ్రామా 10-30 a.m లలో చూస్తే కళ్ళలో నీళ్ళు వస్తాయి. ఒక్కొక్క ఊరునుంచి 10, 15 మంది జిల్లా హెడ్ క్వార్టర్స్ కు వచ్చి సొసైటి హెడ్ ఆఫీసులో ఉన్నటువంటి ఆఫీసర్లకు పూజ చేయకుండా వస్తూ ఉన్నారు. ఇటువంటి విషయాలు గమనించి వారికి లేవు అంటే మెదలకుండా ఊరుకుంటారు. లేదా ఊరికి 10, 15 మందికి ఇవ్వాలి అని చెబితే బాగా ఉంటుంది. అక్కడ స్థానిక నాయకులుగా ఉండేవారిని ఎం.ఎల్.ఏలను కన్సిడర్ చేయాల్సిన అవసరం ఉన్నదని మనవి చేస్తున్నాను. డబ్బు ఖర్చుపెట్టడమే కాదు సక్రమంగా ప్రయోగించే విధానంలో ఖర్చు పెట్టించాలి. దీనికి యినిషియేటివ్ ఉన్నటువంటి ఆఫీసర్లను వేయాలి. జీల్ ఉన్నటువంటి ఆఫీసర్స్ ను వేయాలి. పేదలయందు దయ గలిగినటువంటి ఆఫీసర్లను ఆ డిపార్ట్ మెంట్ లో ఉంచాలి. ప్రతి దానికి అప్లికేషన్స్ వాల్యూ చేసి, జెన్యూయన్ వాటిని వదిలివేసే పరిస్థితి యున్నది. ఎన్ని రిప్రజంటేషన్స్ చేసినా గమనించకుండా ఉన్నప్పుడు అటువంటి ఆఫీసర్స్ ను బదిలీ చేయాలని మనవి చేస్తున్నాను. ఇరిగేషన్ కు సంబంధించినంత వరకు నరసరావుపేట తాలూకా గుంటూరు జిల్లాలో ఫ్రెష్ వాటర్ లేకుండాయున్నది. ఎలాట్ మెంట్ చేస్తున్నాము. పేపర్లలో కోట్లకొలది రూపాయలు యిస్తున్నట్లుగా వస్తున్నది. మాకు ఏమి లేదని ప్రజలు అడుగుతున్నారు. ఈ మధ్య కాలంలో మేము చాల ప్రాబ్లెమ్ ఫేస్ చేస్తున్నాము. కనుక దయచేసి యిస్తున్నటువంటి డబ్బును వెంటనే వినియోగపరచే విధానాన్ని అమలు పరచాలని ఆర్థిక మంత్రిగారికి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ వి.బి. తిరుమలయ్య (వికారాబాదు) — అధ్యక్షా, ఆర్థిక శాఖమంత్రిగారు ప్రవేశ పెట్టిన బడ్జెట్ ను బలపరుస్తూ కొన్ని విషయాలు, తాలూకా సమస్యలు చెప్ప దలచుకొన్నాను. ఈ సమస్యలమీద ఎన్నో వాగ్దానాలు చేసినారు. ఆ వాగ్దానాలు అమలుచేస్తే బాగా ఉంటుంది. ఇండ్ల స్థలాలకొరకు, బాండెడ్ లేబర్ తీసివేయడానికి గాను కొన్ని బ్యాంకులు ముందుకురావడం లేదు. బ్యాంకులు ముందుకు వచ్చేటట్లు చూడాలి అనిమనవి చేస్తున్నాను. తాలూకాలో మూడు బ్యాంకులు ఉన్నాయి. మూడు బ్యాంకులు 3X5-15 గ్రామాలకు యిస్తామని చెబుతున్నారు. చిన్నకారు, సన్నకారు రైతులకు లోన్స్ యిప్పిస్తామని మనం వాగ్దానం చేసినాము. సక్రమమైన పద్ధతిలో లోన్స్ ముట్టడంలేదు. ఆ లోన్స్ కోఆపరేటివ్ బ్యాంక్సు ద్వారా యిచ్చినట్లయితే సక్రమంగా అందుతాయని మనవి చేస్తున్నాను. సీలింగు భూములు వచ్చినాయి, ఆ సీలింగు భూములు యిస్తామని వాగ్దానాలు చేయడం అక్కడ తీసుకొన్నప్పుడు వారు కోర్టులలో స్టే తీసుకువచ్చి వారు కబ్జాలు విడవకుండా ప్రయత్నాలు చేస్తున్నారు. వెంటనే జి.ఓ. అమలు చేసి కోర్టులకు పోకుండా చేయగలరని మనవి చేస్తున్నాను. ఇప్పుడు సీలింగు భూములు, పోరంబోకు భూములు గైరాను కూడా యిచ్చాము. వారికి పట్టాలు యివ్వలేదు. పట్టాలుయిచ్చినట్లయితే లోన్స్ దొరికే అవకాశం యున్నదని, అవి వెంటనే అమలు చేయించాలని మనవి చేస్తున్నాను. 20 సెంట్ యాక్టు అమలు అయినాక కలెక్టరు దగ్గరకుపోయి

యింజక్షన్ ఆర్డర్ తీసుకొని కబ్జాలు యిప్పించినాక కూడ కబ్జాలోకి రానీయకుండా జగడాలు, పోలీసు కేసులు అవుతూ ఉన్నాయి. అవన్నీ గవర్నమెంటు తగాదాలుపెట్టి తమాషా చూస్తున్నదని మనవిచేస్తున్నాను. సక్రమమైన పద్ధతిలో జరగనప్పుడు పేపర్లలో వ్రాసిన వ్రాతలవల్ల ప్రజలు సంతృప్తి పడరు ఆర్థిక మంత్రిగారు, రెవెన్యూ మంత్రిగారు అన్నీ సక్రమంగా జరిగేట్లు చేయాలని కోరుతున్నాను. ఇటీవలనే పార్లమెంటు ఎన్నికలలో గెలిచివచ్చాము తాలూకాలలోనికి వెళ్లి ప్రజలముందు అనేక వాగ్దాలుచేసి వోట్లు తెచ్చుకున్నా వాటిని సక్రమంగా అమలుచేయాలని ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను మా తాలూకాలో ఇండ్ల స్థలాలకు జాగాలు యిస్తామని అన్నారు కాని ఎక్కడ అములులో జరగలేదు కనుక కలెక్టర్లకు ఆదేశాలు ఇచ్చి అమలయేట్లు చూస్తారని అనుకుంటున్నాను మన ఆర్థిక కార్యక్రమాలను సక్రమంగా అమలుచేసిన నాడే రాబోయే ఎన్నికలలో అవి పంచాయతీ ఎన్నికలైనా కోఆపరేటివ్ ఎన్నికలైనా ఏ ఎన్నికలైనా శాసన సభ్యులు ప్రజల ముందుకు వెళ్ళి చెప్పుకోడానికి అవకాశం ఉంటుంది. కుటుంబ నియంత్రణ కారణంగాను సీలింగ్సు కారణంగాను జనతాపార్టీ వారు ధనవంతులలోను భూస్వాములలోను ఎంత ప్రచారం పొందినప్పటికి మన రాష్ట్రప్రజల ముందుకు పోయి వోట్లు అడగడానికి అవకాశం ఉంటుంది మంత్రులు ఎక్కడెక్కడ అన్యాయం జరిగినా మంత్రులు వెళ్లి చూసి సరిచేసిననాడే రాష్ట్రం బాగుపడుతుందని మనవిచేస్తున్నాను, ముఖ్యమంత్రిగారికి ఉత్తరం వ్రాస్తే వెంటనే జవాబు వస్తుంది మిగతా వారికి వ్రాస్తే జవాబు రాదని ప్రతిపక్షంలోని వారు చెప్పారు మిగతా మంత్రులు కూడా ముఖ్యమంత్రిగారి పద్ధతిని అనుసరించాలి. సంతృప్తి కరంగా పరిపాలన నడిచిన నాడు రాష్ట్ర ప్రజానీకం మనవెంట ఉంటుంది జనతా కాదు, అది ఒక బొంత అంటున్నాను ఆ బొంతను గట్టిగా జాడిస్తే చినిగి పోతుంది అని మనవి చేస్తున్నాను, ధనవంతులు భూస్వాములు డబ్బు యిచ్చి ప్రజలను మోసంచేసి వోట్లు తెచ్చుకున్నారు తప్ప మరేమి కాదు ఇష్టపూర్వకంగా వేసిన వోటు కాదు. ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు చెబుతూ విరమిస్తున్నాను.

శ్రీ ఎమ్. ఓంకార్ —అధ్యక్షా, రూ 76,53,21,100 లతో సప్లిమెంటరి డిమాండ్లు ఆమోదం కోసం పెట్టారు. ఈ సందర్భంలో మంత్రిగారి దృష్టికి రెండు మూడు ప్రధాన విషయాలు తీసుకురాదలచుకొన్నాను ఎలక్ట్రిసిటీ బోర్డులో జరుగుతున్న రాజకీయ పక్షపాతం, లంచగొండితనం చెప్పడానికి వీలులేదు. జనగాం తాలూకా వెలిదండ శివారు కన్నెబోయినగూడెం గ్రామానికి కరెంటు ఇవ్వడానికి 1973లో స్కీము మంజూరైనది ట్రాన్స్‌ఫార్మర్ పెట్టారు పోల్స్ వేసారు. కాని అదే సంవత్సరం ఆఖరులో లైన్‌కు వైర్ లేదని ట్రాన్స్‌ఫార్మర్‌ను వేరొక చోటకు ఇచ్చారు. ఈ రోజుకు ఆ ట్రాన్సుఫార్మర్‌ను వెలిదండ పేరుతోనే ఉంచారు. ట్రాన్స్‌ఫార్మర్ వచ్చిందన్న సంతోషంతో కన్నెబోయినగూడెం రైతులు బావులకు లైన్సు వేసుకన్నారు ఈ రోజువరకు కరెంటు లేదు అనేక ఇతర గ్రామాలకు ఇచ్చారు ఎందుకు ఈ విచక్షణ జరిగిందో చూడాలని మనవి చేస్తున్నాను ఎరువుల విషయంలో కామ్రేడు నాగిరెడ్డి ప్రశ్నకు సమాధానం

ఇస్తూ ఏదో కొంత దాని తగ్గించాము, ఇకముందు తగ్గించేది లేదన్నారు [illegible] ముందు రూ. 50 లు ఉండే యూరియా బస్తా వంద రూపాయలు [illegible] రూ 85లు తగ్గించి తగ్గించాం అన్నారు ఇకముందు ఎరువుల [illegible] లేదని ఖరాఖండిగా చెప్పారంటే కారణం ఏమిటి ? ఇందులోని [illegible] ఏమిటని అడుగుతున్నాను కోరమాండల్ ఎరువుల ఫ్యాక్టరీనుంచి కాంగ్రెసు నాయకులు పేరుతో పదికోట్ల రూపాయలు వసూలుచేయడమే ఈవిధంగా చెప్పడానికి కారణమా అని అడుగుతున్నాను ఎన్నికల నిధికి డబ్బు తీసుకోవడం వల్లనే ఈ విధంగా చెబుతున్నారని నేను ఆరోపిస్తున్నాను. ఐపిపిఎల్ కార్మికుల సమస్య హృదయ విదారకంగా ఉంది. 1975 అక్టోబర్ 4న [illegible] వచ్చే ఆచారం ప్రకారంగా దసరా, రంజాను పండుగల బోనసు ఎడ్వాన్సు ఇవ్వాలని అన్నారు ఇంతవరకు ఇచ్చేదే, ఈ సంవత్సరం ఇచ్చేది లేదన్నారు మేనేజిమెంటు. ఆ రోజున వారు తమ డ్యూటీనుంచి వచ్చిన తరువాత కూర్చొని ధర్నా చేశారు ఘెరావ్ చేయలేదు, సమ్మె చేయలేదు. దౌర్జన్య చర్యలు లేవు సెక్యూరిటీ ఆఫీసరు మల్లారెడ్డిగారు వారందరినీ మీకు బోనసు మేనేజింగు డైరెక్టర్ వచ్చి ఎనౌన్స్ చేస్తారని పిలిచి పోలీసులను మరొక వైపునుంచి పిలిపించి 1975 అక్టోబర్ 5న సాయంత్రం నాలుగున్నర గంటలకు టియర్ గాస్ వదిలి విపరీతంగా లాఠీచార్జి చేసి గాలిలో తుపాకులు కూడా పేల్చారు ఒక గాస్ షెల్ వెళ్ళి ఒక రసాయనంపై బడి బగ్గున మండి అక్కడ ఉండే బాలకృష్ణ అనేకార్మికుని వొళ్ళంతా కాల్చివేసింది అతనికి ఈ రోజువరకు ఏ విధమైన నష్టపరిహారం ఇవ్వలేదు. అదేరోజు 500 మంది కార్మికులను ఆఫీసర్లు, సూపర్వైజర్లు పట్టుకొని విపరీతంగా హింసించారు అందులో 58 మందిని డిఐఆర్ క్రింద జైలులో పెట్టారు అందులోనుంచి మరికొంతమందిని మీసా క్రింద అరెస్టు చేసారు ఈ రోజువరకు సి కొండయ్య, టి. కొండారెడ్డి, ఎమ్ ఏ జహాంగీరు, టి. కాంతయ్య, సయ్యదు మసూద్ అహ్మద్, నాయరు, పి జనార్ధన్ సస్పెన్షన్‌లో ఉన్నారు. మరికొంతమందిని టెర్మినేట్ చేసారు. ఈ రోజువరకు ఉద్యోగంలోనికి తీసుకోలేదు వారికి రూల్సు ప్రకారం యివ్వవలసిన సబ్సిస్టెన్స్ ఎలవెన్స్ కూడా ఇవ్వడం లేదు. వారు అనేకసార్లు ప్రభుత్వానికి మొర పెట్టుకున్నారు. లేబరు కన్సల్టేటివ్ కమిటీలో అనుకూలంగా వ్రాసారు మేనేజిమెంటు తప్పుకు కార్మికులు కష్టాలకు గురి అవుతున్నారు ఇప్పటికైనా వారిని పనిలోనికి తీసుకుని వారికి రావలసిన బకాయిలు ఇప్పించాలని కోరుతున్నాను

శ్రీ బద్దం ఎల్లారెడ్డి (ఇందుర్తి):—అధ్యక్షా, ఈ సందర్భంలో నేను కొన్ని 10-40 a. m. విషయాలు ప్రభుత్వం దృష్టికి తీసుకురాదలచుకున్నాను. హర్యానా పేటర్న్‌లో తెలంగాణాలో కొన్ని గ్రామాలకు ఎలక్ట్రిసిటీ స్తంభాలు వేశారు అక్కడదాకా వైరు తీసుకు పోయారు కాని ఆ గ్రామాలను ఇప్పటివరకు ఎలక్ట్రిఫై చేయలేదు. దాదాపు 3 సంవత్సరాలు అవుతుంది ఈ మూడు సంవత్సరాల కాలంలో వాటిని ఎలక్ట్రిఫై చేయడానికి ఏ విధమైన చర్య తీసుకోలేదు దీనికి అవసరమైన డబ్బును కేటాయించలేదు అక్కడ ప్రజలు ఎంతో ఆశతో ఇంతకాలంగా చూస్తూ ఉన్నారు. ఇప్పటివరకు ఏ విధమైన చర్య తీసుకోలేదు.

ఇప్పటికైనా ప్రభుత్వము వెంటనే చర్యలు తీసుకోవాలని మంత్రిగారిని కోరుతున్నాను. తెలంగాణా గ్రామాలలో రోడ్డు సౌకర్యం సరిగాలేదు చాలా గ్రామాలకు రోడ్డులు లేవు. రోడ్డు సౌకర్యం లేక ప్రజలు చాల బాధ పడుతున్నారు బ్యాక్‌వర్డ్‌నెస్‌ను తొలగించాలి అంటే గ్రామాల నుంచి పట్టణాలకు రోడ్డు సౌకర్య లేకుండా ఎట్లా తొలగించగలము దాదాపు గత రెండు సంవత్సరాలనుంచి రోడ్డులకు డబ్బు లేకుండా పోయింది అందువల్ల గ్రామాల పరిస్థితి చాల అధ్వాన్నం వుంది గ్రామాలనుంచి రైతులు పండించిన ధాన్యం పట్టణాలకు వెళ్ళాలి అంటే కష్టము అవుతోంది అసంపూర్తిగా ఉన్నటువంటి రోడ్డులను పూర్తి చేయడానికి, క్రొత్తగా అవసరమైన చోట్ల క్రొత్త రోడ్డు వేయడానికి కూడా వీలుపడగం లేదు అవసరమైన ప్రాంతాలలో రోడ్డు సౌకర్యాలు కలిగించనిదే బ్యాక్‌వర్డ్‌నెస్ పోదు అది అట్లాగే వుంటుంది అందుకొరకు ప్రభుత్వం దీనిని గురించి ముఖ్యంగా బ్యాక్‌వర్డు ప్రాంతాలలో ఉన్నవంటి ఈ లోటును తొలగించడానికి వెంటనే చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను

తెలంగాణాలోనూ, ఇతర ప్రాంతాలలోనూ కూడా కమర్షియల్ క్రాప్స్ పోయినవి, పంటలు పోయినవి దాదాపు మొత్తం రాష్ట్రం అంతట నుంచి ఇవే రిపోర్టులు వస్తున్నాయి. దీనిని గురించి ప్రభుత్వము ఇంతవరకు ఎలాంటి నిర్ణయము తీసుకోలేదు. ముఖ్యమంత్రిగారి ప్రసంగములో కూడా దీనిని గురించి స్పష్టమైన హామీ ఏమీ ఇవ్వలేదు పంటలు బొత్తిగా పోయినాయి కలెక్టర్స్ కూడా రిపోర్టులు పంపించామని చెబుతున్నారు. మెట్ట ప్రాంతాలలో కమర్షియల్ క్రాప్స్ దెబ్బతిన్నా యింకా స్పష్టమైన ప్రకటన చేయలేదు. చట్టములో రూపొందించిన ప్రకారం తప్పకుండా వాటికి మాఫీలు యిస్తామని, ఏక్టులో ఉన్నా, అయినప్పటికి ప్రభుత్వం దీనిని గురించి ఎటువంటి నిర్ణయం తీసుకోకపోవడం చాల విచారకరం ఈ విషయంలో సముచితమైన నిర్ణయం రైతులకు హామీ కలుగ చేస్తుంది ఇప్పటికైనా ఆర్థికమంత్రిగారు ఈ విషయంలో తగిన ఆలోచనచేసి ప్రభుత్వము వెంటనే ప్రకటనచేసే విధంగా చేస్తారని ఆశిస్తున్నాను

ఎమర్జన్సీ పోయింది అన్నిచోట్ల ఎన్నికలు జరగవలసిన అవసరంవున్నది. ఇంతకాలంగా ఎమర్జన్సీ మూలంగా స్థానిక సంస్థలకు వాటికి ఎన్నికలను జరపలేదు గ్రామ పంచాయతీలకు, కోపరేటివ్ సొసైటీలకు ఎన్నికలు జరుపలేదు ఇంత కాలంగా అధికారులద్వారాను నామినేటెడ్ బాడీస్ ద్వారాను ఈసంస్థలు నిర్వహణ జరిగింది అది చాల అనుచితమైన విషయము అందుచేత ఈ విషయంలో ప్రభుత్వము వెంటనే నిర్ణయాలు తీసుకోవాలి ఇప్పుడు దేశంలో అత్యవసర పరిస్థితులు ఏమీ లేవని ఎమర్జన్సీని తొలగించడం మూలంగా స్పష్టమవుతున్నది ఇప్పటికైనా ప్రభుత్వము అవసరమైన చర్యలు తీసుకొని ఎన్నికలు జరిపించాలి, కోఆపరేటివ్ సంస్థలకు పంచాయతీలకు, జిల్లా పరిషత్తులకు వెంటనే ఎన్నికలు జరిపించి ప్రజాప్రతినిధులద్వారా అవి నిర్వహింపబడే ఏర్పాటు చేస్తారని నేను ఆశిస్తున్నాను.

ఇళ్ళ స్థలాల విషయంలో, అన్నిచోట్ల భూములు సేకరించామని చెబుతున్నారేగాని ఎక్కడా గ్రామాలలో యివ్వడం జరగడంలేదు రాతలు కోతలు జరుగుతున్నాయే గాని యింతవరకు వాస్తవ రూపములోనికి రాలేదు, చాల గ్రామాలలో యింతవరకు ప్రజలకు యిళ్ళ స్థలాలు యివ్వలేదు. అందుచేత ప్రజలు ఆఫీసుల చుట్టూ తిరిగి బాధ పడుతున్నారు. ఇలా ఎందుకు అవుతోంది అంటే యీ స్థలాలను నిర్ణయంచేసేప్పుడు అనుకూలమైన వాటిని యివ్వకుండా అనుకూలంగా లేనివాటిని యివ్వడం జరుగుతోంది. పేదవాళ్ల స్థలాలు ఇస్తున్నారు అక్కడవుండే గ్రామ పెత్తందార్ల యొక్క అభిప్రాయంతో యివ్వడం మూలంగా వాళ్ళకు అనుకూలంగా లేని స్థలాలు యిస్తున్నారు. పేద వాళ్ళ భూములు యిచ్చి వాళ్ళకు జీవనాధారం లేకుండా చేస్తున్నారు, దీనిమూలంగా ఆలస్యము జరుగుతున్నది గెజిట్ పబ్లికేషనులో కూడా చాల ఆలస్యము జరుగుతున్నది. ఏ జిల్లావి ఆ జిల్లా గెజిట్‌లోనే పబ్లిష్ చేస్తే బాగుంటుంది. దీనివల్ల చాల తొందరగా యిళ్ళ స్థలాల సమస్య పరిష్కారం కావడానికి అవకాశం వుంటుంది. చాల గ్రామాలలో యీ సమస్య ఉన్నది చాల గ్రామాలలో ఇళ్ల స్థలాలు ప్రొవైడు చేయవలసిన అవసరం వున్నది నా సూచనలన్నీ దృష్టిలో పెట్టుకొని వెంటనే తగు నిర్ణయాలు చేస్తారని ఆశిస్తూ శలవు తీసుకుంటున్నాను.

శ్రీ పి రంగారెడ్డి — అధ్యక్ష మహాశయా, 76 1/2 కోట్లకు అదనపు 10-50 a m.
అవసరాలను సభకు ప్రతిపాదించిన దానిలో అదనముగా వుండే విషయాలను ఎక్స్‌ప్లనేటరీ నోట్ లో వివరముగా యివ్వడము జరిగింది. దాన్ని గురించి ఏ ఒక్కరూ కూడ ప్రస్తావన చేయలేదు. ఎందుకు అనవసరముగా అడుగుతున్నారని కాని, ఇంకా ఎక్కువ అడుగవలసివుందని కాని కూడ రాలేదు. ఇది అవసరమైనదిగా సభ ముందు వచ్చింది మా ఆమోదమును తెలియచేస్తున్నాము అనే వారి అభిప్రాయము యిమిడివుందని నేను అభిప్రాయపడుతున్నాను ఈ చర్చ సందర్భములో గౌరవ సభ్యులు చేసిన సూచనలపైన క్లుప్తముగా మనవిచేస్తాను. రజబలిగారు మాట్లాడుతూ మైనరు ఇరిగేషన్ స్కీములు బాగా జరగవలసివుంది ఖర్చు పెట్టవలసినంత ఖర్చు పెట్టలేపోవుట వల్ల డబ్బు మిగిలిపోయిందనే మాట చెప్పారు ప్రత్యేకముగా మైనరు ఇరిగేషన్‌కి బడ్జెటులో కాని, 6 పాయింట్ ఫార్ములా క్రింద కాని ఎలొకేట్ చేసిన మొత్తము పూర్తిగా ఖర్చు పెట్టడమే కాదు. వచ్చే సం రం లో ఖర్చు పెట్టవలసినది కూడ ముందే పెంచాము కాబట్టి ఈ సం రమే ఖర్చు పెట్టడానికి వీలు వుంటే కేటాయింపులు చేయాలని కోరడము జరిగింది. అందువల్ల డబ్బు ఖర్చు కాకుండా నిలిచిపోయిందనే మాట లేదు. అవసరము ఎక్కువగా వుందనే సూచన చేయడము జరిగింది ఈ సం. రం. బడ్జెటులో కొంత అదనముగా కేటాయింపు జరిగింది ఇంకా పూర్తి బడ్జెటు వచ్చేటప్పటికి పరిశీలన చేసి అదనమైన అవసర కార్యక్రమాలకు కేటాయింపులు చేసుకొనవచ్చునని మనవి చేస్తున్నాము. రజబలి గారు రోడ్స్ విషయము చెప్పారు ఇల్లెందు–మహబూబాద్ రోడ్ విషయము చెప్పారు. జనరల్‌గా ప్రియారిటీస్‌లో రోడ్స్‌కి ఎక్కువ ప్రయారిటీ లేదు. అంతమాత్రాన రోడ్ల అవసరాన్ని ప్రభుత్వము గుర్తించలేదని వారు అనుకోనక్కరలేదు. దానికి కూడ

To demand the reduction of heavy expenditure for the Governor's Establishment

To reduce the allotment of Rs 20,69,200 for Governor and Council of Ministes by Rs 1/-

That the Ministers when they visit a members constituency should first discuss in the first instance the problems concerning the Constituency with the member of that Constituency

To reduce the allotment of Rs 34,75,500 for General Administration Services by Rs 1/-

To criticise the functioning of the Vigilance Comission being quite slow

To reduce the allotment of Rs 34,75,500 for General Administration Services by Rs 1/-

To criticise for defective preparation of voter's Lists for the vacant Lok Sabha Elections with omissions and erros in the entries of houses and eligible voters

To reduce the allotment of Rs 34,75,500 for General Administration Services by Rs: 1/-

To criticise the Government for the Negligence to get the Administrative Report of the State since 1972–73 i e for the last five years

To reduce the allotment of Rs 34,75,500 for General Administration Services by Rs 1/-

To Criticise the delay in not withdrawing the residential peons in all the Government Departments

The cut motions were negatived.

Mr Deputy Speaker:—The question is

To reduce the allotment of Rs 34 75,500 for General Administration Services by Rs 1/-

To discuss the large number of enquiries pending before the anti-corruption bureau and to make its functioning more efficient

Sri C V K Rao pressed for division and the House divided thus.
Ayes-9, Noes-85 Neutral-Nil

The Cut Motion was lost

Mr. Deputy Speaker;—The question is,

To reduce the allotment of Rs 34,75,500 for General Administration Services by Rs. 1/-

For lack of initiative to effectively pursue administrative reforms to suit the times

To reduce the allotment of Rs 3,23,88,700 for District Administration by Rs 1/-

The District Administration is not in tune with the modern democratic traditions and hence that has to be reformed

To reduce the allotment of Rs 200 for Land Revenue Department by Rs 1/-

The Religious institutions and charitable institutions are in most cases very much mismanaged, urgent steps be taken

The Cut Motions were negatived

Mr Deputy Speaker.—The question is·

To reduce the allotment of Rs 77,46,100 for Excise Administration by Rs 1/-

Corruption in excise department should be rooted out

Sri C V K. Rao pressed for division and the House dividedthus.

Ayes—9 Noes—39. Neutrals—Nil

The Cut motion was lost

Mr Dy Speaker —The Question is

To reduce the allotment of Rs 51,88,900 for Commercial Taxes, Administration by Rs 1/-

The working of the Andhra Pradesh General Sales Tax Act should be made smooth and effective eliminating administrative difficulties

To reduce the allotment of Rs 1,01,700 for Transport Department by Rs 1/-

The Organisation of State Road Transport should be made more effective useful and scientific making necessary Amendments in the Act.

To reduce the allotment of Rs 1,50,000 for Police Administration by Rs 1/-

The Traffic system in Kakinada is kept choatic by the Police by making broad roads one way traffic and narrow roads two-way trafic which should be criticised for remedying

To reduce the allotment of Rs 4,26,000 for Jails Administration by Rs 1/-

To criticise the over crowding of Jails with bad accomodation and corrupt contract system in food supply to the Prisoners

To reduce the allotment of Rs 25,39,600 for Education by Rs 1/-

To criticise the education system having become inefficient and corrupt due to private management exploiting the Department for funds and the parents for Capitation fees

To reduce the allotment of Rs 17,84,300 for Housing by Rs 1/-

The vacant houses constructed by the Housing Board in low lying area with bad material in Kakinada is a matter of urgent investigation and action

To reduce the allotment of Rs 2,02,300 for Labour and Employment by Rs 1/-

The Administration and enforcement of Industrial dispute Act is not effectively done in the State and urgent re-organisation of Labour Department needed

To reduce the allotment of Rs 2,02,300 for Labour and Employment by Rs 1/-

To criticise the functioning of the District soliders, sailors, airmen Board at Kakinada due to its Secretary's being indifferent and harsh attitude to ex-soldiers and their widows when they seek Board assistance.

To reduce the allotment of Rs 34,71,900 for Social Welfare by Rs. 1/-

The orphanage at Kakinada is mismanaged and as such urgent action to be taken by the Government to make it useful for its inmates

The cut motions were negatived

Mr. Deputy Speaker :—The question is'

On the recommondation of the Governor, a sum not exceeding 76,53,21,100 rupees be granted for further expenditure in the year 1976-77 as per the Heads of Demands shown below ,

| Demand Number. | Service and Purpose | Sums not exceeding. |
|---|---|---|
| (1) | (2) | (3) |
| | | Rs |
| II | Governor and Council of Ministers .. | 20,69,200 |
| V. | General Administrative Services | 34,75,500 |
| VI. | District Administration | 1,23,88,700 |

| (1) | (2) | (3) |
|---|---|---|
| VII | Land Revenue Department | 200 |
| IX | Excise Administration | 77,46,100 |
| X | Commercial Taxes Administration | 51,88,900 |
| XI | Transport Department | 1,01,700 |
| XII | Treasury and Accounts Administration | 1,05,300 |
| XIII | Police Administration | 1,50,000 |
| XIV | Jails Administration | 4,26,200 |
| XV | Stationery and Printing Department | 54,75,000 |
| XVI | Public Works | 1,22,48,300 |
| XVIII | Pensions | 88,68,300 |
| XIX | Political and other Pensions | 6,200 |
| XX | Education | 25,39,600 |
| XXI | Medical and Health Services | 2,71,24,000 |
| XXII | Housing | 1,17 84,300 |
| XXIII | Urban Development | 2,87,47,500 |
| XXIV | Information and Publicity | 8,23,100 |
| XXV. | Labour and Employment | 2,02,300 |
| XXVII | Social Welfare | 34,78,900 |
| XXVIII | Tribal Welfare | 14,10,600 |
| XXIX | Women and Child Welfare | 200 |
| XXX | Relief on account of Natural Calamities | 9,95,54,000 |
| XXXII. | Administration of Religious Endowments | 4,79,700 |
| XXXIII | Co-operation | 5,71,39,100 |
| XXXIV | Agriculture | 9 50,61,300 |
| XXXV | Minor Irrigation | 2,79,18,500 |
| XXXVII | Dairy Development | 64,10,900 |
| XXXVIII | Fisheries | 50,75 000 |
| XXXIX | Forests | 2,80,900 |
| XL | Community Development | 3,14,05,800 |
| XLI | Industries | 79,73,400 |
| XLII | Village and Small Industries | 12,61,200 |
| XLIII. | Mines and Minerals | 1,07,69,500 |
| XLIV. | Multipurpose River Projects | 57,27 600 |
| XLV. | Irrigation | 14,50,95,600 |

| (1) | (2) | (3) |
|---|---|---|
| XLVI | Power Development | 23,23,800 |
| XLVII | Minor Port Development | 7 73,400 |
| XLVIII | Road Development | 9,88,01,900 |
| L | Compensations and Assignments to Local Bodies and Panchayati Raj Institutions | 1,59,400 |
| LI | Other General Economic Services | 8,0,5000 |
| LII | Loans to Government Servants and Other Miscellaneous Loans | 1,39,00,000 |
| | Total | 76,53,21,100 |

The Motion was adopted and demands granted

## PRESENTATION OF THE REPORT OF THE COMMITTEE ON ESTIMATES

Sri Kaza Ramanadham (Mudinepalli) -Sir, I beg pardon of the House for my absence earlier because of failure of my car Now, with your permission, Sir, I beg to present the following reports of the Committee on Estimates (1976-77)

1 Eleventh Report on Action taken by the Government on the Recommendations contained in the Twelfth Report of the Committee on Estimates (1976-77) on the Pochampad Project

2 Twelfth Report on Action taken by the Government on the recommendations contained in the Thirteenth Report of the Committee on Estimates (1969-70) on Nagarjunsagar Project (with particular reference to Ayacut Development")

Mr Deputy Speaker —Reports presented

## NON-OFFICIAL RESOLUTIONS

re unemployment relief to the able bodied persons who are without work

C V K Rao —Sir, I beg to move

"That this House recommends that un-employment relief be provided to the able bodied persons who are without work and thereby suffering misery"

Mr Dy. Speaker —Resolution moved

శ్రీ సి వి, కె రావు — అధ్యక్షా, ఇది చాలా ముఖ్యమైన తీర్మానంగా నేను భావిస్తున్నాను, ఏ నాగరికత ప్రభుత్వం కూడా తమ దేశంలో శక్తి కల్గిన వ్యక్తులకు పని కల్పించకపోతే అది అనాగరిక ప్రభుత్వం అనిపించుకొంటుంది,

భారతదేశంలోని పాలకవర్గం ఆ పనిచేస్తూ వచ్చింది కాని ఇప్పటికి నిరుద్యోగ సమస్య పరిష్కారం కాలేదు ఎందుచేత పరిష్కారం కాలేదంటే దానికి ప్రత్యేకమైన కారణం వుంది పెట్టుబడిదారి వ్యవస్థలో నిరుద్యోగులు వుండటం లాభదాయకం. ఎక్కువమంది నిరుద్యోగులు వుంటే చౌకగా లేబర్ దొరుకుతుంది కనుక చౌకగా పనిచేసేవారు దేశంలో దొరకాలంటే నిరుద్యోగులు వుండాలి ఇచ్చే కొద్ది ఉద్యోగాలు కూడా తక్కువ వేతనాలకు ఇచ్చి వారిని చావకుండా బ్రతకకుండా వుంచటం పెట్టుబడిదారి సమాజం యొక్క స్వభావం, ఈదేశంలో భూస్వాములు కేపిటలిస్టులు ఆధిపత్యంలో వున్నారు. వారికి నిరుద్యోగులు వుండటం అవసరం, అది వారి నాగరికత, పాలక వర్గం సామాన్య ప్రజల జీవిత సమస్యలను పరిష్కరించలేనప్పుడు దేశంలో విప్లవ పరిస్థితులు వస్తాయి పెట్టుబడిదారి సమాజంలో కూడా నిరుద్యోగ సమస్యను పరిష్కరించటానికి పూనుకొన్న దేశాలు వున్నాయి. ఇంగ్లండు, అమెరికా, ఫ్రాన్స్, జర్మని, వెస్ట్ జర్మని దేశాలలో వున్న పెట్టుబడిదారులు ఈ నిరుద్యోగసమస్యను పరిష్కరించాలని తాపత్రయపడ్డారు, ఆ యా దేశాల్లో వారి పాలనాలో విప్లవం ప్రజ్వరిల్లకుండా వుండటానికి నిరుద్యోగ సమస్యను పూరిగా పరిష్కరించలేపోయినా నిరుద్యోగులు చావకుండా బ్రతకకుండా పని ఇచ్చే పరిస్థితి కల్పించారు

అధ్యక్షా, యీ నిరుద్యోగ సమస్యను పరిష్కరించకుండా ఉండడము వల్ల నిరుద్యోగులు చావకుండా బ్రతకకుండా ఉన్నారు. నిజమైన సోషలిస్టు దేశము అయినట్లయితే నిరుద్యోగులు ఉండరాదు అందువల్ల అందరకూ కూడా పని ఉండాలి ఏ దేశములో ఉత్పత్తి ఎక్కువగా ఉంటుందో ఆ దేశములో ప్రజలకు పనిపాటలు ఎక్కువగా ఉంటాయి. మేధావులు శ్రామికుల మధ్య అనేకమైన సంఘర్షణలు జరిగినవి తెలుసు అందునుంచి గుణపాఠము నేర్చుకొని ఉంటే యీ నిరుద్యోగ సమస్య ఉండదు ఈ బూర్జువా పాలక వర్గములో నిరుద్యోగులకు మీన్స్ టెస్టు పెడుతున్నారు ఇట్లా మీన్స్ టెస్టు ఏర్పరచినపుడు కనీసము బ్రతకటానికి నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి అయినా యివ్వాలి అట్లా యితర దేశములలో చేస్తున్నారు అయితే యీ దేశములో 30 సంవత్సరములు నుండి పాలిస్తున్న పాలక వర్గము యిది ఏర్పాటు చేయవలచుకోలేదు. దేశములో పెట్టుబడిదారి సంస్థ లాభములు గడించవలెను అంటే మార్కెట్‌లో చాలామంది నిరుద్యోగులు ఉండడము అవసరము కాని నిజమైన ప్రజాస్వామిక దేశమునకు ఉండవలసిన లక్షణము కాదు యిది అందువల్లనే యీ పాలక వర్గము ఎన్నికలలో కేంద్రములో పతనము అయిపోయింది పట్టభద్రులైన వారిని అణగద్రొక్కడము జరుగుతున్నది. వారికి కనీసము జీవన భృతిని కూడా కలుగజేయడము లేదు. ఈ తీర్మానాన్ని నేను హావుస్ ముందు పెట్టినపుడు యిక్కడ ఉన్న మిత్రులు జాగ్రత్తగా ఆలోచించాలి నిరుద్యోగులు యీ దేశములో ఎంత కాలము ఉంటారో అంత కాలము అశాంతి ఉంటుంది నిరుద్యోగ సమస్యను పరిష్కరించి ప్రజల యొక్క జీవన వ్యయమును పరిశీలించి విధానాలు ఏర్పరుచుకొని దేశ సౌభాగ్యమును పెంపొందించుకోవలసి ఉంటుంది. ఇంగ్లండు, అమెరికా, ఫ్రాన్స్ మొదలగు దేశాలలోవలె మన దేశములో కూడా యీ నిరుద్యోగులకు జీవనభృతి

11-10 a.m.

ఏర్పాటు చేయాలని కోరుతున్నాను నిరుద్యోగిగా మనిషి ఉన్నపుడు 500 రూపాయలు అయినా యివ్వాలి ప్రభుత్వం యీ విషయంలో నాగరికత గల ప్రభుత్వంగా వ్యవహరించి వారికి వ్యాయం చేయాలని కోరుతున్నాను ఇపుడు పరిస్థితులు మారాయి ఎందుకంటే కేంద్రములో జనతా పార్టీ వచ్చింది. వారి పార్టీ వాగ్దానము ప్రకారము 10 సంవత్సరములలో నిరుద్యోగులను రూపు మాపుతామన్నారు. అది అసాధ్యమైన విషయం కాదా? అయితే సాంఘిక భద్రత కోసమయినా ప్రతి నిరుద్యోగికి కనీసం ఒక పూట భోజనము ఉండేలాగునైనా పరిస్థితులు కల్పించుకోవచ్చును నిజానికి మన దేశములో స్కావింజర్ జీతము 150 నుంచి 200 వరకు జీతము ఉన్నది కాని ఇంగ్లండులో అయితే అదే స్కావింజర్‌కు 4000 రూపాయలు ఉంది ఒక డ్రయివరు యొక్క జీతం ఇక్కడ 150 రూపాయలు అయితే ఇంగ్లండులో 5000 రూపాయలు జీతము ఉంది. ఈనాడు ప్రపంచంలో చిన్న దేశాలు సామ్రాజ్యమును వదలుకుని జీవన భుక్తిని కలుగజేస్తున్నాయి ఈనాడు యీ నిరుద్యోగ సమస్య వల్ల విప్లవము వచ్చే అవకాశములు ఉన్నాయి అటువంటి పరిస్థితులు రాపడానికి ప్రభుత్వము కోరదని ఆశిస్తున్నాను ప్రజలు శాంతియుతంగా నూతన ప్రభుత్వము ఎన్నుకొన్నపుడు ఏ పార్టీ అయితే ఓడిపోయిందో ఆ పార్టీ ఇక్కడ అధిపత్యంలో ఉంది ఇపుడు యిట్లా 10 సంవత్సరముల నుంచి యీ నిరుద్యోగ భృతి విషయంలో డబ్బు లేదంటున్నారు. ఇపుడు మీ దగ్గర ఉన్న సొమ్ము ఎవరి తాతగారిది. ప్రజల సొమ్ము 67 కోట్ల రూపాయలు సప్లమెంటరీ బడ్జెటు రూపంలో మీరు ఖర్చు పెట్టబోతున్నారు కాని 100 కోట్లు అయినా అదనముగా పాస్ చేసి యీ నిరుద్యోగ సమస్యను పరిష్కరించ లేరా? మీరు మీ పదవులను కాపాడుకోవడానికి ఒక మూకగా, ఒక మందగా, గొర్రెల మంద వలె ప్రభుత్వం నుంచి 76 కోట్ల రూపాయలు తీసుకుంటున్నారు. నిజానికి సాంఘిక భద్రతకు సంబంధించిన విషయంలో మీరు ఎందుకు సొమ్మును ఖర్చు పెట్టలేక పోతున్నారు మీకు ఓట్లు కావాలి కాబట్టి 20 సూత్రముల పథకమును తెచ్చారు. కాని అన్నమో రామచంద్రా అంటూ పని కావాలంటూ కూర్చున్న వారికి, ఫ్యాక్టరీలలో, పంట భూములలో పనికోసం ఎదురుచూసే కార్మికులకు, రైతులకు ఏమీ చేయులేక పోతున్నారు. కనీసము 100, 50 రూపాయలైనా ఆశించి ఆఫీసులలో పని చేయుడానికి, కనీసం బంట్రోతు ఉద్యోగమైనా ఆశించే వారికి ఇవ్వడము లేదు సరికదా కనీసము వారికి టీ నీళ్లు త్రాగడానికైనా ప్రభుత్వము వీలు కలుగ జేస్తున్నదా? మీకు యీ డబ్బును ప్రజలు యిస్తున్నారు. కాని మీరు వారి మీద పన్నులు పెంచి అప్పులు చేసి దేశమును ఎపుడో యితర దేశమునకు తాకట్టు పెట్టారు కాబట్టి ఆంధ్ర
11-20 a. m. ప్రదేశ్ ప్రభుత్వము యిప్పటికైనా కళ్ళు తెరవాలి తిరిగి నూతనమైన విధానం రూపొందించుకోవాలి. కనీసం తిండి లేకుండా మల మలా మాడిపోతున్న వారిని ఎంప్లాయిమెంటు ఎక్స్చేంజిల చుట్టూ త్రిప్పుకుంటూ 7 లక్షల పేర్లు ఎంప్లాయిమెంటు ఎక్స్చేంజీలో నమోదు చేసుకున్నారు. కాని యీ నమోదు అంతా కూడా అంకెల గారడీగా అనుకుంటున్నారు.

ఆ లెక్కలను బట్టి తీసుకుంటే 7 లక్షల మంది మాడకుండా జీవనభృతి కలిగించ లేరా అని అడుగుతున్నాను ఆ మనుష్యులు ఏమి దిక్కు లేకుండా ఎంప్లాయిమెంటు ఎక్స్చేంజిలలో నమోదు చేసుకున్నారు అయితే మీ వద్ద స్కీమ్సు లేవా అంటే వున్నవి, ప్రభుత్వం వద్ద మంత్రుల వద్ద కొన్ని స్కీమ్సు ఉన్నవి ఎందుచేత పది సంవత్సరాల నుండి గగ్గోలు పెడుతున్నా ఎందుకు పట్టించుకోవడం లేదు కనీస నాగరికత లక్షణం యీ ప్రభుత్వానికి వుందా అని అడుగుతున్నాను హెచ్చరిక చేస్తున్నాను నా యీ హెచ్చరిక అరణ్య రోదన కాకుడదని భావిస్తూ యీ విషయాన్ని మీ ముందు పెడుతున్నాను గ్రామాలలో మనకు తెలుసు, ఎంతో మందికి సంవత్సరము పొడువునా పని వుండదు, ఎలా వారు జీవిస్తున్నారు? ఏ పెద్ద భూస్వామి వద్దనో వ్యాపారం చేసే వాడివద్దనో అప్పు తీసుకొని జీవితమంత బాండెడ్ లేబరుగా అయిపోతున్నారు బాండెడ్ లేబరును విముక్తి చేశామని చెప్పారు యిదంతా మాయచారి వ్యవహారం తప్పఅక్కడ అప్పు తీసుకునే బ్రతుకుతున్నారు శ్రామికవర్గము కష్టపడి అధికోత్పత్తి సాధించినప్పటికీ, వారు తినడానికి నోచుకోలేమ, యీ సిద్ధాంతాలకు యిప్పుడు నేను వెళ్ళ వలసిన పని లేదు శాసనసభలో ప్రతినిధులుగా వున్నాము పాలక వర్గము శాసనసభ్యులు వున్నారు. అంతా తెలుసు, అయితే తెలిసి వుండి ఎందుకు చేయలేదంటే మనము సామాన్య ప్రజల యొక్క ప్రతినిధులము కాము మనము మన పదవుల గురించి వచ్చాము గాని ప్రజలకు సేవ చేద్దామని వచ్చిన వారము కాదు, మనం అని హెచ్చరిస్తున్నాను కనుక యీ దేశములో ప్రత్యేకంగా ప్రజలు కళ్లు తెరిచి 30 సంవత్సరాలుగా పాతుకుపోయిన యీ ప్రభుత్వాన్ని పూర్తిగా నాశనం చేశారు కనుక ప్రజల సమస్యల విషయములో కనీసము నాగరకతా విధానాన్ని అమలు పెడుతారని భావిస్తున్నాము, ఈనాడు గ్రామాలలో జిల్లాలలో ఎన్ని లక్షల మంది నిరుద్యోగులు వున్నారు? అందులో వ్యవసాయకూలీలు ఎంత మంది? మధ్యతరగతివారు ఎన్ని లక్షలు? చదువుకున్నవారు ఎన్ని లక్షల మంది వున్నారు ఒక మెట్రిక్యులేషను చదువుకున్నవారు చూస్తేనే రెండున్నర లక్షల మంది వున్నారు. ఆ వైపున గాని యీ వైపున గాని ఎంత మంది మెట్రిక్యులేషను చదువుకున్నవారు వున్నారు, అదృష్టం బాగుండి ప్రజల ప్రతినిధులుగా వచ్చాము, మెట్రిక్యులేషనుదాకా ఎందుకు రాలేదంటే తల్లిదండ్రులకు ఆస్తి లేక దురదృష్టం వల్ల జరిగి వుంటుంది. ఉన్న వారి విషయం వేరే, ఎందుకు పనికిరానివారు ప్రతినిధులు అయి వుండవచ్చు, అది వేరే విషయం. రెండున్నర లక్షల మందిగా వున్న మెట్రిక్యులేట్సుకు ఎందుకు పని కల్పించడం లేదు, యివి మా లెక్కలు కావు, మీ లెక్కలు, ఇక మెడికల్ గ్రాడ్యుయేట్స్ వాడు నిరుద్యోగిగా వున్నాడంటే ఆ గౌరవం, అవమానంగా వుంటున్నది అనేక రకమైన అలవాట్లకు లోను అయిపోతున్నాడు, అలాంటి వారు 2500 మంది వున్నారు యీ మెడికల్ గ్రాడ్యుయేట్స్, యింగ్లాండు, అమెరికా, ఆఫ్రికా, ఆరేబియా మిగతా వెనుకబడిన దేశాలకు కూడా పోయినప్పుడు నెలకు పది వేల నుండి 15 వేల వరకు సంపాదిస్తున్నారు అక్కడ వారికి గౌరవం, ప్రేమ లభిస్తున్నవి,

11-30 a m అందుచేత అధికారములో వున్న పార్టీ బాధ్యత ఏమిటి? అనేది ఆలోచించాలి. ఇంజనీర్సు సుమారు రెండు వేల మంది వున్నారు, ట్రేనింగు పొందిన చిన్న వారు 22,000 మంది వున్నారు గ్రాడ్యుయేట్స్ ఉన్నారు, ఇదంతా దురదృష్టకరమైన విషయం నిరుద్యోగాన్ని పరిష్కరించడానికి మార్గాన్ని కనుగొనాలి నిరుద్యోగిగ వున్న వాడికిభృతి ఏర్పాటు చేయాలి ఆ హామీ యివ్వాలి ఎప్పుడు ఎన్నికలు వస్తాయో తెలియదు మీ ముఖాలు చూస్తే ఆవేశనతో వున్నాయి అనెంప్లాయిమెంటు కొరకు రిసర్చ్ సెంటర్సు పెట్టామన్నారు ఏమి అయిపోయింది? ఎన్నో లక్షల మంది వున్నారు. వారిని రక్షించాలి వారికి సహాకరించాలి ప్రజల నుండి వచ్చే డబ్బును ప్రజల కొరకు ఖర్చు పెట్టాలి. అది ఎందుకు జరగడం లేదు. భూస్వాములు, ధనవంతులు, ధనవంతుల తొత్తులు వున్నారు యీ ప్రజలకు పనులు చూపించడానికి వారికి యిష్టం లేదు పని చూపిస్తే ప్రజల కళ్లు నెత్తికి ఎక్కుతాయి చెప్పినట్లు వినరు, అని వారి అభిప్రాయం. మనిషికి తిండి వుంటే పని వుంటే వినరని యీ విధంగా చేస్తున్నారు యీనాడు మామూలు ప్రజానీకము పరిస్థితి ఎట్లా వుంది? గంజినీరు, వుప్పుచేప, వుప్పుతో కాలము గడుపుతున్నారు 100కి 60 మంది, యీ దేశం పరిస్థితి ఈవిధంగా వుంది నిరుద్యోగ సమస్య పరిష్కరించకపోతే చాలా తీవ్రమైనటువంటి సంక్షోభానికి గురి అవుతుందని హెచ్చరిస్తున్నాను. కాబట్టి రాష్ట్రప్రభుత్వం కళ్లు తెరిచి యీ సమస్యను పరిష్కారము చేయాలి యీప్రభుత్వం చొరవ తీసుకోవాలి యిది ప్రతిపక్ష పార్టీకి చెందిన ప్రభుత్వం అయితే దీని గతి ఏమి అవుతుందో ఎవరికి తెలియదు దుర్గతి పాలు కావాలనే వుద్దేశము లేదు, అయితే అధికారములో వుండవచ్చు, ప్రతిపక్షములో వుండవచ్చు ప్రజల మధ్య సేవ చెయవచ్చు, అది వేరే విషయం, అధికారములో వున్నప్పుడు ఎక్కువ బాధ్యత వుంది నిరుద్యోగి భృతి యివ్వడములో మీ స్వంత ఆస్తులు పెట్టరు, ఏడు లక్షల మంది నిరుద్యోగులుగా నమోదు అయినారు వారికి యివ్వడానికి పదికోట్లు అవవచ్చు, ఎక్కువ అవవచ్చు ఈనాడు ఒక్క ఉపన్యాసముతో 67 కోట్ల కొరకు తీర్మానం చేసినారు చేసుకున్నారు ప్రజలసొత్తు ఖర్చు పెట్టారు. తీర్మానం చేశారు. అది ఎక్కడి నుండి వచ్చింది? అంతకుముందు కొన్ని కోట్ల రూపాయల బడ్జెట్ ఆమోదించిన తరువాత అదనముగా సప్లమెంటరీ బడ్జెట్ క్రింద 67 కోట్ల రూపాయలు మీరు ఆమోదింపచేసుకున్నారు. అది ప్రజల సొత్తు Here is an interesting item.

"The existing Willys Jeep and the Station Wagon Matador in Raj Bhavan have become old and their further maintenance is uneconomical Government have, therefore, accorded sanction in January, 1977 for incurring an expenditure of Rs. 1,08,000/- for the purchase of one Ambassador Car and one Diesal Jeep Van for use in Raj Bhavan "నేను ఈ విషయంఎక్కడిదో చదువుతున్నాననిఅనుకోవద్దు.మీరు ఇచ్చినటువంటి ఎక్స్పెండిచరు బుక్‌లోని విషయమే జీప్ పోయిందట, ఎంబాసిడర్ కావాలట మీరు మీ వసతులను చూసుకొంటున్నారు కాని ఇటువంటి సమస్యలను పరిష్కరించుటకు ముందుకురావడం లేదు మీరు ఈ సమస్యను పరిష్కరించాలి

మీ మంత్రులు ఒక స్కీము తయారు చేశారు దానిని ఒట్టి ఆలోచిస్తే కనీసం 10 కోట్ల రూపాయలు నిలువచేస్తే ఏ కుటుంబములోనయినా కనీసం ఒకరైనా ఉద్యోగములో లేకుండా నిరుద్యోగులుగా ఉంటే ఆ కుటుంబానికి కనీసం 100 రూపాయలు మంజూరు చేయవచ్చు. లేకపోతే ఒకరికి అయినా ఉద్యోగం ఇవ్వవచ్చు. నిరుద్యోగులకు 6 మాసాలలో పని కల్పించాలి వారికి పని కల్పించడానికి అనేక మార్గాలు ఉన్నాయి. కనుక ఈ సమస్యను వెంటనే పరిష్కరిస్తారని ఆశిస్తున్నాను. ఇది కష్టమైన సమస్య కాదు ఇది బాధ్యతతో కూడినది ఏ రాష్ట్రములోను లేనంత మెజారిటీతో ప్రజలు మమ్ములను గెలపించారని కాంగ్రెసువారు అనవచ్చు. తిండిలేనివారు మీకు ఓటువేసారనే అనుకుందాము మీకు అన్ని ఓట్లు ఎలాగి వచ్చాయో నాకు తెలియదు కాని మాయ చేశారని శ్రీమతి ఈశ్వరిబాయిగారు అంటున్నారు నేను దానిని ఒప్పుకొంటున్నాను మీకు వారు ఓట్లు వేసి గెలిపించారనుకుందాము అటువంటి పరిస్థితులలో ఈ బాధ్యత మా మీద ఉంది. ఇప్పుడు శ్రీ మురార్జీ దేశాయ్‌గారు ప్రధానమంత్రిగా వచ్చారు ఆయన ఏమి చేస్తాడో మీకు తెలియదు నాకు తెలిసినా నేను సిద్ధంగా ఉన్నాను మీకు రోజులు ఉన్నాయో లేదో మీకు తెలుసు నాకు తెలుసు ప్రజల ఎడ మీ దృక్పథం మారాలి ఇప్పుడు నిరుద్యోగులుగా ఉన్న 10 లక్షల మందికి నిరుద్యోగ భృతి ఇవ్వాలి మీ లిస్టు ప్రకారం 7 లక్షల మంది నిరుద్యోగులున్నారని అంటున్నారు మిగిలినవారు ఇంకా మీ లిస్టులోకి వచ్చి ఉండరు వారికి నిరుద్యోగ భృతి క్రింద 100 రూ లు ఇచ్చుటకు అంగీకరించాలని కోరుతూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీమతి జె ఈశ్వరీబాయి :— అధ్యక్షా, శ్రీ సి వి. కె. రావుగారు ప్రవేశపెట్టిన రిజల్యూషనును సపోర్టు చేస్తున్నాను ఈ రిజల్యూషనును అపోజిషను వారు తీసుకొని వచ్చారనే దృష్టితో ప్రభుత్వం చూడకూడదు, ఈ నిరుద్యోగం అనేది అమావాస్య చీకటిలాగ పెరిగిపోతున్నది ఈ నాడు ఉద్యోగం చేస్తున్న వారే బ్రతకలేక పోతున్నారు. అటువంటి సమయంలో ఉద్యోగాలు లేనివారు ఎలాగ బ్రతకగలరు ? నేను ఆస్ట్రేలియా వెళ్ళినప్పుడు అక్కడ చూసాను అక్కడ ఎబారిజినల్ అనే క్లాస్ ఉంది అక్కడ నిరుద్యోగులుగా ఉన్నవారికి ప్రతి వారం కొన్ని డాలర్సు ఇస్తారు, అక్కడ ఉద్యోగులు లైఫ్ లీడ్ చేసినట్లు ఆ డబ్బుతో నిరుద్యోగులు కూడా లైఫ్ లీడ్ చేస్తారు. అలాగ మన ప్రభుత్వం వారికి సదుపాయం కలుగ జేయలేక పోతున్నది మనకు డబ్బు ఎట్లాగ రాబట్టాలో తెలుసుకాని అన్ఎంప్లాయిమెంటును ఎలాగ దూరం చేయాలో మాత్రం తెలియదు. ఈ అన్‌ఎంప్లాయిమెంటును తొలగించుటకు ముఖ్యంగా ఇండస్ట్రీస్ స్టార్టు చేయాలి. అలాగ చేసిననాడు ఈ అనెంప్లాయిమెంటు ప్రాబ్లంను సాల్వు చేయవచ్చు. మనకు స్వాతంత్ర్యం వచ్చినప్పటినుంచీ దేశాన్ని కాంగ్రెస్ ప్రభుత్వమే పరిపాలిస్తున్నది. ఈ నిరుద్యోగాన్ని తొలగించాలనే కామన్‌సెన్సు ప్రభుత్వానికి ఉండాలి. ఈ నాడు దేశంలో ఎంతోమంది, ఎన్నో కేటగిరీలవారు నిరుద్యోగులుగా ఉన్న సంగతి ప్రతి వారికీ తెలిసినదే, ఈ అనెంప్లాయిమెంటు ప్రాబ్లం రోజు రోజుకు పెరిగి పోతున్నది.

ప్రతి వస్తువుయొక్క ధరలను ప్రభుత్వం పెంచివేస్తున్నది. కొంతమంది కాఫీలు త్రాగి పడుకొంటున్నారు ఒక పూట తిండి తింటే రెండవ పూట తిండి లేక పస్తులు ఉంటున్నారు కుటుంబములో ఒకరు సంపాదించినా కుటుంబ పభ్యులు బ్రతకడం కష్టమై పోతున్నది ఈ సమస్యను ఎట్లాగ పరిష్కరిస్తారో మంత్రిగారు చెప్పవలసిన అవసరం ఎంతైనా ఉందని మనవిచేస్తున్నాను మేము చేస్తున్నాము, చూస్తున్నాము అని చెబితే సరిపోదు. ఈ నాడు కొంతమంది నిరుద్యోగులను ఫ్యాక్టరీలలో ఒక సంవత్సరం, రెండు సంవత్సరాలు ట్రెయినింగు ఇస్తున్నారు. ఆ ట్రెయినింగు పీరియడులో నెలకు 30, 50 రూపాయలు స్టయిఫండు ఇస్తున్నారు. ఆ 50 రూపాయలతో వారు ఎలాగ బ్రతకగలుగుతారో ఒకసారి ప్రభుత్వం ఆలోచించాలి వారికి ట్రెయినింగు పీరియడు అయిన తరువాత ఆ ఫ్యాక్టరీనుంచి వెళ్లిపోవాలి అంటారు అలాగ కాకుండా ట్రెయినింగు అయిన తరువాత వారిని అక్కడే పర్మనెంటు చేసేట్లు ఉండాలి. వారిని వెళ్లిపొమ్మంటే ఎక్కడికి వెళ్లిపోతారు ? వారు ఎక్కడికి పోతారనే ఆలోచన లేకుండా ఈ ప్రభుత్వం చేస్తున్నది. ఈ ప్రభుత్వం ప్రజలను బ్రతకనివ్వదు ఈ పేదవారి ఓట్లే వారికి కావాలి ఎలక్షన్స్ టైములో ఈ కాంగ్రెసు వారు గ్రామాలకు పోయి అప్పులు ఇస్తామని చెప్పి ఓట్లు తీసుకుంటారు అంతవరకే ప్రభుత్వంవారు నేర్చుకున్నారు. ఎలక్షను అయిన తరువాత మరల ప్రజల దగ్గరకు పోరు. ఈ నాడు మన దేశంలో ఎంతో బ్లాక్ మనీ ఉంది ఆబ్లాక్ మనీ మీద ఇన్‌కం టాక్సు వేయము అదితీసుకొని వచ్చిఇండస్ట్రీస్ పెట్టండి అని ప్రభుత్వం చెప్పాలి అప్పుడు వారు ముందుకు వచ్చి ఇండస్ట్రీస్ పెడతారు పరిశ్రమలు పెట్టినట్లయితే ఒక విధమైన సమస్య తీరుకోవచ్చు బ్లాక్ డబ్బు ఎంతోఉంది ఇంతనేఉండాలని పెట్టి మిగతాది తెచ్చిపరిశ్రమలు పెడితేబాగుంటుంది

ఇన్‌కమ్ టాక్సు అనేది 50 లక్షల వరకు అనో ఏదో లిమిట్ పెట్టాలి అక్కడికి మాఫ్ చేసినట్లయితే ఎందరో నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇచ్చేఅవకాశం ఉంటుంది

11-40 a m ప్రజలను చంపుకు తింటున్నారు ఏ ఎమ్ ఎల్ ఎ కు తెలియదు ఏ మినిస్టరుకు తెలియదు తల్లిదండ్రులు ఎంతో ఆశ పడుతున్నారు రేపు నా బిడ్డ ఏదో వుద్యోగము చేస్తాడని ఆశపడుతున్నాను పేదవాడు కూడా కడుపుకట్టుకొని పిల్లల్ని చదివిస్తున్నాడు ఈ రోజులలో పిల్లలు చిరిగిన చెడ్డీ వేసుకొని వెళ్ళేవాళ్ళు కాదు టెర్లిన్ బట్టలు అవి కావాలంటారు మరి మంచి గుడ్డలు కావాలంటే తల్లిదండ్రులు ఏమిచేస్తారు కొంచం అయినా ఆలోచన ఉన్నదా ? పిల్లలకు ఏమి చెబుతాము మీ పిల్లలకు పనులు ఇస్తాము, ఎస్ సి తరపునుంచి గుడ్డలు దొరుకుతాయి పుస్తకాలు దొరుకుతాయి, మీ పిల్లల్ని ఎందుకు చదివించరు అంటే ఇక పిల్లవాడు చదువుకొన్నాడు. పని చేస్తానని పట్టణం వెళ్ళాడు, ఏమి చదివించాలి అంటున్నారు వీరి బాధలు కొంచం ఆలోచించాలి ప్రతివాడు కూడా నా బిడ్డ చదువుకోవాలి అనే పద్ధతిలో ప్రజలు ముందుకు వచ్చినప్పుడు ఎలా చేయాలనేది ఆలోచించాలి. మంత్రులు పంకాల క్రింద కూర్చుని, సోఫాల మీద కూర్చుని ఉంటారు మంత్రులకు కార్లు ఉన్నాయి అన్ని సౌకర్యాలు ఉన్నాయి ఆలోచించండి పేద ప్రజలు, వాళ్లు ఇస్తేనే కదా ఇవన్నీ అనుభవిస్తున్నాము. పెద్ద మంత్రులు అవుతున్నాము ఈ

ప్రజలను ఏ విధంగా కాపాడితే వారు సుఖపడుతారు అనేది చూడాలి. ప్రజలు మలమలా మాడిపోతున్నారు మంత్రులకు తెలుసు ఇంటిలో గంజి గూడా లేని పరిస్థితిలో ప్రజలు ఉన్నారు. ఫారిన్ ఏదో జరుగుతున్నదని కనుక మనము కూడా మారాలి అంటూ మీరు ఎంతవరకు మారారు? నిరుద్యోగాన్ని ఎలా పరిష్కరిస్తారో మంత్రిగారు జవాబులో చెప్పాలి ఎంతవరకు పనులు దొరకవో అంతవరకు నెలకు వంద రూ.ల చొప్పున భృతి ఇవ్వాలి ఈ సమస్యను ప్రజలు ఇంకా ఎన్నికలలో తీసుకురావడం లేదు ఈనాడు ప్రజలు మరలబడతారు, తిరగబడతారు. ఏ విధంగా అయినా నిరుద్యోగ సమస్యను పరిష్కరించాలి. వాళ్ళకు పని దొరికేవరకు నూరు రూపాయలు నిరుద్యోగ భృతి ఇవ్వాలి.

శ్రీ ఎం ఓంకార్ — అధ్యక్షా, సి వి కె రావుగారి తీర్మానాన్ని నేను పూర్తిగా బలపరుస్తున్నాను. ఏ నాగరిక ప్రభుత్వానికైనా సరే కనీసబాధ్యత ఏమంటే నిరుద్యోగులకు ఉద్యోగాలయినా చూపించాలి లేకపోతే నిరుద్యోగ భృతి అయినా కల్పించాలి ఇతర దేశాలలో ఏ రకంగా ఉంది? సి.వి.కె.రావు గారు చెప్పారు నిరుద్యోగ సమస్య యొక్క తీవ్రత ఎంత ఉంది చెప్పడానికి రెండు, మూడు ఉదాహరణలు తీసుకొంటే తెలుస్తుంది. రెండు సంవత్సరాల క్రిందటనే మాజీ రాష్ట్రపతి శ్రీ వి.వి గిరి దేశంలో 10 కోట్ల వరకు నిరుద్యోగులు ఉంటారని అంచనా వేసిచెప్పారు. ఆంధ్రప్రదేశ్‌లో 1975 రిపోర్టు ఆఖరువరకు లెక్కలు తీసుకొంటే ఎంప్లాయిమెంటు ఎక్స్చేంజిలో రిజిష్టరు అయినవారు 6,06,673 మంది ఉన్నారు. ఇప్పటివరకు ఇంకో అంత పెరిగి ఉంటుంది. ప్రొఫెషనల్ కోర్సులలో డిగ్రీలు పొందినవారి సంఖ్య 75 ఆఖరు నాటికి 38,500 ఉంటే ఈ సంఖ్య ఇప్పటికి ఇంకా 10 వేలన్నా పెరిగి సుమారు 50 వేలవరకు అయిఉంటుంది. ప్రభుత్వం కళ్ళనీల్లు తుడిచేమాదిరి ఎప్రెంటిస్ కోర్సులు మోస్తరుగా ఉపాధికల్పన ఏర్పాట్లు కొన్ని చేస్తున్నట్లు చెప్పినప్పటికి అది నిరుద్యోగ సమస్య తీవ్రతను పరిష్కరించేదిగా మాత్రం లేదు 1961-71 వరకు లెక్కలు తీసుకుంటే పెరిగిన జనాభాలో నూటికి ఒక్కరికి మాత్రమే ఫ్యాక్టరీలలో ఉద్యోగం దొరికింది అటువంటప్పుడు ఈ రేటు ప్రకారం పోయినట్లయితే నిరుద్యోగ సమస్య ఏవిధంగానూ పరిష్కారం అయ్యే స్థితిలేదు. ఇంతవరకు ఎంప్లాయిమెంటు ఎక్స్చేంజిలలో రిజిష్టరు చేయించుకొన్న వాళ్ల సంఖ్యను చూపాము తప్ప గ్రామాలలో పూర్తిగా ఉద్యోగం లేని వాళ్లుగాని, కొద్దిపాటి సీజనల్ పని ఉన్నట్టివాళ్లుగాని మన రాష్ట్రంలోనే సుమారు కోటివరకు ఉంటారని అంచనా, గత రెండు సంవత్సరాలనుంచి పరిశ్రమలలో ఉన్న కార్మికులను అనేక మందిని డిస్మిస్ చేసి టెరిమినేట్ చేసి కొన్ని వేలమందిని కొత్తగా నిరుద్యోగులుగా చేశారు కాబట్టి ఎంతో తీవ్రతరమైన నిరుద్యోగ సమస్య ఇది. నిరుద్యోగులైనవారు పడుతున్న పాట్లు, ఎలా తిండి తిప్పలు లేకుండా రోడ్లన పడుతున్నది సి.వి.కె.రావు గారు చెప్పారు. మన రాష్ట్రప్రభుత్వం ఈ విషయంలో ఇంతవరకు తీసుకున్న చర్య ఏమైతే ఉందో అది వాళ్ళ కష్టాలను తీర్చేదిగా సరిగ్గా లేదు. పశ్చిమ బెంగాల్ ప్రభుత్వంలో చాలా కాలంనుంచి ఒక ఆచారం ఉంది. వ్యవసాయ

కార్మికులకు పనులు లేని సమయంలో కుటుంబానికి సుమారు 70 రూపాయలు 100 రూపాయలు నిరుద్యోగ భృతిగా ఇస్తున్నారు. ఇతర దేశాల విషయంలో అవి పెట్టుబడిదారి దేశాలు అయినప్పటికి నాగరిక వ్యవస్థకు ప్రతినిధులుగా భావించి ప్రజలందర్నీ పోషించుకోవలసిన బాధ్యత ఉందనే భావించి నిరుద్యోగ భృతి కల్పించారు సోషలిస్టు దేశాలలో అందరికి ఉద్యోగాలు ఉన్నాయి కనుకనే నిరుద్యోగ భృతి అవసరం లేదు ఈ ప్రభుత్వం గుత్తస్వామ్యపు, పెట్టుబడిదారి ఆర్థిక వ్యవస్థను కలిగి ఉన్నది. ఆ నిరుద్యోగ సమస్యను ఏమాత్రం పరిష్కరించ లేదు ప్రభుత్వం నిరుద్యోగ సమస్య పరిష్కరించడానికి చేయగల ప్రయత్నం చేస్తూనే అంతవరకు నిరుద్యోగ భృతి కల్పించాలి. దానికి డబ్బు ఎక్కడనుంచి వస్తుంది అన్నదానికి మేము మొదటినుంచి సూచిస్తూనే ఉన్నాము. ఆదాయాన్ని బట్టి గ్రేడెడ్ పద్ధతిలో ధనికులమీద పన్నులు వేయండి భూస్వాములదగ్గర, జమీందారులదగ్గర, పెట్టుబడిదారుల దగ్గర ఉన్న డబ్బును బయటికి లాగండి. ప్రభుత్వ ఖర్చులలో పొదుపుచేయండి. అటువంటి వాటితోకూడా డబ్బు సేక రించవచ్చు ప్రభుత్వానికి ఇంకా అనేక ఆర్థిక వనర్లు ఉన్నాయి. ఆ వనరు లన్నీ ఉపయోగించుకుంటే మిగిలిన అభివృద్ధి కార్యక్రమాలు సాగించవచ్చు నిరుద్యోగ సమస్య పరిష్కరించవచ్చు నిరుద్యోగ భృతి ఇవ్వాలంటే అభివృద్ధి కార్యక్రమాలు కుంటుపడతాయనే ఆలోచన అక్కరలేదు ధనికుల దగ్గిరఉన్న డబ్బును బయటికి తీయండి వారి దగ్గరనుంచి డబ్బును రాబట్టండి.

11-50 a m శ్రీ సి హెచ్ పరశురామనాయుడు (పార్వతీపురము) — అధ్యక్షా, మొట్టమొదటిసారిగా శ్రీ సి వి. కె రావుగారు వివాదగ్రస్తముకాని తీర్మానము ప్రవేశపెట్టారు. ఈ 6 సంవత్సరాల కాలములో ఇది చాల శుభ్రమైన పని. మరి ఈ తీర్మానాన్ని అందరూ ఏకగ్రీవంగా అంగీకరించాలి దీని ఆశయంలో ఎవరికి ఎటువంటి అభిప్రాయములు ఉండడానికి అవకాశములేదు ఏదైనా చెబితే ప్రభుత్వము వారు డబ్బు ఏమిచేయము అంటారు ఆ ఒక్క సమాధానము తప్ప మరొక సమాధానము వారి దగ్గర నుంచి రాదు అయితే ఈ సందర్భంలో కొన్ని విషయాలు మనవిచేస్తాను ఇప్పుడు ఎంప్లాయిమెంటు ఎక్స్చేంజిలలో ఉన్న నిరుద్యోగుల సంఖ్య మనకు సరైన క్రైటీరియా కాదు వీటిల్లో ఎవరైనా తమపేర్లు నమోదుచేయించుకోవాలంటే వారు 50 రూపాయల వరకు ఖర్చుచేయాలి అది కూడా లేక చాలామంది ఈ పనిచేయడము లేదు ఇప్పుడు 10 లక్షల మంది నిరుద్యోగులుగా ఉన్నారన్న విషయం చాలా హాస్యాస్పదంగా ఉంది భారతదేశంలో సంవత్సరానికి 10 శాతము జనాభా పెరుగుతున్నారు. 10 శాతము జనాభా పెరిగితే కోటింపావు జనాభా పెరుగుతున్నారు. మరి కోటింపావు అయితే ఆంధ్రప్రదేశ్‌లో కూడా మనము అదే శాతము చూసుకోవాలి. మరి అటువంటప్పుడు ప్రతి సంవత్సరం ఎంతమంది పెరుగుతున్నారు? అన్ని లక్షల మంది 18–21 సంవత్సరాలకు చదువు పూర్తిచేసుకొని ఉద్యోగాలు దొరక్క నిరుద్యోగులుగా చలామణి అవుతున్నారు. మరి ఈ ప్రాబ్లము ఎలాగ శాల్వ్ చేయాలి చేయకపోతే నిరుద్యోగులకు రిలీఫ్ ఇచ్చి ప్రభుత్వం ఒకమార్గం

చూపాలి అప్పుడే మనం పరిపాలనకు అర్హులము అబ్రహాంలింకన్ ఏమన్నాడంటే "you, have no right to tax unless there is representation" So also I say you have no right to be the rulers unless you solve the problem ఒక మనిషి పుట్టాక వనము వాడికి కావలసినవి అన్నీ చేసి, వైద్యసదుపాయాలు చేసి చదువుచెప్పించి చివరకు వాడిని జీవచ్ఛవములాగ తయారుచేస్తున్నాము. వాడు ఆత్మగౌరవంతో మానవుడుగా బ్రతికే హక్కు ఉందా లేదా అని అడుగుతున్నాను మరి రాజ్యాంగంలో ప్రతి పౌరునికి అనేక విధులు ఏర్పాటుచేశారు కాని ఆ విధులన్నీ నిర్వర్తించేలా మాత్రము చూడడం జరగడంలేదు. అది చేయనివాడు శిక్షార్హుడు అటువంటప్పుడు ఇది ఒక జన్మహక్కు అయినప్పుడు జన్మించేవాడికి జీవించే విధంగా ఏర్పాటు చేసేటటువంటి బాధ్యత ప్రభుత్వానికి ఉందని ఒక సిద్ధాంతము ఆ సిద్ధాంతాన్ని అంగీకరించి తీరాలి అది ఎంతవరకు అమలు చేయగలిగాము ? ఎంత వరకు నిలబడగలిగాము అంటే ఏమిలేదు

ఇక ఓల్డ్ ఏజ్ పెంషన్ పెట్టారు-అది 20 రూపాయలు. 4 నెలలనుంచి ఇది అందడములేదని గోల చేస్తున్నారు. అదేవిధముగా ఈ చదువుకున్న నిరుద్యోగులకు నెలకు 50 రూపాయలు అయినా ప్రభుత్వము ఏర్పాటుచేయాలి. వారు తమ జేబు ఖర్చుకుకూడా తల్లిదండ్రులను బాధపెట్టవలసి వస్తుంది. కాబట్టి ప్రభుత్వము తప్పక నిరుద్యోగులకు ఒక భృతిని ఏర్పాటు చేయవలసినదిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. Swaraj is our birth right. So also right to live respectably is our birth right, ఆ రైటును మీరు అంగీకరించకపోతే ఈ రాజ్యాంగము అనర్థమని మనవిచేస్తున్నాను. రాజ్యాంగ సవరణ కూడా ఇందుకు కావాలి కాని రాజ్యాంగ సవరణ చేయలేదా అంటే చేయకపోలేదు. కాబట్టి దీనిని అంగీకరించవలసినదిగా నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఇంక ఉద్యోగాలు ఉన్నవారు-నెలకు 500 రూపాయలు సంపాదిస్తున్నవారు కూడా మేము బ్రతకలేకపోతున్నామని గోలచేస్తున్నారే, అటువంటప్పుడు వివాహాలు అయి సంసారాలు చేస్తున్న ఈ నిరుద్యోగులమాట ఏమిటని ప్రశ్నిస్తూ పరిపాలన చేస్తున్న ప్రభుత్వానికి వీరికి భృతి కల్పించే బాధ్యత తప్పక ఉన్నదని మనవిచేస్తున్నాను. డబ్బులేదని చెబుతూఉంటే ఇప్పుడు ఎంతడబ్బు ఈ కంట్రాక్టర్లపాలు అవడంలేదు. పి డబ్ల్యు. డి. ఇరిగేషను, ఎలక్ట్రిసిటి మొదలైన వర్క్సుక్రింద కనీసము 40 శాతం అయినా తినేస్తున్నారనేది అందరికి తెలిసిన విషయమే. ఇలా జరుగుతున్నదని మనకు తెలుసు. కాని దానిని ఆపు చేసే శక్తి మనకులేదు దానికి కావలసిన సమర్థత మనకిలేదు దీనిని అదుపుచేస్తే ప్రభుత్వానికి ఎంత డబ్బయినా వస్తుందని మనవిచేస్తున్నాను. ఇక ఖర్చు ఎంతపెడుతున్నారంటే ఎస్టాబ్లిష్మెంటుకి, స్టోర్సుకి విపరీతమైన ఖర్చు. ఆ స్టోర్సు సద్వినియోగం చేస్తున్నారా అంటే వాటిమీద అనేకమైన ఆడిట్ రిపోర్టులు, పబ్లిక్ అకౌంట్స్ కమిటి ముందు ఈ రిపోర్టుల గురించి ప్రభుత్వ ఉద్యోగస్తులు చెబుతున్న జవాబులు చూస్తే చాలాబాధ్యతారహితంగా ఉంటాయి అంతులేని దుబారా—ఈ దుబారా తగ్గించడానికి శక్తిఉండి కూడా ప్రభుత్వము యొక్క చేతకాని తనాన్ని నేను ఆమోదించక తప్పదు. ఇది

తగ్గించాలన్న కోర్కె లేక పోలేదు. వారికి ఆకోర్కె ఉంటే ఈ దుబారాను తగ్గించి తమ చేతనతనము చూపించాలి, అలా కానప్పుడు ఈ ప్రభుత్వానికి పరిపాలన చేయడానికి అర్హత లేదని మనవి చేస్తున్నాను. ఇంతకన్నా ముఖ్యమైన సమస్య మరొకటిలేదు. ఈ సమస్య పెరిగిపోతున్నది. ఇప్పుడు కుర్రవాళ్లు పనిలేకుండా వుండడమువల్ల చెడిపోతున్నారు. Idle man's brain is a devil's workshop ఇది అనేక అరాచకాలకు దారితీస్తుంది అనేకమార్గాల పోతోంది. ఇక సినిమా పరిశ్రమ పెంచటానికి ఇదిబాగా పనికివస్తుంది అందువల్ల ఎన్ని తప్పులు జరుగుతున్నాయో అన్నది మనకందరికి తెలిసినవిషయమే. అందుచేత మనీ అనే మాటను సాకు పెట్టకొని ఈ సమస్యను ముట్టకుండా నిర్దాక్షిణ్యంగా వ్యవహరించడం బాధ్యతా రహితంగా వ్యవహరించడం మంచిది కాదని నేను మనవిచేస్తున్నాను మరొక విషయము. మనము ఇంజనీరింగు ఎడ్యుకేషను ఇస్తున్నాము. ఎన్నో ఇంజనీరింగు కాలేజీలు ఉన్నాయి, మరి ఎలక్ట్రికల్ ఇంజనీరింగు కాలేజీల నుంచి వచ్చినవారు, ఐ. టి. ఐ. చదివినవారు, ఇంకా అనేక మంది లక్షలకొద్ది ఉన్నవారు వారి స్కిల్సును మనము ఉపయోగించుకోకుండా, వాటిని ధనముగా మార్చుకోలేకుండా ఉన్నాము మార్చుకోవడానికి ప్రయత్నం జరగాలి, అటువంటి కాంక్రీటు ఆలోచనలు కావాలి ఇవి అన్ని చేయలేనినాడు మనకుపదవులు ఎందుకు ? పరిపాలన ఎందుకు ? ఎంతో కష్టపడి 10, 15 సంవత్సరాలు వీరిని తల్లిదండ్రులు చదివించారే, విద్యావంతులుగా చేశారే? స్కిల్డు మాన్‌గా తయారుచేశారే అయితే వీరిమీద పెట్టిన డబ్బు అంతా, ఆ నేషనల్ వెల్త్, వృధాకావలసినదేనా ? అటువంటప్పుడు పరిపాలన చేసే అర్హత ప్రభుత్వానికిలేదని నేను మనవిచేయుచున్నాను శ్రీ అంజయ్యగారు గాని ఈ ప్రాబ్లమ్స్ టేకిల్ చేసినప్పుడు ఆయనను పరిపాలనచేయమని నేను చెపుతున్నాను. కాలగతిలో ఏమి ఉందో చెప్పలేరు. త్వరలో కాలమే నిర్ణయిస్తుందని మనవిచేస్తున్నాను 'శ్రీ సి. వి. కె రావుగారు తీసుకువచ్చినటువంటి యీ తీర్మానము జరిగిన ఐదు సంవత్సరాలలోను రాలేదని యీ తీర్మానాన్ని అందరూ తప్పక ఏకగ్రీవంగా అంగీకరించవలసినదిగా కోరుతున్నాను.

12-00 noon మనకు స్వతంత్రం వచ్చిన పిమ్మట పండిట్ నెహ్రూ నాయకత్వంలో కాంగ్రెసు ప్రభుత్వాలు పెద్దతరహా పరిశ్రమలను అభివృద్ధిపరచాయి ఎంతసేపూ అటువైపే దృష్టి వెళ్లిందికాని నిరుద్యోగ సమస్యను పరిష్కరించే పరిశ్రమల విషయమై ఆలోచన చేయలేదు వెయ్యికోట్ల రూపాయల మదుపుతో పరిశ్రమ పెడితే ఐదువేల మందికి ఉద్యోగం దొరకడం కష్టం

(మిస్టర్ స్పీకర్ అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

నిరుద్యోగ సమస్య పరిష్కారము చేయడం పెద్ద పరిశ్రమల వల్ల కాదు పంజాబులో ఏ విధంగా చేసారో పరిశీలన చేయండి, జపానులో ఏ విధంగా జరిగిందో చూడండి అవసరమైతే మనవారిని పంజాబు, జపాను పంపి అక్కడ చిన్న పరిశ్రమల ద్వారా ఏ విధంగా మనుష్యులందరికి పనిదొరికేటట్లు జరిగిందో. ఏ విధంగా సెల్ఫ్ రిలయంట్‌గా బ్రతికే విధానం ఏర్పడిందో పరీక్ష చేయించాలి.

మనం చాలాకాలంగా ఉపన్యాసములకు అలవాటుపడిపోయాం ప్లాటుఫారం మీద నిలబడితే రెండేసి గంటలు తప్ప తక్కువ కాలం మాట్లాడరు. అది అలవాటై పోయింది మాటలు తగ్గించి కాంక్రీట్ థింకింగ్ లోనికి దిగి అవసరమైన చిన్న తరహా పరిశ్రమల గురించి ఆలోచించవలసి ఉంది టొమాటోలు ఉపద్రవంగా పండుతాయి వర్షాకాలంలో విత్తనం వేస్తే చాలు, తెంపులేని పంట– దానిని నిలవచేసుకునే మార్గం ఏమిటి? ఎగుమతి చేసేమార్గం ఏమిటి? ఫుడ్ ప్రాజెక్ట్సు క్రింద మార్చే మార్గం ఏమిటి? పరిశ్రమల శాఖ వారిని 20 సంవత్సరాలుగా నేను అడుగుతున్నాను. ఎవరూ చెప్పలేరు. డైరెక్టరు, డిప్యూటీ డైరెక్టరు, టెక్నికల్ మేనేజరు ఇంకా ఎంతోమంది బలగం ఉన్నారు. ఎవరికి కాంక్రీట్ థింకింగ్ లేదు జొన్న వేయండి దేశానికి కావలసిన మొత్తం పండుతుంది జొన్నపంటను ఉపయోగించే మార్గం ఆలోచించారా? రాయలసీమలో రొట్టెలు మాదిరి చేసుకుని తినాలంటే అందరూ తినకపోవచ్చును దానిని సక్రమంగా ఉపయోగించుకునే మార్గం పెడితే ఎన్నో పరిశ్రమలు వస్తాయి సెల్ఫ్ ఎంప్లాయిమెంటు స్కీములు కావాలంటే ఏవో ఐదారు స్కీములు చెబుతారు బాంకుల వద్దకు వెళ్ళాలి వాళ్లు డబ్బు ఇవ్వరు కాళ్లు అరిగేట్లు తిరగాలి ఆటోమేటిక్ గా కూర్చుంటాడు మేము ఇచ్చిన డబ్బే తిరిగి రాలేదంటారు అటువంటి స్కీములు తయారుచేసాం అంటారు శ్రద్ధగా కాంక్రీట్ గా డిటైల్డుగా పరిశీలన చేసి నిరుద్యోగం అవేది పరిష్కారం చేసే మార్గాలు ఆలోచించాలని కోరుతున్నాను పౌల్ట్రి ఉన్నది హైదరాబాదు నుంచి బొంబాయి ఎగుమతి చేస్తున్నారు లక్షల గ్రుడ్లు కాని 40 పైసల ఖరీదు తగ్గదు ప్రతిఒక్కరికి గ్రుడ్లు కావాలి. ఆరోగ్యానికి అవసరం. వైద్యులు ప్రిస్క్రైబ్ చేస్తూంటారు ఎంతైనా ప్రొడ్యూస్ చేయడానికి అవకాశం ఉంది. ఇంకా వెయ్యిరెట్లు ప్రొడ్యూస్ చేయవచ్చు. దీనితో నిరుద్యోగ సమస్య పరిష్కారం చేయడానికి అవకాశం ఉంది. ఎంతసేపూ అధికారం, పదవి హోదా ఇవే తప్ప ఇంకేమీ కాంక్రీట్ గా కనబడదు. నారాయణస్వామిగారి ఉపన్యాసం వింటే పరిశ్రమల వర్షం కురిసిపోతుంది. ఉపన్యాసమే తప్ప జరుగుతున్నదేమీ ఉండదు. ఈ తీర్మానాన్ని అందరం ఏకగ్రీవంగా ఆమోదించి అమలు చేసే మార్గం అంజయ్యగారు చెప్పాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను

శ్రీ ఎన్. వెంకటరత్నం —అధ్యక్షా, మిత్రులు సి. వి. కె. రావు గారు చక్కటి తీర్మానాన్ని ప్రవేశపెట్టారు దానిని వ్యతిరేకించడమంటే మంచి పనిని వ్యతిరేకించడం. సోషలిజం కోరే పెద్ద మనిషి ప్రవేశపెట్టిన తీర్మానాన్ని వ్యతిరేకించడం దీనిని ఒప్పుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను ఎట్లా వీరందరికి ప్రొవైడ్ చేయాలని ప్రభుత్వానికి డబ్బు లేదని మంత్రిగారు చెప్పవచ్చును. ఆ మాట అనడం మన ప్రభుత్వానికే కాదు, ఏ ప్రభుత్వానికైనా సిగ్గుచేటు అనడంలో ఎవరి మనస్సు కష్టపెట్టాలని కాదు. అది ప్రభుత్వ బాధ్యత. ప్రభుత్వం సంఘాన్ని రిప్రజెంట్ చేస్తుంది. సంఘాన్ని పోషించవలసిన బాధ్యత ప్రభుత్వానికి ఉంది. ఫండమెంటల్ ఆఫ్ సోషలిజం, ప్రిమిటివ్ కమ్యూనిజం లోనికి నేను పోవడంలేదు. సంఘంయొక్క శక్తికి మించిన సంపద మరొకటి లేదు. ఏ వస్తువు విలువ ఐనా

అందులోని సంఘ శక్తి విలువ అవుతుంది అంతకంటె విలువ ఏమీ లేదు యీ సంఘ శక్తిని సంపదగా మార్చుకోడం ప్రభుత్వం వారి విద్యుక్త ధర్మం లక్షల మంది పని లేకుండా ఉన్నారంటే ప్రభుత్వ తప్పిదం అవుతుంది వారి శక్తిని ఉపయోగించుకోవలసిన బాధ్యత ఉంది ఏ స్కీమునైనా పెట్టండి యిందులో ప్రభుత్వం ఫెయిలైంది సంఘంలో డబ్బుకు సంపదకు కొరత లేదు శరీరంలో మురికి రక్తం పేరుకొని వ్రణంగా ఎట్లా అవుతుందో డబ్బు అంతా ఒక చోట నిలవ కావడమే సంఘంలో చీడ పురుగు పట్టినట్లు కాంగ్రెసు ప్రభుత్వం వారు వాంఛూ కమిటీని వేసి పది సంవత్సరాలైనది అనుకుంటాను వారు దర్యాప్తు చేసి లెక్కలోనికి రాని డబ్బు ఐదు వేల కోట్లు రూపాయిలు ఉందని చెప్పారు- యీనాడు అది పది వేల కోట్ల రూపాయిలు కావచ్చు. ఈ డబ్బును బైటకు తీయాలి మనది సోషలిస్టు ప్రభుత్వం సమసమాజ నిర్మాణానికి ప్రతిజ్ఞ పట్టిన ప్రభుత్వం కదా, ఇన్ని తేడాలు ఎందుకు? ఆ డబ్బు బైటకు తెస్తే ప్రభుత్వానికి చాలా డబ్బు వస్తుంది ఆ డబ్బు బైటకు తెచ్చే మార్గాలు ఏమిటి? చెయ్యి, కాలు కదపలేని వారు, ఏమీ తెలియని వారు కొన్ని లక్షలకు అధిపతులు అవుతున్నారు. మంత్రులు అవుతున్నారు. ఇది సోషలిజం ఎట్లా అవుతుంది. సంఘంలో విలువలు మారాలి. డబ్బున్న వాడు సంఘానికి పెద్ద నీతి లేకపోయినా, విజ్ఞానం లేకపోయినా, సంస్కారం లేకపోయినా ఈ రకమైన విలువలు మారాలి పరిశ్రమలు తీసుకోండి, ఎన్నో పెడుతున్నాం అంటున్నారు. పెరిగినదంతా ఎక్కడకు పోతున్నది? పెరిగిన సంపద సంఘ పరమైనప్పుడే అది సంఘానికి పెరుగుదల అవుతుంది పరిశ్రమ పెరుగుతుంది ఆ సంపద ఎవరి చేతులలోనికే పోతుంది భారత దేశంలోని 20-25 హౌసెస్ లోనికి పోతుంది వారి చేతులలోనికి

12-10 p m పోకూడదు. సంఘ పరమైనప్పుడు సంఘానికి విలువ పెరిగినట్లు అవుతుంది. అటువంటి హౌసెస్‌లో ఒకరైన బిర్లాకో దాల్మియాకో స్వతంత్రం వచ్చిన నాడు 30 కోట్ల రూపాయిల సంపద ఉంటే పండిట్ నెహ్రూ గారు చనిపోయి ఇందిరా గాంధీ వచ్చిననాటికి 60 కోట్లు ఐనది ఆదే ఈ నాడు 300 కోట్లకు పెరిగిందని అనుకుంటున్నాం 30 కోట్ల నుంచి 300 కోట్లకు పెరిగిన సంపద ఒకే కుటుంబంలో నిలిచిపోయిందన్నమాట. ప్రజలకు చెందడం లేదు, ప్రజలకే చెందిననాడు ఈ దుస్థితి రాదు అప్పుడే వీరందరికి ఉద్యోగాలు వస్తాయి ప్రాఫిట్ అంటే శ్రమించి వస్తువుగా మార్చుకున్న దానికయే విలువ ఒక వస్తువు క్రియేట్ చేయడానికి ఎన్ని గంటలు పని చేస్తామో వాటి విలువ లెక్క వేస్తే అది వస్తువు విలువ అవుతుంది మధ్యలో దళారీలు, మధ్యవర్తులు, బిజినెస్ మెన్, కమిషన్ ఏజెంట్లు అందరికి సంబంధించి లెక్కలు వేస్తే రూ 100 వస్తువు కన్‌స్యూమర్ వద్దకు వచ్చేసరికి రూ 1000-1500 లు అవుతుంది ఉదాహరణకు మినీ ఫ్రిజ్ ఆల్విన్స్ వారు తయారు చేసారు అందరికి అందుబాటులో ఉండేట్లు తయారు చేసాం అన్నారు. సంజయ గాంధీగారి చేత ఓపెన్ చేయించారు దాని విలువ రూ. 2,200 లు. తయారైనప్పుడు దాని వాల్యూ రూ 800 లైతే కన్‌స్యూమర్‌కు ఇచ్చే వాల్యూ రూ 2,200 లు ప్లస్ టాక్సెస్ ఇందులో ఉన్న తేడా మొత్తం అంతా కార్మికులకు పోవడం లేదు. ఎక్స్చేంజిలలో రిజిస్టర్ చేసుకున్న

వారు ఇదివరకు పదు లక్షలుంటే ఇప్పుడు పది లక్షలు అసలు చేసుకోని వారు అనేక లక్షలుంటారు. వారి శక్తి వేస్టు అవుతున్నది. బ్రిటీషు వారి కాలంలో దేశాన్ని కొల్లగొట్టి తీసుకుపోయింది తీసుకుపోగా దేశం మీద ఖర్చు చేసేడబ్బుతో మన దేశాన్ని పరిపాలన చేసేవారు ఆ నాడు కరువు కాటకాలు వచ్చాయి. దరిద్రం ఉంది. ఇంత దౌర్భాగ్యం లేద ఈ నాడు సంఘాన్ని పోషించవలసిన బాధ్యత కలిగిన ప్రభుత్వం మేము పోషించలేము. ఫామిలీ ప్లానింగు పెడుతున్నాం, పిల్లలను కనవద్దంటున్నారు ఇంతకంటె తప్పుడు దారిని పోయే ప్రభుత్వం ఎక్కడా ఉండదు ఆ మాట బ్రిటిషు వాడు కూడా చెప్పలేదు యీ దేశం నుంచి డబ్బు తీసుకుపోతున్నాం, కాని జనాభా పెరిగితే పోషించలేమని అనలేదు మన ప్రభుత్వమే ఆమాట అంటోంది. ఇది ఏ దేశంలోను లేదు దేశ సంపదను, ప్రజల శక్తిని ఏ విధంగా సద్వినియోగం చేయుతుంటారనే దానికి ఒక ఉదాహరణ చెబుతాను 10–15 సంవత్సరాల క్రితం చైనాలో నాలుగైదు సంవత్సరాల కాలం పట్టే పెద్ద ఆనకట్టను ప్రజల శక్తిని సమీకరించి 27 రోజుల లోపల కట్టినట్లు విన్నాం. ప్రజల శక్తిని వినియోగించుకునే పద్ధతి అది. అది నిజమైన సోషలిస్టు దేశాలలో జరుగుతుంది కేపిటలిస్టు దేశాలలో కూడా కొన్ని చోట్ల జరుగుతుంది. చైనా, మన దేశం ఎకానమీ ఒకరకంగా ఉండేవి ప్రజలు ఎక్కువ, అవసరాలు ఎక్కువ. మనకు స్వతంత్రము వచ్చిన తరువాత విముక్తమైనది చైనా. అది యీ నాడు మనకంటె ఎంతో ముందుగా వుంది. మన ఆలోచనలు తప్పుగా ఉన్నాయి. చెప్పే మాటకు చేసేదానికి సామీప్యం లేదు. చెప్పేది సోషలిజం, క్రియలో కాపిటలిజం. పేదలకోసం సోషలిజం అంటున్నాము. నిజమైన సోషలిస్టు థింకింగ్ మనకులేదు. అటువంటి థింకింగ్ ఉన్న వారందరూ కాంగ్రెసు నుంచి బైటకు వెళ్ళిపోతున్నారు. సోషలిస్టు సిద్ధాంతాలు నిజంగా అమలుచేసే ప్రభుత్వం మనకు రావాలి. అటువంటి ప్రభుత్వం యీ నాడు లేదు. సిద్ధాంత పరంగానైనా ఒప్పుకుంటే చాలా మంచిది. సిద్ధాంత పరంగా ఒప్పుకుని, ఏదైనా డెడ్ లైన్ పెట్టి–ప్రభుత్వంవుంటే అనుకోండి, వుండదని సి.వి.కె. రావుగారు చెప్పారు ఆయన చెప్పినవి నిజం అవుతూంటాయి— ఏ రెండు మూడు సంవత్సరాలలోనో చేస్తామని హామీ మాకు యిస్తే చాలా బాగా వుంటుంది అంజయ్యగారికి తెలుసు. ఇప్పుడే ఫీల్డ్ లో నుంచి వచ్చాం. కొన్ని లక్షల డబ్బు నీరు మాదిరి ప్రవహించింది. మా గుంటూరులో 40–50 లక్షలు ప్రవహించింది. సంఘంలో డబ్బు లేకపోతే యింత డబ్బు ఎక్కడనుంచి వస్తుంది? నిగూఢంగా డబ్బు వుందన్న మాట. కరప్టు ఆఫీసరు నాలుగైదు నెలల్లో నాలుగైదు లక్షలు సంపాదిస్తున్నాడంటే రాజకీయవేత్త ఐతే ఒకటిన్నర కోట్లకు ఆసామి అవుతున్నాడంటే ఎక్కడనుంచి వస్తున్నది డబ్బు? కన్సర్వేషన్ ఆఫ్ మాస్ మాదిరే కన్సర్వేషన్ ఆఫ్ ప్రాపర్టీ, మనీ యిది. ప్రభుత్వం టాప్ చేయవలసిన మనీ యిది. అన్ ఎకౌంటెడ్ మనీ యిది, శ్రమ శక్తి లేకుండా సంపాదించే వారినుండి టాప్ చేయవలసివుంది కష్టపడి డాక్టరు చదువు చదివి మంచి డాక్టరు అనిపించుకున్న వాడు పది సంవత్సరాలలో నాలుగైదు లక్షలు సంపాదిస్తున్నాడు. డాక్టరు చదువుతున్నాడంటే సంఘం చదివిస్తుందన్న

మాట దానివిలువ సంఘానికి ఉపయోగించుకోవాలి. సంఘానికి ఉపయోగించి తనకు ఎంత కావాలో అంతే తీసుకోవాలి అంతకంటే ఎక్కువ తీసుకోడం సోషలిజం ధర్మంకాదు సంఘానికి అతనిశక్తి ఉపయోగపడాలి. ఈ ధర్మాన్ని సోషలిస్టు రాజ్యాలలో అమలు చేస్తున్నారు రష్యాలో అక్కడవుండే ప్రిమియరు కంటె ఎక్కువగా డబ్బు డ్రా చేసే సైంటిస్టులు వర్కర్లు ఉన్నారు ఇది ఎక్స్ప్లాయిటెడ్ సొసైటీ. నాకు తెలివివుంది కనుక అధికారంవుంది కనుక సంఘాన్ని ఎక్స్ప్లాయిట్ చేయవచ్చును ఇటువంటి సంఘాన్ని పోషించడానికి రాజకీయ ప్రయత్నం యిస్తున్నాం. ఈ అన్యాయం జరిగిన రోజున యిది జరుగదు మనని చూపి పాశ్చాత్య దేశాలలో నవ్వుతున్నారు, మన దేశంలో ఇంజనీర్ల అవసరం చాలావుంది మనం యెన్నో రకాల ప్రాజెక్టులు కట్టవలసివుంది చిన్నరకం ప్రాజెక్టులు, మధ్యరకం ప్రాజెక్టులు యెన్నో కట్టవలసివుంది ఇన్ని ప్రాజెక్టులు కట్టుకునే అవసరంవున్న దేశంలో యింజనీర్స్‌కి ఉద్యోగాలు లేవు. వారు బజార్లంట తిరుగుతున్నారు అంటే అది చాల హాస్యాస్పదం అయిన విషయము. అట్లాగే యీ నాడు మనకు 10 వేల మందికో 20 వేల మందికో ఒక డాక్టరు చొప్పున ఉన్నాడు. మరి డాక్టర్లు అవసరం యింతగా ఉన్న దేశంలో డాక్టర్లకు ఉద్యోగాలు లేకుండా ఉన్నారు వాళ్ళను మనం ఉపయోగించుకోలేక పోతున్నాము. ఏ సెక్టరులో చూసినా అట్లాగే వుంది ఇండస్ట్రీస్ సెక్టరులో కూడా యిట్లాగే వుంది టెక్నికల్‌గా తయారయిన వాడికి ఈ నాడు ఉద్యోగం లేకుండా వాళ్ళ శక్తిని మనం ఉపయోగించుకోలేకుండా ఉన్నాము. ఇది మన దేశంలో ఉన్నటువంటి సిస్టంలో ఉన్నటువంటి దౌర్భాగ్యము. సోషలిస్టు విధానాలు అనుసరిస్తున్నామని అది అని యిది అని మనం కాగితాలమీద, మాటలలోనూ చూపిస్తున్నాము అట్లాకాకుండా నిజమైన సోషలిస్టు యీనాడు మనకు నాయకుడు కావాలి అప్పుడే యిది అవుతుంది లేకపోతే కాదు తతిమ్మా మాటలు ఎట్లాఉన్నా యీ మాటలు అయినా కనీసం సిద్ధాంతపరంగా అయినా ఒప్పుకున్నట్లయిమ నేను చాల సంతోషిస్తాను

12-20 p m

శ్రీ పి సన్యాసిరావు —అధ్యక్షా, చాలా విషయాలు నా ముందు మాట్లాడిన గౌరవ సభ్యులు చెప్పడం జరిగింది అసలు భారత దేశానికి స్వాతంత్రం వచ్చినతరువాత 30, 31 సంవత్సరాలు కాంగ్రెస్ పరిపాలన జరిగిన తరువాత కూడా నిరుద్యోగ సమస్య రోజురోజుకు విపరీతం అయిపోతోంది అంటే దానికి కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలే కారణమని మనకు అనుభవములో తేలిపోయింది. ఈ పరిస్థితిని మార్చడానికి ఏమి చేయాలి? ఏ రకముగా యీ నిరుద్యోగ సమస్య ఉద్భవిస్తున్నది, రోజురోజుకి పెరిగిపోతున్నది అనేది మనం జాగ్రత్తగా ఇప్పటికైనా పరిష్కరించకపోతే, అసలు దేశం, దేశంలో ఉన్న ప్రజానీకం అధికారంలోవున్న ప్రభుత్వాన్ని క్షమించదు అని కూడా ప్రత్యేకంగా చెబుతున్నాను. మన భారత దేశం ఒక ప్రక్క పెట్టుబడిదారీ విధానంతోనూ, గ్రామాలలో వున్న భూస్వామి వర్గంతోను, యీ రెండు సమస్యలే భారత దేశానికి నిరుద్యోగ సమస్యను తీసుకువచ్చి దేశాన్ని పీడించే శక్తులుగా ఉన్నాయి ఈశక్తులను నిర్మూలించడానికి

ఈ ప్రభుత్వం సరి అయిన చర్య తీసుకోకపోవడం టాటా, బిర్లా, డాల్మియా లాంటి పెద్ద మనుషులకు అనేక రకాల సహాయాలు చేయడానికి ప్రయత్నించడం, రెండవ ప్రక్క భూస్వామ్య వర్గాన్ని ఏదో రూపాన్ని గ్రామా గ్రామాలలో ఉండడానికి ప్రోత్సహించడం ఈ రెండింటి ఫలితంగానే కాంగ్రెస్ సంక్షోభంలో పడ్డది. దేశం సంక్షోభంలో పడ్డది. నిరుద్యోగ సమస్య ఎట్లా ఉన్నది నేను చెబుతాను. మా గ్రామ ప్రక్కన శ్రీహరిపురం అనే ఒక గ్రామం ఉంది. ఆ గ్రామంలో ఒక విద్యార్థి బి.ఎస్‌సి. పాస్ అయ్యాడు. రెండు సంవత్సరాల నుంచి పనికోసం అంజయ్యగారి ఎంప్లాయిమెంటు ఎక్స్చేంజీ వెంట తిరిగాడు. నాతోటి ఎమ్.ఎల్.ఏ.ను అడిగాడు. మీరు ఎక్కడైనా నాకు బ్రతుకు తెరువు చూపించండి కనీసం ఒకపూట అయినా తిని ఈ దేశంలో బ్రతకడానికి ప్రయత్నం చేస్తాను అని బ్రతిమాలాడు. ఎమ్.ఎల్.ఏ.కి ఉన్న అధికారం ఏమిటి? ఎమ్.ఎల్.ఏ. ఏమి చేయగలడు. నా చేతిలో ఏమి ఉంది అన్నాను. నేను ఏమీ చేయలేకపోయాను. అతను ఎంతోమంది పెద్దల దగ్గరకు తిరిగి తిరిగి ఆఖరుకి ఒకరోజున 25 నిద్రమాత్రలు ఒకేసారి తినవలసిన పరిస్థితి ఏర్పడింది. ప్రక్కఇంటివాళ్ళు లేపినా లేవకపోతే తలుపు తెరిచి ఆ కుర్రవాడిని కింగ్ జార్జి హాస్పిటల్‌కి పంపించితే అతను చివరకు ప్రాణాలతో రక్షింపబడ్డాడు. ఇట్లా చదువుకున్నా సరే. ఈ దేశం నాది. ఈ దేశంకోసం పని చేస్తాను అని చెప్పినా ఎంప్లాయిమెంటు ఎక్స్చేంజి ఆఫీసుకు వెడితే నో జాబ్, నో జాబ్ అని చెప్పే ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజి it is not an employment exchange at all, It is an unemployment Exchange అనేది అంజయ్యగారిని గుర్తించమని మనవి చేస్తున్నాను. మరొక ఉదాహరణ కూడా ఇస్తాను. 8వ క్లాసు చదువుకున్న ఒక అమ్మాయి యూనియను కార్బైడ్‌లో పని ఇప్పించండి చేపలు పోలుసు తీసిఅయినా సరే నేను ఆ యిచ్చే అయిదు రూపాయలతోటి అనే పరిస్థితి ఏర్పడితే మా లాంటివాళ్ళం ఆ బాధలు చూడలేక ఆ యూనియన్ మేనేజరుకి రికమెండు చేస్తే కమ్యూనిస్టు రికమెండు చేశాడు కాబట్టి పని ఇవ్వరు. ఇది భారతదేశం. ఈనాడు నేను అంజయ్యగారినే కాకుండా మొత్తం ప్రభుత్వాన్ని అడిగేది ఏమిటంటే అసలు ఈ సమస్యను పరిష్కరించే పద్ధతి ఏమిటి? అంజయ గారు సోవియట్ రష్యా వెళ్ళారు. అక్కడ 15 రోజులు తిరిగారు. అంజయ్యగారూ అక్కడ మీరు ఒక నిరుద్యోగిని చూడగలిగారా? లేదు. ఆరోజున మీరు సంతోషించారు. కార్మికశాఖా మంత్రిగా కార్మిక సంఘంలో పనిచేస్తూ, కార్మికుల శ్రేయస్సుకోసం పనిచేసే ఇలాంటి ప్రభుత్వం ప్రపంచంలో ఉన్నట్లయితే కార్మిక వర్గం ముందుకు పోవడానికి ఎంతో అవకాశం ఉంటుందని అంటూ మీరు ఎంతో సంతోషించారు. అధ్యక్షా, నేను తూర్పు జర్మనీ వెళ్ళాను. మేము కమ్యూనిస్టులము 7 మంది ఉన్నాము. 9 మంది కాంగ్రెసు నాయకులు. మా దగ్గర రెండేసి పెట్టెలు ఉన్నాయి. అక్కడ ఎయిర్ పోర్టుకి వెళ్ళాక ఉవ్ వాంటే కూలీ అని ఈస్ట్ జర్మనీ ప్రతినిధిని అడిగాము. దానికి అతను ప్లీజ్ ఎక్స్‌క్యూజ్ మి, నో కూలీ హియర్ అని వెంటనే సమాధానం చెప్పాడు. మాలో ఎంపీలు ఉన్నారు, ఎక్స్ మినిస్టర్లు ఉన్నారు. ఏమిటిది కూలీ లేకపోతే ఎవరు మోస్తాడు అంటే మా దేశంలో ఎవరూ కూడా ఒకడి బట్ట, ఒకరి తట్ట, ఒకరి బుట్ట

మోయవలసిన పని లేదు మీకు కావాలంటే మేము సహాయపడతాము అంతే తప్ప ఇక్కడ కూలికి ఎవరూ రారు అని చెప్పారు, అక్కడే మేము మొదటి గుణపాఠము నేర్చుకున్నాము తరువాత వెళ్ళాము వాళ్లు మాకు కొన్ని ప్రాంతాలు ప్రోగ్రామ్ ఇచ్చారు మేము కొంతమంది కాంగ్రెస్ మిత్రులు కలిసి వాళ్లు ఇచ్చిన ప్రోగ్రామ్ వదిలిపెట్టి కొంత బాచ్‌ని వారితో పంపించి మేము కొన్ని ప్రాంతాలు తిరగడం మొదలుపెట్టాం. ఎక్కడా కూడా గ్రుడ్డివాడు అడుక్కుంటూండే వాడున్నాడేమో అని చూశాము ఎక్కడైనా చిరుగుబట్టలు కట్టుకొని అడుక్కునేవాడు దొరుకుతాడేమోనని చూశాము. ఎక్కడా కూడా ఒక్కరూ దొరుకలేదు అప్పుడు మేము ఇదేదో గమ్మత్తుగా ఉంది, అసలు ఇదేదో గమ్మత్తుగా ఉంది, అసలు ఈ దేశంలో సంగతి ఏమిటి, ఒకవేళ అడుక్కునే వాళ్ళందరిని యీ ప్రభుత్వం ఎక్కడైనా కాంపులలో పెట్టి అడుక్కోకుండా చేస్తున్నారా అనికూడా అనుమానం వచ్చి మా ప్రతినిధివర్గం గవర్నమెంటు తాలూకు మనుషులను అడిగాము. వాళ్ళు మీరు ఎక్కడికి కావాలంటే అక్కడికి తీసుకు వెడతాము రండి ఎక్కడా లేరు అని అన్నారు. మరి ఆ దేశంలో అధికారంలోకి వచ్చిన కార్మిక వర్గం — అంజయ్యగారు గుర్తించవలసినది ఏమిటంటే — ఆదేశంలో అధికారంలోకి వచ్చిన కార్మికవర్గం మొట్టమొదట పెట్టుబడిదారీ వర్గాన్ని నిర్మూలించింది రెండో ప్రక్క భూస్వామ్యవర్గానికి స్వస్తి చెప్పింది. వారి కన్సిట్యూషన్ ఆర్టికల్ 64లో ఉన్నది ఏమిటంటే దేశంలో పుట్టిన తరువాత చచ్చినంతవరకు ప్రతి పౌరునికి విద్యా ఆరోగ్యం, పోషించవలసిన బాధ్యత, ముసలితనం వస్తే ఆయనకు పెన్షన్ ఇవ్వవలసిన బాధ్యత చచ్చిపోయేవరకు కూడా ఆ ప్రభుత్వానిదే అని మన ప్రభుత్వంలోనూ, అంజయ్యగారూ, మీకు చూస్తూనే ఉంటారు రోజూ వచ్చేప్పుడు బాధ పడుతూనే ఉంటారు అమ్మా ఆకలేస్తుందమ్మా పట్టెడన్నం అమ్మా లేదు బాబు నిండుకుంది బాబు అనే దేశంలో ఇంకా ఉన్నాం అంటే మనం సిగ్గుపడాలి గాంధీ మహాత్ముడు నెహ్రూ అన్నారు. మా భగత్‌సింగు, సుఖదేవ్, రాజగురు లాంటి పెద్దమనుషులు ఉరికంబాలకు ఎక్కి, నా దేశానికి స్వాతంత్ర్యం వచ్చేవరకు నా ప్రాణం పోయినాసరే మిగిలిన జన్మం నా ప్రజలయొక్క దారిద్ర్యాన్ని నిర్మూలిస్తారు బ్రిటిష్ సామ్రాజ్యవాదాన్ని బయటకు నెట్టి భారతదేశపు ప్రజలకు ఆకలి మంటలు లేకుండా చేస్తారు అని ఆరోజున అన్నారు ఈ రోజున మన కర్తవ్యాన్ని మనం 30 సంవత్సరాలు అయినాసరే నెరవేర్చలేకపోయినామంటే మనం అనుసరించిన విధానాలే కారణం. ఉన్నవారు మరింత ఉన్నవారు అవుతున్నారు లేనివారు లేకుండా పోయె పరిస్థితి వస్తోంది. ఈ దౌర్భాగ్య పరిస్థితి నుంచి దేశాన్ని కాపాడలేకపోతున్నాము ఇవే ప్రత్యేక తెలంగాణా ఉద్యమానికి ప్రధాన కారణాలు ఈ నిరుద్యోగ సమస్యను పరిష్కరించలేకపోవడమే ప్రత్యేక ఆంధ్ర ఉద్యమానికి చేయూత నిచ్చింది ఈ నిరుద్యోగులే

స్వాతంత్ర్యము వచ్చి ఇన్ని సంవత్సరములు అయినా కనీసం ఒక పూట తిండి కూడ దొరకడంలేదు ఈ సమస్యపైన వివిధ పార్టీలు యిచ్చిన వాగ్దానాలు తీసుకొని జనం పటు పోతున్నారో ఆలోచించండి భారతదేశపు జనాభాయొక్క పూర్తిశక్తిని ఉపయోగించుకొన్న ప్రభుత్వమే యెప్పుడయినా

సజీవంగా వుండే అవకాశం ఉంటుంది. నిరుద్యోగం లేకుండా చేసే ప్రభుత్వము, అడుక్కోకుండా బ్రతికే పరిస్థితులను కల్పించే ప్రభుత్వమును స్థాపించుకొనే పరిస్థితులను కల్పిస్తున్నారు నిరుద్యోగ సమస్యా పరిష్కారానికి 2, 3 మార్గాలు ఉన్నాయి ఏదో 100 రూపాయలు తాత్కాలికంగా నిరుద్యోగ భృతి ఇవ్వడం మంచిదే వందల కోట్ల రూపాయలు భారతదేశ నుండి విదేశాలకు తరలించుకొనిపోయే విదేశీ ఎంటర్ ప్రైజెస్‌ని స్వాధీనం చేసుకొని మన దేశంలో పరిశ్రమలు పెంపొందించుకొనేటట్లుగా ప్రయత్నం చేయాలి మన దేశంలో వున్న సంపదను ఉపయోగించుకోవడానికి అనేక పరిశ్రమలను పెట్టడానికి చర్య తీసుకోవాలి భూస్వామ్య వర్గాల ప్రాతినిధ్యాన్ని నిర్మూలించాలి మొన్నటి ఎన్నికలు ఒక గుణపాఠమును నేర్పాయి. 10 సంవత్సరములలో నిరుద్యోగ సమస్యను పరిష్కరిస్తాం అని ప్రధాన మంత్రి దేశాయి గారు అన్నారు కమ్యూనిస్టు పార్టీ తరపున మేము ఈ సూచనను అంగీకరిస్తున్నాను ఇక్కడ ప్రధాన మంత్రిగారు రెండు విషయాలను గుర్తించుకోవాలి : భారతదేశంలోని విదేశీ పెట్టుబడిదారుల పరిశ్రమల విషయంలో కేంద్ర ప్రభుత్వ విధానం ఏమిటి? భారత దేశంలో వున్న బిర్లా, టాటాల విషయంలో ఏమి చేస్తారు? భూస్వామ్య వర్గాలు గ్రామాలలోని రైతులను దోపిడీ చేస్తున్నప్పుడు మీ విధానం ఎట్లా వుంటుంది? అనేది చెప్పాలి 10 సంవత్సరములలో నిరుద్యోగ సమస్యను పరిష్కరిస్తాము 12-30 p.m. అన్నారు. వేచి చూద్దాము అడుక్కోవడానికి వీలులేకుండా లేదా, ఎల్లుండో ఈ ప్రభుత్వం బిల్లు తీసుకురాబోతున్నది చదువుకొన్నవారే కాదు నిరుద్యోగులుగా వున్నది ఈ రోజున పిక్ పాకెటింగ్ కారణం ఏమిటి? బి ఏ పాస్ అయినవారు కూడ రిక్షా లాగడానికి కారణం ఏమిటి ? నేను మరొక విషయం చెబుతున్నందుకు నన్ను మీరు క్షమించాలి. ఈనాడు ఈ నిరుద్యోగ సమస్య ఎన్ని చెడు రూపాలు తీసుకొంటున్నది మీకు కూడ తెలుసు అనుకొంటాను. చదువుకొన్న స్త్రీలు కూడ పనులు లేక ఆకలి మంటలతో వుండి ఇది ఒక్కటే వారి ప్రాణాలను కాపాడుకొనడానికి మార్గమని వేశ్యావృత్తిని అవలంబించే దశ పడుతున్నది, దీనిని అధికారంలో వున్న పార్టీ జాగ్రత్తగా ఆలోచించాలి. సి.వి కె రావు గారి బిల్లు తాత్కాలికముగా ఉపయోగపడేది కాబట్టి దానిని ప్రవేశపెట్టడం మంచిదే, నేను దీనిని బలపరుస్తున్నాను, మాటలు చెప్పే రోజులు పోయాయి. చేతలతో ప్రజలకు సౌకర్యము కల్పించాలని కోరుతూ శలవు తీసుకొంటున్నాను.

(Smt N Vijayalakshmi in the Chair)

శ్రీ కె రామనాథం :—అధ్యక్షా, సి వి కె. రావుగారు ప్రవేశపెట్టిన తీర్మానము చూడడానికి, ఏమాత్రము వ్యతిరేకత చెప్పడానికి వీలులేనిదిగా కన్పించినా అదిమాత్రము యుటోపియన్ అని చెప్పక తప్పదు సన్యాసిరావుగారు దీర్ఘోపన్యాసమిస్తూ చెప్పారు. ఈ దేశములో మాటలు చెప్పే రోజులు పోయాయి, చేతలు చేసి చూపించాలని అన్నారు ఈ తీర్మానమును మనము ఆడాప్టుచేస్తే మరొకసారి మాటలు చెప్పి ప్రజలను మోసము చేయడము తప్ప కార్యాచరణలో చూపించలేని విషయమనేది అందరికి తెలిసినదే. వెంకటరత్నంగారు మాట్లాడుతూ చెప్పారు.

కోట్ల రూపాయల బ్లాక్‌మనీ వుంది స్మగ్లర్స్ ఉన్నారు కాంగ్రెసుపార్టీ ప్రవేశ పెట్టిన 20 సూత్రాల ఆర్థిక కార్యక్రమము ఉంది. దానిక్రింద తీసుకొన్నచర్యలు తెలుసు. ఎన్నికలలో ఏ వర్గాలనుంచి వ్యతిరేకత వచ్చినది తెలుసు వారినుంచి డబ్బు తీసుకొనడానికి కాంగ్రెసు ప్రభుత్వము నడుముకట్టి, కావలసిన అభివృద్ధిని సాధించి ఉద్యోగవసతి పెరిగేదానికి కాంగ్రెసు ప్రభుత్వము ఎంత చేసినది అందరికి తెలిసినదే దానిని వ్యతిరేకించే ప్రయత్నములో ప్రతిపక్షాల నాయకులు చేసిన ప్రయత్నాలు తెలుసు 20 సూత్రాల ఆర్థిక కార్యక్రమములో ఉద్యోగ వసతి ఏవిధంగా కల్పించడానికి ప్రయత్నము చేసినది తెలుసు ఈ ప్రయత్నాలన్ని కాంగ్రెసు ప్రభుత్వాలు ఎప్పుడూ చేస్తూనే వున్నాయి దేశములో వున్న నిరుద్యోగ సమస్య నిజముగా చూస్తే బృహత్తరమైన సమస్య దానిని పరిష్కరించడము ఏ ప్రభుత్వానికయినా సాధ్యమా అనేదికూడా జాగ్రత్తగా ఆలోచించవలసిన విషయము. నిరుద్యోగమనేది ఒక్క భారతదేశములోనే కాదు ఎంతో ధనవంతమైన అమెరికావంటి దేశములోకూడా వుంది పెరుగుతున్న జనాభా దృష్ట్యా నిరుద్యోగసమస్య కూడ ఎంత పెరుగుతున్నదో గమనించాలని మనవిచేస్తున్నాను. ఫామిలిప్లానింగ్ పొరపాటు అనే దృష్టితో వెంకటరత్నంగారు చెప్పారు ప్రజలను పోషించలేని ఈ ప్రభుత్వము ఈ విధంగా నిరోధించాలనే కోరికను కల్గివుందన్నారు. పెరుగుతున్న జనాభా ఎన్ని సమస్యలను తెచ్చిపెడుతున్నది ప్రతిదేశము జనాభా పెరుగుదలను అరికట్టడానికి ఏ చర్యలు తీసుకొంటున్నారో తెలుసు ఇండియా వంటి అభివృద్ధి చెందుతున్న దేశాలలోనే కాకుండా సోషలిస్ట్ దేశాలలో కూడా ఈ పెరుగుదలను అరికట్టడానికి చేస్తున్న ప్రయత్నము తెలుసు ఈ నిర్బంధ విధానమును వ్యతిరేకించిన చైనావంటి దేశము కూడా కావాలని దానిని ప్రవేశపెట్టిన విషయము అందరికి తెలుసు పెరుగుతున్న జనాభాను అరికట్టాలి. వున్న వనరులను వినియోగించుకోవాలి కోటీశ్వరుల డబ్బు బయటకు రావాలి సంఘము మారాలి ఇవన్ని లేకుండా వట్టి మాటలతో నిరుద్యోగ సమస్యను తీర్చలేము చెప్పడము బాగానే చెబుతున్నాము ఆచరణలో చూస్తే చర్యలు తీసుకొంటున్న ప్రభుత్వానికి అడుగడుగునా అవరోధాలు కల్పిస్తున్నాము

12-40 p.m. మన రాష్ట్రాన్నే మనం దృష్టిలో పెట్టుకొంటే ఇక్కడ నిరుద్యోగ సమస్య ఎంత ఎక్కువగా వున్నదో అర్థమవుతుంది ఈనాడు ఇక్కడ ఎంప్లాయిమెంట్ ఎక్స్‌చేంజీలో రిజిస్టరు చేసుకున్నవారు 7 లక్షలమంది వున్నారు. రిజిస్టరు చేసుకోనివారిని కూడా లెక్కవేసుకుంటే 2, 3 కోట్లు వుంటారు. చదువుకున్నవారికే కాకుండా ఎబుల్ బాడీడ్ పర్సన్స్‌కు కూడా ఇవ్వాలని సి వి కె రావుగారి తీర్మానంలో వుంది వారిని కూడా లెక్కవేస్తే ఇంకెన్ని కోట్లకు పెరుగుతుందో చూస్తే వీరందరకూ భృతి కల్పించడం ఎంతవరకూ అనేది ఆలోచించాలి కేంద్రములో కాంగ్రెసేతర ప్రభుత్వం ఏర్పడింది మొరార్జిగారు కూడా నిరుద్యోగ సమస్యను అయిదేండ్లలో పరిష్కరించడం సాధ్యం కాదు పది సంవత్సరాలు అయినా పడుతుందని చెప్పారు కేంద్ర ప్రభుత్వం చేయలేని పనిని రాష్ట్రప్రభుత్వము చేయాలని చెప్పడం ఎంతవరకు అది సాధ్యమవుతుందో ఆలోచించాలని

కోరుతున్నాను. అందరమూ నిరుద్యోగ సమస్యను పరిష్కరించాలని అనుకుంటున్నాము. ఏ టాక్సులు వేసినా వ్యతిరేకించడం ప్రతిపక్షాలకు పరిపాటి అయింది. పన్నులు వేయకుండా అన్ని పనులు సవ్యంగా జరపాలనడం సత్యదూరమైన విషయం. ఇక నిరుద్యోగ భృతి గురించి ఆలోచించేటప్పుడు పాశ్చాత్యదేశాలలో నిరుద్యోగ భృతి ఇవ్వడం జరుగుతున్నదన్నారు. అలాచేస్తే నిరుద్యోగులను ఎంకరేజ్ చేసినట్లు అవుతుంది. నిరుద్యోగ సమస్యను పరిష్కరించడానికి అది పనికి రాదని పాశ్చాత్యదేశాలవారే చెబుతున్నారు. అమెరికాలో పనిచేయకుండానే భృతి తీసుకొంటే ఎక్కువ వస్తుందని నీగ్రోలు పని ఎగగొడుతున్నారని తెలుస్తున్నది. ప్రతివారికి సంపాదించుకోవటానికి అవకాశం కల్పించాలని కోరడము సమంజసంగా వుంటుంది కాని ఉద్యోగాలు భృతి ఇవ్వాలని కోరడం సమంజసంగా వుండదు. ఒక ప్రక్క జనాభా పెరుగుతుంటే, నిరుద్యోగులు పెరుగుతూవుంటే వారికి భృతి ఇవ్వాలనడంవల్ల ఎన్నికోట్లు అవసరమవుతాయోకూడా ఆలోచించాలి. నిరుద్యోగ సమస్యను భృతి ఇచ్చి పరిష్కరించడం కష్టం. అంతేగాక పనిచేసి సంపాదించాలనే ఉద్దేశ్యం కూడా నశిస్తుంది కనుక దీనిని సి. పి. కె రావుగారు దృష్టిలో పెట్టుకోవాలని కోరుతున్నాను. ప్రతిఒక్కరికి సంపాదించే హక్కు వుండాలి అని వుంటే బలపర్చటానికి అవకాశం వుంది కాని ప్రభుత్వమే బాధ్యత తీసుకొని ఉద్యోగము లేని ప్రతిఒక్కరికి భృతి ఇవ్వండి అని చెప్పటం సమంజసం కాదని మనవిచేస్తున్నాను. అది ఈ ప్రభుత్వమే కాదు ఏ ప్రభుత్వము కూడా చేయలేదు. ఈ దేశంలోనే కాదు, కేపిటలిస్టు దేశాలలో కూడా జరగదు. సోషలిస్టు దేశాలలో జరిగిందని సన్యాసిరావుగారు చెప్పారు. కాని మన దేశం సోషలిజం వైపు వెళ్లటానికి ఇష్టంలేనివారు చెప్పే మాటలు అవి. కాగితం మీద తీర్మానం పాసు చేసినంత మాత్రాన ప్రయోజనం వుండదు. ఉద్యోగం లేని ప్రతివారికి భృతి ఇవ్వడము ఎలా సాధ్యం అని అడుగుతున్నాను. కేంద్రంలోనే మొరార్జీగారు పదేండ్ల వరకూ సాధ్యంకాదని చెబుతున్నప్పుడు రాష్ట్రప్రభుత్వానికి ఎలాసాధ్యమవుతుందని అడుగుతున్నాను. వారే ఉద్యోగాలు కల్పించటానికి ఏదైనా చక్కని సూచనలు చేస్తే బాగుంటుంది. కేవలం తీర్మానం పాస్ చేసినంతమాత్రాన ప్రయోజనము లేదని, ఇది యుటోపియన్ తీర్మానం కనుక దీనిని వ్యతిరేకిస్తున్నానని చెబుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పి. జనార్ధనరెడ్డి :— అధ్యక్షా, 30 సంవత్సరాలలో ధనవంతులు ధనవంతులు కావడమే కాకుండా నిరుద్యోగుల సంఖ్య కోట్లకు పెరిగింది. కాంగ్రెసు ప్రభుత్వము ఇప్పుడు పడిపోవటానికి కారణం చదువుకున్న నిరుద్యోగులేనని మనవిచేస్తున్నాను. 30 సంవత్సరాల కాంగ్రెసు పరిపాలనలో అన్‌ప్లాన్డ్ పరిపాలనలో, నిరుద్యోగ సమస్య పరిష్కారం అవుతుందనుకోవడం పొరపాటు. నిన్న కొందరు మిత్రులు గాంధేయన్ సోషలిజం కాంట్రడిక్షన్ గురించి మాట్లాడారు. ఈ దేశానికి కావలసిన ప్లానింగుకు గాంధేయన్, సోషలిజం ఒక మార్గమని మనవిచేస్తున్నాను. ఎమర్జన్సీ వున్న సమయంలో కేపిటలిస్టులు కాంగ్రెసు ప్రభుత్వంతో కలసి మిల్లులను లాకౌట్ చేయించి 5 లక్షలమందిని నిరుద్యోగులుగా చేసింది వాస్తవమైన విషయం. ఎస్టాబ్లిష్ అయిన ఉద్యోగులను తొలగించ

డము కాంగ్రెసు ప్రభుత్వ బాధ్యత కాదా అని అడుగుతున్నాను ఇప్పటికైనా ప్రతిగ్రామంలో ఎంతమంది నిరుద్యోగులు వున్నారు, వారికి ఉద్యోగాలు ఎలా కల్పించాలనేది ఆలోచించాలి రష్యాలో లెనిన్ అయిదు సంవత్సరాలలో అన్ని గ్రామాలకు ఎలక్ట్రిసిటీ, రోడ్డు సౌకర్యాలు కలుగచేశారు విల్ పవర్ లేని నాయకత్వం అధికారంలో వుంది. కేంద్రంలో ఇప్పుడు ఆ నాయకత్వం మారింది ఇప్పుడు మంచి జరుగుతుంది. మేము ఇప్పుడు చేయకపోతే వారికి పట్టిన గతే జనతాపార్టీకి పడుతుంది పేదతనం ఎక్కువగా వున్న దేశాలలో జనసంఖ్య పెరుగుతున్నది

అధ్యక్షా, రష్యా విషయం తీసుకోండి అక్కడ ఇద్దరు కంటే ఎక్కువ
12-50 p.m. సంతానం ఉన్న తల్లికి మదర్ ఆఫ్ రష్యా అనే టైటిల్ యివ్వడము జరిగింది మనం పరిశీలించినట్లయితే ఆర్థికంగా వెనుకబడిన దేశాలకంటే ఆర్థికంగా బలపడిన దేశాలలో సంతానము తక్కువగా ఉంటున్నది ఎందుకంటే ఆర్థికంగా మనిషి బాగుగా ఉంటే మనస్సు బాగుగా ఉంటే ఫామిలీ ప్లానింగు వేరే అవసరములేదు కాని మన దేశంలో 14 సంవత్సరములలోపు పిల్లలకు, 60 సంవత్సరములు పైబడిన వృద్ధులకు యీ ఫామిలీ ప్లానింగు ఆపరేషన్లు చేస్తున్నారు అట్లా చేయడము మంచిదికాదు తరువాత యీ దేశంలో హరిజనులు, వెనుకబడిన తరగతుల వారు ఎంతో కష్టపడి డాక్టర్లు లాయర్లు అవుతామని ఆశతో చదువులు చదువుకుంటున్నారు కాని వారు 10 సంవత్సరములుగా ఉద్యోగాలు లేక నిరుద్యోగులుగా ఉంటున్నారు వారికి యీ ఉద్యోగాలు యివ్వలేకపోతున్నాము ఇందిరా గాంధిగారి స్లోగాన్స్ ఎక్స్‌ప్లాయిట్ చేయడమే కాని ఉద్యోగాలు చూపించలేకపోతున్నారు మెడిసిన్ చదువుకున్న హరిజనులు రోజూ మెడికల్ డిపార్టుమెంటు చుట్టూ తిరుగుతూ ఉన్నాడు కాని వారికి పని దొరకడములేదు అక్కడ ఫారిన్ కంట్రీలు ఇరాన్ మొదలగు దేశాలలో వారు ఉద్యోగాలు సంపాదించుకుంటామంటేకూడా వారికి పరిమిషన్ యివ్వడంలేదు. చదువుకున్నవాడు ఇబ్బంది పడడంతప్ప మనము వారికి ఏమీచేయలేకపోతున్నామని మనవిచేస్తున్నాను ఈ నిరుద్యోగ సమస్యను మనము ఎట్లా సాల్వు చేయాలా అని తీసుకున్నప్పుడు ఒక ప్రణాళిక అనేది మనము రూపొందించుకోవాలి గ్రామాలలోని నిరుద్యోగులు అంతా పట్టణాలకు రావడం రిక్షాలు త్రొక్కడం అదికూడా దొరకకపోతే [illegible] అలవాటులు పడడం మనము చూస్తున్నాము అట్లా మన సంఘంలో జీవితములు కుళ్లుపడి వేరే దారి తీస్తున్నది. మనము కనీసము 5 సంవత్సరముల లోపల అయినా యీ నిరుద్యోగులకు ఉద్యోగాలు చూపించాలి లేకపోతే మనము వారికి జీవన భృతిని కలుగచేయాలి. స్టేటు గవర్నమెంటు, సెంట్రలు గవర్నమెంటు ఒక స్కీము కొండు ప్రోగ్రాము పెట్టుకుంటూ యీ సమస్యను సాల్వ్ చేయాలి. మనము టాక్సులు పెంచుతున్నాము, జీతాలు, బిల్లాలను పెంచాము. ఇప్పుడు పోచంపాడు ప్రాజెక్టు క్రింద పనిచేసినటువంటి లేబరు ఆ ప్రాజెక్టు పని పూర్తి అయిన తరువాత వారిని తీసివేయుడము జరుగుతున్నది కాని ఒక ప్రాజెక్టు పూర్తి కాగానే మరొక ప్రాజెక్టుకు ప్రణాళికలు వేసుకొని వారికి తగిన ఉద్యోగాలు

కల్పించేలా చూడాలి. ఆ లేబర్‌ను పనిలో అబ్‌సార్బ్ అయ్యేలా చూడాలి ప్రాజెక్టులతో పనిచేసే లేబర్, డ్రైవర్స్ అందరూకూడా ప్రాజెక్టు పూర్తి కాగానే నిరుద్యోగులుగా ఉండిపోవలసి వస్తున్నది. తరువాత మనము ఎడ్యుకేటెడ్ అన్ ఎంప్లాయిమెంటును కూడా పెంచుకుంటూ పోతున్నాము. శాతాలు బిర్లాలకు 80 శాతము ధనము పెరిగింది కాబట్టి ప్రణాళికలతో వారు సంపాదించిన ధనము ఖర్చు అయ్యేలా యీ ప్రయివేటు కాపిటలిస్టులు కూడా ప్రభుత్వ రంగముతో సమానముగా అన్ ఎంప్లాయిమెంటును సాల్వ్ చేసేలా చూడవలెను 30 సంవత్సరములు కాంగ్రెసు పాలనలో దేశమును నాశనము చేశారు ఇప్పటి కయినా ఒకే అభిప్రాయంతో విల్ పవర్‌తో కొన్ని క్రైమ్ రౌండు ప్రోగ్రాములు చేపట్టి యీ నిరుద్యోగ సమస్యను పరిష్కరించాలని కోరుతున్నాను

శ్రీ టి అంజయ్య — అధ్యక్షా సి. వి. కె. రావుగారు ప్రవేశపెట్టిన రిజల్యూషను ప్రకారము అన్ ఎంప్లాయిమెంటు ప్రాబ్లమ్ హౌవుస్ ముందు ఉన్నది అది గాకుండా కొంతమంది గౌరవసభ్యులు కూడా కొన్ని ప్రపోజల్సు యిచ్చారు అన్ ఎంప్లాయిమెంటు ప్రాబ్లమ్ అంటే సీరియస్ ప్రాబ్లమ్. అదీ కాకుండా మన దేశంలో కాంగ్రెసు ప్రభుత్వము 20 సూత్రముల ప్రకారము యీ సంవత్సరంలో 52 వేల మందికి ఉద్యోగాలు యివ్వడము జరిగింది.

శ్రీ కూడిపూడి ప్రభాకరరావు (అమలాపురం) — మీరు 52 వేల మందికి ఉద్యోగాలు పెరమనెంటుగా యిచ్చారా? టెంపరరీగా యిచ్చారా?

శ్రీ టి. అంజయ్య — టెంపరరీగాను, పెరమనెంటుగాను కూడా యిచ్చినవి ఉన్నవి. ఈ అన్ ఎంప్లాయిమెంటు ప్రోబ్లమ్‌ను సాల్వ్ చేయాలంటే కేవలము ఇండస్ట్రీస్‌ను స్టార్టు చేసినంతమాత్రముచేత వారికి ఎంప్లాయిమెంటుమ కలుగజేయలేము ఎపుడు అయితే ప్రజలలో పర్‌చేజింగ్ పవర్ ఉన్నదో అపుడే వస్తువులకు గిరాకీ ఏర్పాడి ఇండస్ట్రీస్ ఎక్కువ ఉత్పత్తి చేయడానికి వీలు కలుగుతుంది ఉత్పత్తి పెరిగితేనే ఇండస్ట్రీస్ లాభములు పెరిగి యీ లేబర్‌కు జీతములు యివ్వగలుగుతాయి ఇక్కడ మన ఇండస్ట్రీస్ వర్కర్స్ జీతాలు చూస్తే చాలా తక్కువ కాని ఫారిన్ కంట్రీలలో ఉద్యోగాలు విషయం చూచి నట్లయితే అక్కడ ప్రజలలో పర్‌చేజింగ్ కెపాసిటీ పెరిగి వారి ఇండస్ట్రీస్ లేబర్‌కు ఎక్కువ జీతాలు యివ్వగలుగుతున్నారు. మనము యిక్కడ యితర దేశము లలో కంటే తక్కువ జీతాలు యివ్వడానికి యీ పర్‌చేజింగ్ పవర్ లేకపోవడమే కారణము అది కాకుండా ఆంధ్రలో కంటే కూడా రాయలసీమ, తెలంగాణ జిల్లాలలో ఇండస్ట్రీస్ చాలా వెనకబడి ఉంటున్నది ఇపుడు లేబరు యొక్క బేసిక్ నీడ్స్ కావాలన్నపుడు వారియొక్క జీతాలు పెంచాలి. పర్‌చేజింగ్ పవర్ లేకపోతే జీతాలు పెంచలేము అగ్రికల్చరల్ లేబరు విషయంలో భూస్వాములు ఏమి చెబుతున్నారంటే వారు ధరలు పెంచుకుంటూ పోతూ ఉంటే ఎలక్ట్రిసిటీ చార్జస్ పెంచుకుంటూ పోతూ ఉంటే మేము యీ లేబర్‌ను ఎట్లా ఎంప్లాయిమెంట్ చేయగలుగుతాము అంటున్నారు ఇండస్ట్రీస్‌ను పెంచి 4000 కోట్లు

ప్రొడక్షన్ ఫారిన్ ఎక్స్చేంజి సంపాదించుకున్నాము ఎమర్జన్సీ లోపల మనము యూనిట్స్‌ను పెంచి ఫారిన్ ఎక్స్చేంజి సంపాదించగలిగాము

1-00 p m శ్రీ యం. ఓంకార్ :—ఫారిన్ ఎక్స్ఛేంజ్ నిలవ వుంది అంటున్నారు, ఎకౌంట్ బుక్స్‌లో వుందా ? అన్ని అవసరములు తీర్చుకోగా సర్‌ప్లస్‌గా వుందా? మన అవసరాలు అన్ని తీరినవా ? అది పోను మిగిలిన డబ్బా ? బకాయాలు వుండి, యిండస్ట్రీస్‌కు కావలసిన అప్పులు యితరుల నుండి తెచ్చుకుంటూ, నలుగురికి చెప్పుకోడానికి నిలవ వుంది అని చెబుతున్నారా ?

శ్రీ టి. అంజయ్య :—జనార్ధన్‌రెడ్డిగారు గాంధియన్ సోషలిజం గురించి చెప్పారు.

శ్రీ యం ఓంకార్ — నేను ఫారిన్ ఎక్స్ఛేంజ్ విషయం అడిగితే గాంధియన్ సోషలిజం అని చెబుతున్నారు.

శ్రీ టి అంజయ్య —ఓంకార్ సోషలిజం తేవాలంటే, వారు అన్న మార్పు తీసుకురావాలంటే ఆ విధంగా తీసుకురావాలంటే శక్తి వుంది వారు ఎప్పుడూ మాట్లాడినా సోవియట్ యూనియన్, చైనా, అమెరికా, యింగ్లాండుల గురించి మాట్లాడుతారు ఎమర్జన్సీలో కొన్ని మార్పులు తీసుకవచ్చినప్పుడు ఫండమెంటల్ రైట్సు దెబ్బతిన్నాయని లాయర్సు ఒక వైపు, భూస్వాములు, బ్లాకుమార్కెటుదారులు అందరు ఒకటై యిందిరా గాంధీ ప్రభుత్వం వల్ల యీ లాభాలు అన్ని పేదవారికి జరుగుతున్నాయని ఆ ప్రభుత్వాన్ని పడగొట్టారు. ఎందుకు చెబుతున్నానంటే డిసిప్లిన్ అవసరము డిసిప్లిన్ వున్నప్పుడు ఏదైనా చేయవచ్చు. యీ రెండు సంవత్సరాలలో రోజుకు రెండు కోట్ల వేజెస్ పెంచాము తప్పకుండా పర్చేజింగ్ కెపాసిటి పెరిగింది, ఇండ్ల స్కీమ్సు తీసుకోబడినవి, సెల్ఫ్ ఎంప్లాయిమెంటు స్కీమ్సు వున్నవి. బ్యాంకుల నుండి ఎన్నో అప్పులు యివ్వడం జరిగింది.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి —సెల్ఫ్ ఎంప్లాయిమెంటు గురించి చెబుతున్నారు, తిరుపతి, చిత్తూరులో సెల్ఫ్ ఎంప్లాయిమెంటు క్రింద 300 స్కీమ్సు కొరకు డబ్బు తీసుకొన్న తరువాత మూత పడినవి, అవి నడిపించే ప్రయత్నం చేశారా ?

శ్రీ జె వెంగళరావు :—కొత్త ప్రభుత్వం వచ్చింది, ఆల్ యిండియా లెవెలులో వారు ఏమి చేస్తారో చూచిన తరువాత మనము చేద్దాము

శ్రీ టి. అంజయ్య —లేబరు మినిస్టర్సు కాన్ఫరెన్సులో ఎంప్లాయిమెంటు గురించి మాట్లాడారు, రఘునాథరెడ్డిగారు ఆ సమావేశాన్ని పిలిచారు వన్‌జాబ్ వన్ ఫ్యామిలి గురించి డిస్కస్ చేశాము, ఆంధ్ర ప్రదేశ్‌లో కూడా పెట్టాము. అయితే కొంత మంది బోగస్ సర్టిఫికెట్సు తీసుకురావడం వల్ల దానిని స్టాప్ చేశాము, మళ్ళీ దాని గురించి ఆలోచన చేస్తున్నాం, కొత్త ప్రభుత్వం వచ్చింది పాలసీ వారు డిసైడ్ చేయవలసి వుంటుంది, నిన్ననే మొరార్జీ దేశాయ్‌గారు చెప్పారు, పది సంవత్సరాలలో నిరుద్యోగం లేకుండా చేస్తామని. పావర్టిని సాల్వ్

చేస్తామని చెప్పారు, ఏ విధంగా సాల్వ్ చేస్తారో చూద్దాము. మన ఆంధ్ర ప్రదేశ్‌లో వున్న రిసోర్సెస్ గురించి గర్వంగా చెప్పవచ్చు. ఎన్ని యిండస్ట్రీస్ అయినా పెట్టుకోవచ్చు. హైదరాబాదు, సికింద్రాబాదులలో 40,000 స్కీమ్సు తయారు చేశాము. శ్రీకాకుళం మిగతాజిల్లాలకు తయారుచేశాము, వాటిలో 50 పర్సెంట్ లేడీస్‌కు యివ్వాలని చేశాము. కోటి రూపాయలతో హైదరాబాదులో చేయాలని ముఖ్యమంత్రిగారుకూడా చెప్పారు ఆస్కీము శేకవ్ చేయబడుతోంది యీ ప్రభుత్వము ముఖ్యమంత్రిగారు అనెంప్లాయిమెంటుగురించి సీరియస్‌గా ఆలోచిస్తున్నది. ఉత్తరాలు మాకు వస్తున్నవి. ఉద్యోగాలు యివ్వకపోతే ఆత్మహత్య చేసుకుంటాము, అటువంటివారిని కూడా పిలిపించి మార్చే ప్రయత్నం చేస్తున్నాం...

శ్రీ కుడిపూడి ప్రభాకరరావు :— కోటి రూపాయలు హైదరాబాదులో ఎంప్లాయిమెంటు ప్రొవైడ్ చేయడానికి ఖర్చు పెడుతున్నామని చెప్పారు. ఎంతసేపు వారి దృష్టి జంట నగరాలపైననేనా? జిల్లాల మీద ఏమైనా ఉందా?

శ్రీ టి అంజయ్య — జిల్లాలలో కూడా ఎంప్లాయిమెంటు స్కీమ్సు వున్నవి.

శ్రీ జె. వెంగళరావు :—ఈ సబ్జెక్టుకు డిస్కషన్‌కు సంబంధం లేదు. నిరుద్యోగానికి రిలీఫ్ అనేది ఆల్ ఇండియా సబ్జెక్టు. దీనికి సంబంధించింది కాదు.

శ్రీ యం ఓంకార్ :—స్టేటు గవర్నమెంటుకు బాధ్యత లేదని సెంటరుమీద పెట్టుతున్నారు. ఉద్యోగాలు ఇవ్వవలసిన బాధ్యత స్టేటు గవర్నమెంటుకు లేదా?

శ్రీ జె. వెంగళరావు :—దేశానికి సంబంధించిన సమస్య అది, నిన్న అక్కడ ప్రభుత్వం ప్రారంభం అయింది. వారు ఏమి చేస్తారో చూచిన తరువాత చేద్దాము

శ్రీ యం. ఓంకార్ .—మేము చేయలేకపోయామని ఒప్పుకోండి.

శ్రీ జె వెంగళరావు —దయచేసి మీరు బిల్లు విత్‌డ్రా అయినా చేసుకోండి, లేకపోతే మేము అపోజ్ చేస్తాము

శ్రీ టి అంజయ్య :—ఇది ఆల్ ఇండియా పాలసీ. వారు నిర్ణయం చేసిన తరువాత చూద్దాము సి.వి కె. రావుగారు ఈ రెజల్యూషనును విత్‌డ్రా చేసుకుంటే బాగుంటుంది.

శ్రీ సి.వి కె రావు —చాలా విషయాలు తెచ్చిపెట్టారు. ముఖ్యమంత్రిగారు మాకు ఏమీ సంబంధం లేదు యిది, సెంట్రల్ గవర్నమెంటు చేయాలని చేయి కడిగివేసుకున్నారు యిది చాలా విడ్డూరంగా వుంది. ఏమి సంబంధం వుంది అంటే 42 మంది ఎం.పి లను ఎన్నికల్లో నిలబెట్టి సుమారు రు, 4 కోట్లు యెందుకు ఖర్చు పెట్టారని అడుగుతున్నాను ఆ రు, 4 కోట్లు అనెంప్లాయిమెంటు

రిలీఫ్ క్రింద యిచ్చి వున్నట్లయితే లేబర్ మినిస్టరుగారు మేనేజ్ చేసే వారు. అందుకని కొంత వాస్తవిక దృష్టి అవలంభించాలని చెబుతున్నాను మీరు త్రోసివేయండి. మీరు ఎంత తప్పు పనులు చేస్తే మాకు అంత మంచి పేరు వస్తుంది, ఒప్పుకుంటే ప్రతిపక్షానికి గొప్ప వస్తుంది లేకపోతే అపవాదు వస్తుందనేది లేనేలేదు. ఈ దేశంలో మీరు త్రోసివేయబడేంతవరకు త్రోసివేస్తూ వుంటారని ఇందిరాగాంధీగారికి చెప్పమని ముఖ్యమంత్రిగారికి ఇదివరకే చెప్పాను పదవులు పోయిన తర్వాత దిక్కు వుండదు. నేను కోరేది ఈ ప్రభుత్వానికి మంచి పేరు రావాలని. ఇది కష్టం కానటువంటి విషయం, చిన్న విషయం.

శ్రీ జె. వెంగళరావు :—మాకు మంచి పేరు వస్తే మీకేమి లాభం? మీరు అక్కడ లేకుండా పోతారుగదా.

శ్రీ సి వి. కె. రావు :—ముగ్గురు ముఖ్యమంత్రులతో బ్రహ్మానందరెడ్డిగారికి మంచి పేరు, నరసింహారావుగారికి మంచి పేరు వచ్చింది, మీకు రావాలనంటే ఏమైనప్పటికి ఆ తర్కంలోకి వెళ్ళవలసిన పనిలేదు, యిది చాలా చిన్న విషయం, రెండు కోట్ల రూపాయలు లేబరు మినిస్టరుగారికి యివ్వండి, నష్టం కానేకాదు. ఈ తీర్మానాన్ని ఓడించండి, నేను చూస్తాను గదా మీరు అధికారంలో వుండేది,
1-10 p m ఏమైనప్పటికి ఈ ప్రభుత్వాన్ని త్రోసివేసి సెంటర్ సెంటర్ అని అంటున్నారు. ఇక్కడ ప్రెసిడెంటు రూల్ ఎప్పుడు వస్తుందో చెప్పలేము అది మీరు కోరుకుంటున్నారా? కోరుకోవద్దు. 1942 లో మనం స్వతంత్రులం అయ్యాము 1949లో చైనాకు స్వతంత్రం వచ్చింది మన సిద్ధాంతాలు అలాగే ఉన్నాయి. చైనాలో ఎక్కడా ఎనెంప్లాయిమెంటు ప్రాబ్లం లేదు. మనకన్నా అక్కడ ఎక్కువ పాలిటిక్సు ఉన్నాయి మావో సతీమణి కూడా ఒక్కడ అలజడి సృష్టించింది మీరు దూరదృష్టితో వ్యవహరించాలి ఇప్పుడు 67 కోట్ల రూపాయలు పాస్ చేయించుకొన్నారు అందులో 2 కోట్లు ఇవ్వడానికి కష్టముగా ఉంది మీ లిస్టులో 7 లక్షలమంది నిరుద్యోగులు ఉన్నట్లు చెప్పారు. వారికి నెలకు 100 రూ.ల ఉద్యోగాలు ఇవ్వండి పాత పద్ధతులంటే మీరు ఇవ్వనక్కరలేదు మీరు ఆ 7 లక్షలమందికి ఉద్యోగాలు ఇవ్వలేమంటే మిమ్ములనుచూసి జాలిపడవలసి వస్తుంది. "మీలాంటివారు దేశంలో పుట్టకూడదని కోరుకొంటున్నాను. శ్రీ వెంగళరావుగారు తలచుకొంటే చేయగలరు అటువంటివారు ఎందుకు మొండి పట్టు పడుతున్నారో తెలియదు ప్రపంచం అంతటా మిమ్ములను చూసి సిగ్గుపడే పార్టీక్రింద తయారయ్యారు అందుచేత ఒకమంచి పని చేయండి. ఈ 7 లక్షలమంది నిరుద్యోగులకు పని కల్పిస్తామని వాగ్దానం చేయండి. ఎందుకు మీరు చెప్పలేరు? 5 సంవత్సరాలుగా శాసన సభ్యుడుగా పని చేస్తే 500 రూపాయలు పెన్షన్ ఇస్తామని చేస్తుకున్నారు. నేను ప్రభుత్వాన్ని ఒక మాట అడుగుతున్నాను 5 సంవత్సరాల నుంచి మనము పని చేస్తున్నాము 850 రూపాయలమీద పని చేస్తున్నాము అటువంటి వాళ్ళం 500 రూ.లు పెన్షన్ యిమ్మని అడగడానికి సిగ్గువుందా? తిండిలేకుండా మలమల మాడిపోయే వారు మీకు ఓటు వేశారు, మాకు ఓటు వేశారు, మీ

మా ప్రతినిధులుగా వెళ్ళి మీరు మీ పెన్షన్లు చూసుకొంటున్నారు, మాకు తిండి లేదని అడిగితే ఏమి సమాధానం చెప్పాలి. చివరకు ఖైదీలుగా ఉన్నటువంటి వారికి కూడా రెండు పూటలా భోజనం పెడుతున్నారు. నన్ను, నిన్ను ఈ శాసన సభలో కూర్చోపెట్టినవాడికి పని కల్పించడం తప్పా? నిరుద్యోగులకు నెలకు 50, 100 రూపాయలు ఇమ్మని చెబుతున్నాను. వారికి ఏదో పని కల్పించాలి. వారికి కూడా రెండు పూటలా భోజనం కావాలి. వారికి పని కల్పించి వారి భార్యాబిడ్డలకు తిండి పెట్టండి. లేకపోతే వారికి తిండి పెట్టేమార్గం చూడండి. నేను యింటిలో కూర్చున్నవారికి డబ్బు యిమ్మని చెప్పడంలేదు. ప్రతిఒక్కరికి ఇది యివ్వాలని అనడం సబబుకాదని అంటే యీ ప్రభుత్వం ఎందుకు? ఏమి తప్పు చేసినా చేయకపోయినా నక్సలైట్లు అనిచెప్పి వెంగళరావుగారి పోలీసులు అడవులలోకి తీసుకొనివెళ్ళి చంపివేస్తారు. ప్రాణం అంత చవక అయిపోయింది. మీ లెక్క ప్రకారం ఉన్న 7 లక్షలమంది నిరుద్యోగులకు జీవనభృతి కల్పించండి. తరువాత సెంట్రల్ గవర్నమెంటు ఏమిచేస్తుందో, మీ గవర్నమెంటు ఏమిచేస్తుందో చూడవచ్చు. మీరు పోటీపడి చేయండి. 7 లక్షలమంది తిండిలేనటువంటి వారికి, అన్నమో రామచంద్రా అనేటటువంటివారికి ఇవ్వండి. మలమల మాడిపోయే వారికి యిచ్చుటకు మీరు సిగ్గుపడకండి. మీరు ఎంతకాలం ఉంటారో చెప్పలేను. అందుచేత యీ 7 లక్షల మందికి కనీసం అవసరం యివ్వాలని అడుగుతున్నాను. శ్రీ అంజయ్యగారు చాలా విషయాలు చెప్పారు. ఆయనను చూస్తే నాకు జాలి వేస్తుంది. ఆయన జీవితంలో చాలా అనుభవం ఉన్నవారు. లేబర్ మంత్రిగా ఉండడంవల్ల కూడా ఆయనకు బాగా తెలుసు. ప్రజాస్వామికంలో ప్రజలు ఆయన్ను ఎన్నుకోకపోతే ఆయన ఏమి అయ్యేవారు. ఈ విషయంలో వాదాలు [illegible]. ఎవరు ప్రాణాలు [illegible]? చదువుకొన్న ఉద్యోగి ఎవరైనా [illegible]? [illegible] చేయండి. సరైన పద్ధతి అయితే వారి డబ్బులు ఎక్కడికీ పోవు. ఆస్తిపాస్తులు ప్రకటించండి. విదేశీ మారకం 4 కోట్లు వచ్చింది అన్నారు. దానికి దీనికి సంబంధంలేదు. అలా చదువుకొన్న వాళ్ళు కాదు. ఇంత బాధ్యత ప్రభుత్వం ఎక్కడైనా ఉంటుందా?

శ్రీ జె. వెంగళరావు :—బాధ అయితే కావచ్చుకాని మొండి ప్రభుత్వం కాదు.

శ్రీ సి. వి. కె. రావు :—మొండి అయితేనే బండ అవుతాడు. ఈ విషయంలో నేను కోరేది ఏమంటే జూన్ సమావేశంలో దీనిని అంగీకరిస్తామని చెప్పండి. నేను విత్‌డ్రా చేసుకొంటాను. జూన్ వరకు ఉంటారో లేరో చెప్పలేము. నేను కావలసినార్థం యిస్తున్నాను.

శ్రీ జె. వెంగళరావు :—జూన్ వరకు ఎవరు బ్రతికి ఉంటారో, ఎవరు ఉంటారో చెప్పలేము.

శ్రీ సి వి. కె రావు :— ఇందిరాగాంధి మీ వల్లనే మూలపడింది మొరార్జి ప్రభుత్వంతో పోటీపడి మంచిచేయండి. ఈ తీర్మానాన్ని ప్రతిపాదించాను. దీనిపై ఓటింగ్ తీసుకోమని కోరుతున్నాను

Chairman —The question is:

1-20 p m "That this House recommends that unemployment relief be provided to the able-bodied persons who are without work and thereby suffering misery".

Sri C V K, Rao pressed for a division The House divided thus:

| | | | |
|---|---|---|---|
| Ayes | .. 11, | | |
| Noes | | 44, Neutrals | Nil. |

The Resolution was lost

(2) Restoration of the Provisions of Bonus Act.

Sri P. Sanyasi Rao —Madam Chairman, I beg to move:

"That this House recommends to the Government of India to restore the provisions of the Bonus Act, providing for Minimum Bonus as it is a deferred wage".

Chairman. -Resolution moved

శ్రీ పి సన్యాసిరావు (విశాఖపట్నం-2) :—కార్మికులు కొన్ని సంవత్సరాలుగా పోరాడి ఈ బోనస్‌ను సాధించుకొన్నారు కార్మికులు పని చేసినప్పుడు కూలి సరిగ్గా రాలేదు కాబట్టి బోనస్ ఇవ్వడానికి, 8 1/3 శాతం బోనస్ ఇవ్వడానికి, ప్రతి పరిశ్రమలో కూడా లాభనష్టాలతో సంబంధం లేకుండా ఇవ్వడానికి నిర్ణయించింది ఎమర్జన్సీ వచ్చాక ప్రభుత్వం ప్రధానంగా ఈ 20 సూత్రాల కార్యక్రమం ప్రకారం గ్రామాలలో భూసంస్కరణలు అదేవిధంగా వ్యవసాయ కూలీల రేట్లు పెంచడం, వెట్టిచాకిరి తీసివేయడంలాంటివి చేస్తూ దేశంలో ఉన్న పరిశ్రమలలో ఏ కార్మికులైతే ఉత్పత్తి చేసి దేశ అవసరాలు తీరుస్తారో, విదేశ మారకాన్ని తెస్తారో ఆ కార్మికులమీద గొడ్డలిపెట్టుగా బోనస్ తీసివేశారు దీనికి ప్రభుత్వం చెప్పిన కారణాలు ఏమంటే బోనస్‌లు నిలిపివేసి జీతంలో కొంతభాగం కంపల్‌సరీ డిపాజిట్ చేయకపోయినట్లయితే కార్మికుల కొనుగోలు శక్తి పెరిగే అవకాశం ఉండదని ఇది ఒక కొత్త సిద్ధాంతం. రమారమి దేశాన్ని, కార్మిక వర్గాన్ని వెనక్కు నొక్కే సిద్ధాంతాన్ని చెప్పింది. శ్రీ సుబ్రహ్మణ్యం ఈ సిద్ధాంతాన్ని ప్రవేశపెట్టడం జరిగింది, తర్వాత సంవత్సరంలో జరిగింది ఏమంటే రెండో ప్రక్క పి.డి. 20 శాతం పట్టుకోడం జరిగింది నిజంగా బోనస్ ఇచ్చినట్లయితే కార్మికుల కొనుగోలు శక్తి పెరిగిపోతుందని ప్రభుత్వం సిద్ధాంతీకరించినప్పుడు ధరలు ఎందుకు పెరిగాయి. ఆర్థికమాంద్యం ఎందుకు వచ్చింది మీరు ఆలోచించాలి ఇది పెట్టుబడిదారి వర్గానికి బాగా ఉపయోగపడింది. ఒక ఉదాహరణ చెబుతాను.

ఎల్.ఐ.సి లో బోనస్ చట్టం ఏమెండ్ చేయకముందు పనివారు ఒక ఇంక్రిమెంటు తీసుకోవడం, 15 శాతం బోనసు ఇవ్వడానికి కేంద్రప్రభుత్వం అగీకరించింది మాజీ ఆర్థికమంత్రి సుబ్రహ్మణ్యంగారు అంగీకరించడం జరిగింది తర్వాత బోనస్ చట్టానికి ఎమెంక్‌మెండ్ తీసుకువచ్చి 15 శాతం బోనసు లేకుండా చేయడం జరిగింది. ప్రభుత్వానికి నూరుకోట్ల రూపాయలను సంపాదించిపెట్టే ఎల్ ఐ సి కార్మికులకు బోనసు లేకుండా చేయడం ఎంతవరకు సబబు. ఆలోచించండి బ్యాంకులు నూరు కోట్ల రూపాయలు లాభాలు సంపాదించినప్పుడు ఆ పనివారికి బోనసు ఇవ్వకుండా చేయడం, వారిని రిజర్వుబ్యాంకు దయాదాక్షిణ్యాలమీద వదలివేయడం ఎంతవరకు న్యాయం. నిజానికి కార్మికుడు ఎవరైతే ఉత్పత్తి చేస్తున్నాడో, దేశ అవసరాలు తీరుస్తున్నాడో ఆ వర్గాన్ని ముందుకు వెళ్ళకుండా చేస్తున్నారు. మనదేశంలో విదేశీ పెట్టుబడితో 150 ఎంటర్‌ప్రయిజెస్ ఉన్నాయి. వాళ్ళు బోనస్ ఇచ్చేవాళ్లు ఈ బోనస్ చట్టం ఎప్పుడైతే ఎమెండ్ చేశారో ఈ కొత్త కంపెనీలు ఏ ఒక్కరికి బోనస్ ఇవ్వకుండా చేయడం జరిగింది కాని అందులో పనిచేస్తున్న పెద్ద పెద్ద ఉద్యోగస్తులకు ఇంక్రిమెంటులు కూడా ఇవ్వడం జరిగిందంటే దేశం ఎటువైపు పోతోంది ? 1-30 p m.

Mr Chairman :—The House now stands adjourned till 8-30 a.m. tomorrow

(The House then adjourned to meet again at 8-30 a m on Saturday the 26th March 1977)